


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలకు మంత్రి లోకేష్ శ్రీకారం 6

## ఏపీలో 'క్వాంటమ్ వ్యాలీ'



- నిపుణుల భేటీతో పడిన తొలి అడుగు
- ఏపీని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం
- అగ్రశ్రేణి ప్రతిభకు అవకాశం..
- ప్రపంచ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం
- 'ఎక్స్' పోస్టులో సీఎం చంద్రబాబు

2



## ప్రకృతి సేద్యం @ ఏపీ

### 50 లక్షల ఎకరాలకు ప్రకృతి సేద్యాన్ని విస్తరిస్తాం

- మాతృభాషలో చదువుకుంటేనే అపారమైన జ్ఞానం
- ఆంగ్ల భాష.. కమ్యూనికేషన్‌కే ఉపయుక్తం
- 'క్యాన్సర్'పై ప్రభుత్వ సలహాదారుగా నోరిని నియమిస్తా
- వ్యాధి నివారణకు దత్తాత్రేయుడి సేవలు అమోఘం
- ఆయన తెలుగువాడిగా పుట్టడం మనకు గర్వకారణం
- మంటాడ టు మన్‌హాటన్ గ్రంథావిష్కరణలో సీఎం చంద్రబాబు

3

## నూరు శాతం నాణ్యత, సంతృప్తి

- ప్రభుత్వ సేవల్లో ప్రజలకు అందాల్సిందదే
- యంత్రాంగం తీరుపై ఎక్కడా ఫిర్యాదులు రాకూడదు
- వర్క్ ఫ్రం హోంపై సర్వే నివేదిక ఆధారంగా నూతన పాలసీ
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడి
- ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సీఎం సమీక్ష
- ప్రజాభిప్రాయ సేకరణ ఆధారంగా మార్గనిర్దేశనం
- 16 శాఖలపై పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ స్టడీ

4





8



## మంత్రి లోకేష్‌కు జన నీరాజనం

- పుట్టపర్తి విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం
- కదిరి వరకు అడుగడుగునా బ్రహ్మరథం
- గ్రామాల్లో పూలవర్షం, బాణసంచా మెరుపులు
- కాన్వాయ్ ఆపి అందరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి

7



ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ స్థానాలకు

## కూటమి అభ్యర్థుల నామినేషన్లు

- మద్దతుగా వచ్చిన మంత్రులు లోకేష్, అచ్చెన్నాయుడు, దుర్గేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, పలువురు ఎమ్మెల్యేలు

2

## అమరావతిపై వైసీపీ ఫేక్ ప్రచారానికి కేంద్రం చెక్!

- రాజధాని రుణాలు ఏపీ అప్పుల పరిధిలోకి రావని స్పష్టీకరణ
- వైసీపీ ఎంపీ ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం
- రాజధాని నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తామని చెప్పిన కేంద్రమంత్రి

9

## నేరమే అధికారమైంది జగన్ పాలనలోనే..

- మేనిఫెస్టో హామీల్లో 85శాతం ఎగనామం..
- నీతిబోధనలు చేస్తున్నది అవినీతి సాక్షి మీడియానే
- వర్ల్లె మురళి అబద్ధాల కుతంత్రం -14

5

## ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

- స్వామివారి కల్యాణోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పణ
- మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన ఆలయ అధికారులు

# ఏపీలో 'క్వాంటమ్ వ్యాలీ'

- నిపుణుల భేటీతో పడిన తొలి అడుగు
- ఏపీని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం
- అగ్రశ్రేణి ప్రతిభకు అవకాశం..
- ప్రపంచ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం
- 'ఎక్స్' పోస్టులో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): వివిధ రంగాలలో విప్లవాత్మక పురోగతులను ఆవిష్కరించనున్న క్వాంటమ్ టెక్నాలజీలో ఏపీని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. టీసీఎస్, మద్రాస్ ఐఐటీ, ఐబీఎం నిపుణులతో సోమవారం సచివాలయంలో సమావేశమైన చంద్రబాబు.. సమావేశం అనంతరం ఎక్స్ వేదికపై పోస్ట్ పెట్టారు. 'క్వాంటమ్ టెక్నాలజీ వివిధ రంగాలలో విప్లవాత్మక పురోగతులకు కారణం కానుంది. 1990లలో మేము ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విప్లవానికి నాయకత్వం వహించినట్టే.. క్వాంటం టెక్నాలజీలో పురోగతికి ఏపీ నాయకత్వం వహించాలని, ఈ పరివర్తన రంగంలో తొలి అడుగు ప్రయోజనాన్ని పొందాలని కోరుకుంటున్నా. ఆ దిశగా ఒకడుగు వేస్తూ, ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. నేషనల్ క్వాంటమ్ మిషన్‌కు అనుగుణంగా ఏపీలో ప్రపంచస్థాయి క్వాంటమ్ కంప్యూటింగ్ హబ్ అయిన 'క్వాంటమ్ వ్యాలీ'ని సృష్టించే ప్రణాళికపై పని మొదలైంది. మద్రాస్ ఐఐటీ, టీసీఎస్, ఐబీఎం సహకారంతో మొదలైన తొలి అడుగు.. క్వాంటమ్ కంప్యూటింగ్ పరిశోధనకు జాతీయ కేంద్రంగా ఏపీ మారడానికి, అగ్రశ్రేణి ప్రతిభను, ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి సహాయపడుతుందని విశ్వసిస్తున్నాను. ఈ ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సోమవారం నిర్వహించిన కీలక సమావేశానికి నేను నాయకత్వం వహించాను. టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, ఎల్ అండ్ టి చైర్మన్ మయుడు ఎండీ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగపు కార్యదర్శి ప్రొఫెసర్ అభయ్ కరండికర్, డిఎస్టీ క్వాంటమ్ టెక్నాలజీ సెంటర్ అధిపతి డాక్టర్ జెబివి రెడ్డి, ఐఐటి తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ కలిదిండి, ఐఐటి మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, ఐబీఎం రీసెర్చ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ అమిత్ సింఘీ, ఐబీఎం క్వాంటమ్ ఇండియా లీడర్ వెంకట్ సుబ్రమణ్యంతో సమావేశం కావడం ఫలితాల దిశగా అడుగులు వేయడంగానే భావిస్తున్నా' అని పోస్టులో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి బీద రవిచంద్రకు
## మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి (చైతన్యరథం): శాసనసభ్యుల కోటానుంచి టీడీపీ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన పార్టీ సీనియర్ నేత బీద రవిచంద్ర సోమవారం మర్యాద పూర్వకంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా రవిచంద్రకు మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రజాసమస్యలను శాసనమండలి దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు కూడా ఉన్నారు.

# ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ స్థానాలకు
# నామినేషన్లు వేసిన నలుగురు కూటమి అభ్యర్థులు

**మద్దతుగా వచ్చిన మంత్రులు లోకేష్, అచ్చెన్నాయుడు, దుర్గేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, పలువురు ఎమ్మెల్యేలు**










అమరావతి (చైతన్యరథం): శాసనసభ సభ్యుల కోటాలో కూటమి తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రకటించిన నలుగురు అభ్యర్థులు నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. జనసేనపార్టీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గత శుక్రవారమే నామినేషన్ దాఖలు చేయగా, టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు, బీజేపీకి చెందిన ఒక అభ్యర్థి సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో మొత్తం ఐదు స్థానాలకు కూటమినుంచి ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లయింది. తొలుత టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు బీద రవిచంద్ర, బి.టి.నాయుడు, కావలి గ్రీష్మ తమ నామినేషన్లను దాఖలు చేయగా తదుపరి బీజేపీకి చెందిన సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. ఈ నలుగురు అభ్యర్థులు రెండో సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. రాష్ట్ర శాసన సభ భవనంలో ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రాష్ట్ర శాసనమండలి ఉప కార్యదర్శి ఆర్.వనితా రాణికి వీరు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. రిటర్నింగ్ అధికారి వనితా రాణి ఆయా నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీ లించిన అనంతరం భారత సంవిధానపు 173 (ఎ) పరచ్ఛేదం ప్రకారం ఒక్కొక్క అభ్యర్థితో ప్రతిజ్ఞ చేయించారు.


ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన బీద రవిచంద్రతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. బి.టి.నాయుడుతోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు,పి.విష్ణుకుమార్ రాజు హాజరు కాగా, మరోఅభ్యర్థి కావలి గ్రీష్మతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, శాసన సభ్యులు కె.లలిత కుమారి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పి.అనురాధ హాజరయ్యారు. కూటమిలోని బీజేపీ చెందిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సోము వీర్రాజుతో పాటు రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, సీనియర్ ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, తదితరులు హాజరయ్యారు.


సహాయ రిటర్నింగ్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ సహాయ కార్యదర్శులు ఆర్.శ్రీనివాసరావు, ఎం.ఈశ్వర రావు నామినేషన్ పత్రాల పరిశీలనలో రిటర్నింగ్ అధికారికి సహకరించారు.




# ప్రకృతి సేద్యం @ ఏపీ

- 50 లక్షల ఎకరాలకు ప్రకృతి సేద్యాన్ని విస్తరిస్తాం
- మాతృభాషలో చదువుకుంటేనే అపారమైన జ్ఞానం
- ఆంగ్ల భాష.. కమ్యూనికేషన్‌కే ఉపయుక్తం
- 'క్యాన్సర్'పై ప్రభుత్వ సలహాదారుగా నోరిని నియమిస్తా
- వ్యాధి నివారణకు దత్తాత్రేయుడి సేవలు అమోఘం
- ఆయన తెలుగువాడిగా పుట్టడం మనకు గర్వకారణం
- మంటాడ టు మన్‌హాటన్ గ్రంథావిష్కరణలో సీఎం చంద్రబాబు







అమరావతి (చైతన్య రథం): 'మనం తీసుకునే ఆహారమే మెడిసిన్. వంటగదే ఫార్మసీ. సరిగ్గా అనుసరిస్తే ఆరోగ్య సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. క్యాన్సర్ వస్తే డాక్టర్ వైద్యం చేస్తారు. రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. రానున్న నాలుగేళ్లలో 50 లక్షల ఎకరాలకు ప్రకృతి సేద్యం విస్తరిస్తాం. ప్రకృతి వ్యవసాయానికి చిరునామాగా ఏపీని మార్చుతాం. మన దేశంలో ఉన్నంత బోధనా సౌకర్యం ఏ దేశంలోనూ లేదు. కొంతమంది ఇంగ్లీష్ గురించి మాట్లాడుతున్నారు. కమ్యునికేషన్‌కు మాత్రమే ఇంగ్లీష్ భాష పనికొస్తుంది. మాతృభాషలో చదువుకుంటేనే జ్ఞానం వస్తుంది. పుస్తకం చదవడం, జ్ఞానాన్ని పెంచుకోవడం చాలా అవసరం. జ్ఞానాన్ని పెంచుకుంటే అవకాశాలు మెండుగా లభిస్తాయి' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కాన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడు రచించిన మంటాడు టు మన్‌హాటన్' గ్రంథావిష్కరణ విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హెూటల్‌లో జరిగింది. కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## దత్తాత్రేయుడు తెలుగువారు కావడం గర్వకారణం

మారుమూల గ్రామమైన మంటాడలో పుట్టి ప్రపంచాన్నే మెప్పించి, ప్రపంచానికే సేవలందించిన దత్తాత్రేయుడు మన తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణం. ఆయన అదృష్టంతోపైకి రాలేదు. ప్రగాఢమైన సంకల్పంతో అంచంచలమైన విశ్వాసంతో ముందుకెళ్లారు. ఎన్టీఆర్ ఇదే జిల్లాలో సాధారణ కుటుంబంలో పుట్టి ఇలాంటి వ్యక్తి మళ్లీ పుడతారా? అనే స్థాయికి వచ్చారంటే అదొక చరిత్ర. ఒక్కోసారి ఒక్కొక్కరి జీవితంలో మలుపు తిరుగుతుంది. దాన్ని అందిపుచ్చుకుంటే ఏస్థాయికైనా వెళ్తారు. దత్తాత్రేయుడు కుటుంబం వైద్యవృత్తిలో ఉంటూ సేవలందిస్తున్నారు. వైద్యరంగంలో ఎన్నో అవార్డులు పొందారు. 50 ఏళ్లపాటు క్యాన్సర్ వ్యాధికి సుధీర్ఘంగా సేవలందించారు. మా అత్త బసవతారకం క్యాన్సర్ బారిన పడితే మా కుటుంబమంతా బాధలో ఉన్నాం. అప్పట్లో దేశంలో రెండు ఆసుపత్రులు మాత్రమే ఉన్నాయి. అప్పటికే అమెరికాలో చికిత్స అందిస్తున్న దత్తాత్రేయుడు వద్దకు వెళ్లి చికిత్స తీసుకున్నారు. సీఎం భార్యగా డబ్బులు పెట్టుకుని వైద్యం కోసం అమెరికా వచ్చాను. ఇలా ఎంతమంది ఇక్కడికి రాగలగుతారు అని బసవతారకం అన్నారు. ప్రజలకు అవసరమైన ఒక క్యాన్సర్ ఆసుపత్రి పెడితే బాగుంటుందన్నారు. అప్పట్లో ఎన్టీఆర్ దత్రాత్రేయుడితో మాట్లాడి 7 ఎకరాలు భూమి కేటాయించారు. బసవతారకం చనిపోయాక ఆసుపత్రి పనులు నిలిచిపోయాయి. మళ్లీ నేను ముఖ్యమంత్రి అయ్యాక పనులు చేపట్టి బసవతారకం ఆసుపత్రిని ప్రారంభించాం. హైదరాబాద్‌లో ఉన్న ఆసుపత్రి బాగుంది. అమరావతిలో కూడా పెట్టండని దత్తాత్రేయుడు సంకల్పించారు. అమరావతిలో కూడా బసవతారకం ఆసుపత్రికి స్థలం కేటాయించాం. దత్తాత్రేయుడుకు చికిత్స అందించడం వల్ల వచ్చిన అవార్డులుకంటే వైద్యం తీసుకున్న పేషెంట్లనుంచి వచ్చిన అభినందనలే పెద్ద అవార్డుగా భావిస్తారు' అని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

## ప్రభుత్వ సలహాదారుగా దత్తాత్రేయుడు

'క్యాన్సర్ వచ్చిందంటే పేషెంట్లు సగం చనిపోతారు. ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి వస్తుంది. క్యాన్సర్‌లో ఇండియా 3వ స్థానంలో ఉంది. దేశంలో ఏటా 13 లక్షలమంది క్యాన్సర్ బారిన పడుతుండగా 9 లక్షలమంది వరకు చనిపోతున్నారు. ఏపీలో ఏటా 70 వేలమంది క్యాన్సర్ బారినపడి 40 వేలమంది చనిపోతున్నారు. అందుకే రెగ్యులర్ స్క్రీనింగ్ పరీక్షలు ఇంటింటికీ వెళ్లి చేస్తున్నాం. దీని కోసం రూ.624 కోట్లు కేటాయించాం. 4.09 కోట్ల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 1.49 మందికి పూర్తి చేశాం. ఇందులో 56,851 మంది క్యాన్సర్ అనుమానితులుగా గుర్తించాం. 2 కోట్ల మందికి బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు టార్గెట్ పెట్టుకోగా ఇప్పటి వరకు 77.53 లక్షల మందికి పరీక్షలు పూర్తి చేశాం. వీరిలో 33 వేల మంది అనుమానితులుగా ఉన్నారు. వ్యాధి నిర్ధారతను ముందుగా తెలుసుకుంటే క్యాన్సర్ నుంచి బయటపడొచ్చు. దత్తాత్రేయుడు వద్దకు ఎన్నో పెద్ద యూనివర్సిటీల వారు వచ్చి వైద్యం గురించి నేర్చుకునే పరిస్థితికి వచ్చారు. జన్మభూమిని చూసిన తర్వాత పులకించి ఇక్కడే ఆయన రాసిన గ్రంథం విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. దత్తాత్రేయుడుని క్యాన్సర్‌పై ప్రభుత్వ సలహాదారుగా తీసుకుంటున్నాం' అని సభలో చంద్రబాబు ప్రకటించారు.

## ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది

రైతు వెంకటేశ్వరావు తృణధాన్యాల ప్రాధాన్యం, ఎరువుల వాడకంవల్ల కలిగే నష్టాలు, ప్రకృతి వ్యవసాయం ఎలాచేయాలి, భూతాపం ఎలా తగ్గించాలి వంటి అంశాలపై అనేక పుస్తకాలు రాశారు. దావోస్ పర్యటనలో అందరూ భూతాపం, వాతావరణ మార్పు వంటి వాటిపై మాట్లాడారు. దీంతో గ్రీన్ ఎనర్జీ, పచ్చదనం పెంచడం, ప్రకృతి వ్యవసాయం వంటివి మార్గమని చర్చ ప్రారంభమైంది. అప్పుడు సుభాష్ పాలేకర్‌ను రాష్ట్రానికి పిలిపించి రైతులకు శిక్షణ అందించి ప్రకృతి వ్యవసాయానికి ప్రచారం కల్పించాం. ప్రపంచంలోనే ఎక్కడా ఇంత పెద్దఎత్తున ప్రకృతి వ్యవసాయ సాగు లేదు. అప్పట్లో ఐటీ, ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నాం. క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. డీప్ టెక్నాలజీ ఎలా వాడాలి? ఎలా రీసెర్చ్ చేయాలి? క్వాంటమ్ కంప్యూటింగ్ ఎలా రావాలనే దానిపై వర్క్‌వుట్ చేస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు.

## పూల బొకేలు కాదు... పుస్తకాలు తీసుకురండి

పంజాబ్‌వాసులు ఎక్కువగా దేశాన్ని రక్షించడానికి సైన్యంలో పనిచేస్తారు. దేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం పంజాబ్. కానీ ఆ రాష్ట్రంలో ఎక్కవగా వ్యవసాయంలో మందుల వాడకంవల్ల క్యాన్సర్ బాధితులు పెరిగారు. చికిత్స కోసం ఢిల్లీకి వెళ్తున్నారు. పుట్టిన భూమికి సేవలందించడానికి ముందుకొచ్చిన దత్తాత్రేయుడుని అభినందిస్తున్నా. వెల్తీ, హెల్దీ, హ్యాపీ రాష్ట్రంగా ఏపీ ఉండాలి. డబ్బులుండాలి, ఆరోగ్యం ఉండాలి, ఆనందం ఉండాలి. ప్రపంచంలో ఎక్కడ టాలెంట్ ఉన్నా, టెక్నాలజీ ఉన్నా రాష్ట్రానికి తీసుకొస్తా. దత్తాత్రేయుడుకు నేను ఇచ్చింది పదవి కాదు... బాధ్యత. ఆయనవల్ల కొన్ని లక్షలమందికి క్యాన్సర్ రాకుండా కాపాడుకేనే అవకాశం వస్తుంది. నన్ను కలవడానికి వచ్చేవారు పూలబొకేలు కాకుండా పుస్తకం తీసుకురావాలనే చెప్తున్నా. మనం ఖర్చు చేసే ప్రతిపైసా పేదలకు ఉపయోగపడాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# నూరుశాతం నాణ్యత, సంతృప్తి

- ప్రభుత్వ సేవల్లో ప్రజలకు అందాల్సిందిదే
- యంత్రాంగం తీరుపై ఎక్కడా ఫిర్యాదులు రాకూడదు
- వర్క్ ఫ్రం హోంపై సర్వే నివేదిక ఆధారంగా నూతన పాలసీ
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడి
- ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సీఎం సమీక్ష
- ప్రజాభిప్రాయ సేకరణ ఆధారంగా మార్గనిర్దేశనం
- 16 శాఖలపై పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ స్టడీ



అమరావతి (చైతన్య రథం): ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో నూరుశాతం నాణ్యత కనిపించాలని, లబ్ధిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలు చేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్షించారు. వివిధ పథకాల అమల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన సమాచారం సమీక్షకు ప్రామాణికంగా తీసుకున్నారు. ప్రతివారం నాలుగు శాఖలను సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు... ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవల్లో వచ్చిన రిపోర్టులపై సమీక్ష జరిపారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సిలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వశాఖల్లో అవినీతిని ఏమాత్రం సహించవద్దని ఆదేశించారు. కరెప్షన్ ఒక జబ్బులాంటిదని, పూర్తిగా నివారించాల్సిందేనని సీఎం పేర్కొన్నారు.

## మెరుగుపడిన ఆసుపత్రి సేవలు

ఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగులనుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరించింది. డాక్టర్‌లు ఆసు పత్రిలో అందుబాటులో ఉంటున్నారా? అన్న ప్రశ్నకు 68.6శాతంమంది ఉంటున్నట్టు సమాధానమిచ్చారు. డాక్టర్ల ప్రవర్తనపై 71.7శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్‌లు రాసిచ్చి న మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా? ప్రభుత్వ ఆసు పత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది? అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంది. ఈ విభాగంలో 65శాతం వరకు సంతృప్తి వ్యక్తంచేయగా.. దీన్ని మరింత మెరుగుపర్చాలని సీఎం సూచించారు. గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగుపడినట్లు చెప్పారు.

## చెత్త సేకరణ

అదేవిధంగా మున్సిపల్ సేవలపైనా అభిప్రాయాలు సేకరించారు. మీ నుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా? మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా? అనే అంశాలపై 67శాతం ఔనన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులున్నాయని.. వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు వివరణ ఇచ్చారు.

## రెవెన్యూ సేవలు

రెవెన్యూ సేవలకు సంబంధించి మీ పాసుపుస్తకం దరఖాస్తుపై రుసుము కాకుండా ఏవైనా అదనపు ఛార్జీలు తీసుకుంటున్నారా? అన్న ప్రశ్నకు ఔనని 24.95 శాతంమంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి విచారణ కొరకు నోటీసు ఇచ్చారా? అన్న ప్రశ్నకు ఇచ్చారని 40.61 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారా? అన్న ప్రశ్నకు జరిపారని 63.33 శాతం మంది సమాధానమిచ్చారు. అదేవిధంగా మీ సర్వే దరఖాస్తుపై దరఖాస్తు రుసుము కాకుండా అదనపు ఛార్జీలు తీసుకున్నారా? అన్న ప్రశ్నకు 22.04 శాతం మంది ఔనని, మీ భూమి సర్వే చేయడానికి మీకు విచారణ తేదీ, సమయం తెలుపుతూ నోటీసు జారీ చేశారా? అన్న ప్రశ్నకు ఔనని 59.80 శాతం మంది, మీకు ఇచ్చిన నోటీసు ప్రకారం సర్వేయర్ మీ భూమిని సర్వే చేశారా? అన్న ప్రశ్నకు ఔనని 56.51 శాతంమంది సమాధానమిచ్చారు. రెవెన్యూ సేవల్లో మార్పు కనిపించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విభాగంలో మార్పు చూపిస్తే ప్రజల్లో సానుకూలత వ్యక్తమవుతుందని... ఆమేరకు అధికారులు పనిచేయాలని సీఎం అన్నారు.

## భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి

దేవాలయాల్లో దర్శనం, వసతులు, పరిశుభ్రత వంటి వివిధ అంశాలపై భక్తుల అభిప్రాయాలనూ ప్రభుత్వం తీసుకుంది. దర్శనం మీరు భావించిన సమయంలో జరిగిందా? అన్న ప్రశ్నకు 70 శాతం ఔనని, దేవాలయాల్లో మౌలిక వసుతుల, తాగునీరు, వాష్ రూమ్‌లు, వెయిటింగ్ ఏరియా, రవాణా సౌకర్యాలపై 63 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా? అన్న ప్రశ్నకు 81శాతంమంది ఔనని సమాధానమిచ్చారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... దేవాలయాల్లో భక్తుల పట్ల మర్యాదగా, సౌమ్యంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. దేవాలయాల్లో దేవుని సేవకు వాలంటీర్ల విధానాన్ని అమలు చేయాలని... క్యూలైన్ల నిర్వహణతో పాటు పలు సేవల్లో పనిచేసేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని... స్వచ్ఛందంగా వచ్చే వారిని సేవలకు ఉపయోగించుకోవాలని సూచించారు. దేవునిసేవలో పని చేసేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తారు. వారికి సరైన శిక్షణ, అవగాహన కల్పించి దేవాలయ సేవలకు వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో తరహా పూజలు, జాతరలు జరుగుతాయని, వాటికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. జాతరలు, ఇతర వేడుకల సందర్భాల్లో అందరికీ వసతి ఇవ్వలేని సమయంలో టెంట్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

## వర్క్ ఫ్రం హోంపై సర్వే

రాష్ట్రంలో వర్క్ ఫ్రం హోంను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్క్ ఫ్రం హోంతోపాటు నైబర్ హుడ్ వర్కింగ్, కో వర్కింగ్ విధానాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇంటినుంచే పని విధానంలో వసతులు, అవకాశాలు కల్పించడం, శిక్షణ అందించడం ద్వారా పెద్దఎత్తున అవకాశాలు సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వర్క్ ఫ్రం హోంపై సర్వే నిర్వహిస్తున్నారు. 2.68 కోట్లమందిని సర్వే చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు 82.06 లక్షలమందిని సర్వే చేశారు. వీరిలో 1.72 లక్షల మంది వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేస్తున్నట్టు వివరించారు. వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నా.. తగిన అవకాశాలు లేవని, అటువంటి ఉపాధి కల్పిస్తే తాము కూడా వర్క్ ఫ్రం హోం విధానంలో పనిచేస్తామని 20.43 లక్షల మంది తెలిపారు. సర్వే చేసిన వారిలో ఇంటర్ కంటే తక్కువ చదివిన వారు 9.05 లక్షలమంది ఉండగా, డిప్లొమా, ఆపై చదువులు చదివిన వారు 10.73 లక్షల మంది ఉన్నారు. ఆయా గ్రామాల్లో వర్క్ ఫ్రం హోం సెంటర్లు, పనిస్టేషన్ సెంటర్‌ల ఏర్పాటుకున్న భవనాలపైనా సర్వే నిర్వహిస్తున్నారు. విద్యార్హతలు ఉండి, పని చేసే సామర్థం ఉన్నవారికి ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా ఇంటి వద్ద నుంచి పనిచేసే అవకాశాలు కల్పించేందుకు ఆయా సంస్థలతో మాట్లాడాలని సీఎం అధికారులకు సూచించారు. అనంతరం మనమిత్ర ద్వారా అందుతున్న వాట్సాప్ సర్వీసులపైనా సీఎం సమీక్ష చేశారు. ప్రస్తుతం 200 రకాల సేవలు వాట్సాప్ ద్వారా అందుతున్నాయని అధికారులు వివరించారు. డిజిటల్ లిటరసీ ట్రైనింగ్ జరగాలని, అన్ని సేవలు ఆన్లైన్‌లో ఇస్తున్నారనే సమాచారం ప్రజలకు చేరాలని సీఎం అన్నారు. తద్వారా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని, అవినీతిని నివారించవచ్చని సీఎం అన్నారు. డ్రోన్ సేవలను విస్తృతంగా ఉపయోగించుకునే విధానంపైనా అధికారులు దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. పోలీసు విభాగంలో రాత్రి గస్తీ విధుల్లో సిబ్బందిని తగ్గించి డ్రోన్ ద్వారా పర్యవేక్షించే పరిస్థితి రావాలన్నారు. అదే విధంగా పారిశుధ్య పనుల్లో కూడా డ్రోన్ వాడకాన్ని మెరుగుపరచాలని సూచించారు. టెక్నాలజీ సాయంతో ఎఫెక్టివ్‌గా పనిచేసి మంచి ఫలితాలు సాధించే అవకాశాలు ఉన్నప్పుడు వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.








ఎమ్మెల్యేల కోటాలో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపికైన బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని సోమవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే, బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సోము వీర్రాజు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీలో నామినేషన్ వేసిన అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి, మంత్రి సత్యకుమార్, బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలతో సోము వీర్రాజు వచ్చారు. ఈసందర్భంగా బీటీ నాయుడు, రవిచంద్ర, సోము వీర్రాజులకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.

## నేడు అమరావతిలో పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలెప్‌మెంట్‌పై వర్క్ షాప్

### - హాజరు కానున్న చంద్రబాబు



అమరావతి(చైతన్య రథం) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు పాపులేషన్ డైనమిక్స్ అండ్ డెవలప్‌మెంట్ అనే వర్క్‌షాప్‌లో పాల్గొంటారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఉదయం 10 గంటలనుంచి వర్క్‌షాప్ జరుగుతుంది. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు సాయంత్రం 4.30 గంటలకు హాజరవుతారు. ఏపీ ప్రణాళిక శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. పాపులేషన్ మేనేజ్మెంట్‌పై అంతర్జాతీయ, జాతీయ నిపుణులు వర్క్‌షాప్‌లో భాగస్వాములవుతారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎఆర్ఎం యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్మించిన సీవీ రామన్ బ్లాక్, గంగ హాస్టల్ భవనాలను ప్రారంభిస్తారు.

# నేరమే అధికారమైంది జగన్ పాలనలోనే..

- మేనిఫెస్టో హామీల్లో 85శాతం ఎగనామం..
- నీతిబోధనలు చేస్తున్నది అవినీతి సాక్షి మీడియానే

## వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం -14

09.03.2025 ఆదివారం అవినీతి విషపుత్రిక సాక్షిలో తన యజమాని అవలక్షణాల్ని చంద్రబాబుకు అంటగడుతూ సుదీర్ఘ వ్యాసం మరొకటి రాశారు వర్ధెల్లి మురళి. అందులో "తెరవెనుక కత్తుల కోలాటమాడుతున్న వారు తెర ముందుకొచ్చి శాంతి కపోతాలు వదులుతున్నారు -రోత చేష్టల రంగమార్తాండులు శ్రీరంగనీతులు బోధిస్తున్నారు - 'అదిగో దొంగ-ఇదిగో దొంగ' అంటూ గజదొంగలే అరుస్తున్నారు" అంటూ తన యజమాని కుటుంబ కత్తుల కోలాటాన్ని.. రవంతైనా నేరచరిత్రలేని నారావారికి అంటగట్టే కుతంత్రపు రాత వర్ధెల్లి మురళి రాశారు. సహవాసదోషంతో వర్ధెల్లి మురళి కత్తుల భాషతో, రోత రాతలతో కోలాటం ఆడుతున్నాడు.

గజదొంగ ఎవరు? కత్తులు, గొడ్డలితో కోలాటం ఆడుతున్నది ఎవరు? - 2004లో రెండు కోట్లలోపు ఆస్తులున్నట్టు తన ఎన్నికల అఫీడెవిట్‌లో జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మరి నేడు లక్షల కోట్లు విలువ కలిగిన 50కి పైగా (సూట్ కేస్ కంపెనీలతో కలిపి) కంపెనీలు ఎలా వచ్చాయి? ఈ రేంజ్‌లో పెరిగిన నేతలెవరూ దేశంలోనే లేరు. ఇదీ గజదొంగ తనం. ఎత్తుకొని పెంచిన చిన్నాన్నను క్రూరంగా గొడ్డలితో నరికి.. నరికి చంపించిన వారిని కాపాడుతున్నది ఎవరో ప్రజలందరికీ తెలుసు. గొడ్డలి వేటును గుండె పోటుగా రోత ప్రసారాలు చేసింది సాక్షి మీడియా కాదా? 'నారాసుర రక్తచరిత్ర' అంటూ రోత రాతలు రాసింది సాక్షి పత్రిక కాదా? చివరకు తల్లి, చెల్లి, సోదరిల వ్యక్తిత్వ హననం చేసిన రోతగాళ్ళను కాపాడుతున్న వారి తరపున వర్ధెల్లి మురళి శ్రీరంగ నీతి రాతలు రాస్తున్నారు. మీ యజమాని గజదొంగ తత్వాన్ని, సాక్షి మీడియా రోత మార్తాండాన్ని నారావారికి ఆపాదిస్తే ప్రజలు తగు బుద్ధి చెబుతారు. ప్రజాస్వామ్య పంథాలోకి మారకుండా ఇంకా హత్యా రాజకీయ పంథా, అబద్ధాల పంథా, కుట్రల పంథాతోనే తిరిగి అధికారానికి వస్తాం అనుకుంటే అది పగటి కలే అవుతుంది. హత్యారాజకీయాలు, బందిపోటు రాజకీయాలు చేసిన వారి హవా స్వల్ప కాలమేనని చరిత్ర రుజువు చేసింది. అందుకు తాజా ఉదాహరణగా విజయసాయిరెడ్డి, జయలలిత నెచ్చలి శశికళ ఉదంతాలే నిదర్శనాలుగా నిలిచివున్నవి. "అతి సర్వత్ర వర్జయేత్" అనేది వేదవాక్కు. దోపిడీలో మీ యజమాని, అతని ముఠా లక్ష్మణ రేఖ దాటింది కనుక ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారు. సరైన ఆత్మవిమర్శ చేసుకోకపోతే వైకాపా మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. కుటుంబ కక్షలకు దోపిడీ డబ్బుపై ఆధారపడకూడదని కుటుంబం కోసం 1994లో అంటే 30 ఏళ్లకు పూర్వం చంద్రబాబు హెరిటేజ్‌ను స్థాపించారు. నందమూరి తారక రామారావు కుమార్తె భువనమ్మ 30 ఏళ్ల నుండి ఒక్క హెరిటేజ్ కంపెనీకే పరిమితమయ్యారు. చట్టబద్ధంగా వ్యాపారం చేస్తున్నారు. జగన్ కుటుంబానికి ఉన్నట్లు చంద్రబాబు కుటుంబానికి డజన్ల కొలది కంపెనీలు లేవు. హెరిటేజ్ కంపెనీ ఏనాడూ ప్రభుత్వ నుండి లబ్ధి పొందలేదు. జగన్ కంపెనీలు ప్రభుత్వం నుండి అయాచిత లబ్ధి పొందినందున వాటిపై సీబీఐ చార్జిషీట్లు కోర్టుకు సమర్పించింది. దీన్నిబట్టి ఎవరు గజదొంగలో వర్ధెల్లి మురళికి తెలియదా? అలాగే నారావారి తాత ముత్తాతలకు నేర చరిత్ర లేదు. ఆ కుటుంబంపై హత్యా నేరాల కేసులు లేవు. నారావారిది వ్యవసాయ కుటుంబం. కఠోర శ్రమతో, చట్ట పరిధికి లోబడి ఎదిగింది నారావారి కుటుంబమని ప్రజలకు తెలుసు. అందుకే అక్రమ కేసులతో చంద్రబాబును 53 రోజులు జైల్లో పెడితే వందకుపైగా దేశాల్లో నిరసన ప్రదర్శనలు చేశారు. 164 సీట్లతో అధికారమిచ్చారు. జగన్ ఒక ఛాన్స్ పేరుతో, తండ్రి అకాల మరణం సానుభూతితో అధికారానికి వచ్చారు. జగన్ జైలుకెళితే ప్రజలు నిరసనలు తెలపలేదు ఎందుకని?

### చంద్రబాబు శాంతి కపోతం

హైదరాబాదును మత మారణ హోమంగా వైఎస్ కుటుంబం మారిస్తే.. అక్కడ చంద్రబాబు శాంతిక పోతం ఎగరవేశారు. రాయలసీమలో ఫ్యాక్షన్ కుటుంబాల్ని కలిపి రక్తపాతాన్ని నివారించి శాంతికపోతం ఎగరవేశారు. మాఫియాల ఆట కట్టించి ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించిన ప్రజాస్వామ్యవాది చంద్రబాబు.

### నేరమే అధికారమైంది జగన్ పాలనలోనే..

నేరమే అధికారమై ప్రశ్నిస్తున్న ప్రతి వాడిమీద నేరస్తుడనే ముద్ర వేసే ధోరణిని ఆదిలోనే ప్రతిఘటించకపోతే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం ఏర్పడుతుంది. అధికారానికి రావడానికి అసత్యాలు, అభూత కల్పనలకు ఒడిగట్టారు అని మురళి వైకాపా లక్షణాన్ని కూటమికి అంటగట్టే కుట్ర చేశాడు. 2019-24 మధ్య నేరమే అధికారమై ప్రశ్నించిన ప్రజల్ని చిత్రవధ చేశారు. చివరకు హత్యలు చేశారు. మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్‌ను చిత్రవధ చేశారు. మద్యం మాఫియాను ప్రశ్నించిన దళిత యువకుడు ఓంప్రతాప్ పుంగనూరులో శవమై తేలాడు. ఇసుక మాఫియాను ప్రశ్నించిన వరప్రసాద్‌కు పోలీస్ స్టేషన్లో గుండు కొట్టారు. గంజాయి మాఫియా అనంతబాబు దళిత డ్రైవర్ సుబ్రమణ్యాన్ని హత్యచేసి డోర్ డెలివరీ చేశారు. జై జగన్ అనలేదని మాచర్లలో తోట చంద్రయ్యలాంటి అనేకమంది బీసీ నేతలను హత్యలు చేశారు. సోషల్ మీడియాలో పోస్ట్ ఫార్వర్డ్ చేసిందని వృద్ధురాలు రంగనాయకమ్మ, జర్నలిస్టు అంకబాబులపై అక్రమ కేసులు పెట్టి వేధించారు. అమరావతి మహిళా రైతులపై అక్రమ కేసులు పెట్టి, లాఠీ దెబ్బలతో వందలాదిమందిని హింసించారు. రైతులకు, ప్రజలకు అండగా ఉండి మాఫియాలను ఎక్స్‌పోజ్ చేసిన ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5, ఏబీఎన్, ఈటీవీలను అసెంబ్లీకి రాకుండా నిషేధించారు. ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలను ధ్వంసం చేశారు, దగ్ధం చేశారు. ఇళ్లపైపడి ధ్వంసం చేశారు. పవన్ కళ్యాణ్ బిడ్డల పుట్టుకపై నిందలు వేశారు. చంద్రబాబు సతీమణిపై ప్రజాస్వామ్య సౌధం అసెంబ్లీలోనే నిందలు వేస్తుంటే... ఆనాటి సీఎం జగన్ ఆనందించారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం మాఫియాలుగా మారి సహజ వనరుల్ని, ప్రభుత్వ ఖజానాను లక్ష్మణ రేఖ దాటి కొలగొట్టారు. ఇది నేరమని ప్రశ్నించినవారిమీద నేరస్తుడనే ముద్ర వేశారు. వేలాది అక్రమ కేసులు పెట్టారు. ప్రశ్నిస్తున్న వారిని నేరస్తుడని ముద్ర వేయడం ఖచ్చితంగా తప్పు. నిజమైన నేరస్థుడిని చట్టంముందు నిలబెట్టి శిక్షించకపోతే కూడా తప్పే అవుతుంది. వివేకా హంతకులకు శిక్ష పడకపోతే రేపు ఎవరి ప్రాణాలకైనా రక్షణ ఉంటుందా? సాక్షులు, వారితో సంబంధం ఉన్నవారు ఒక్కొక్కరు చనిపోవడం మిస్టరీ కాదా? గతంలో పరిటాల హత్య సాక్షులు కూడా ఇలానే అయ్యారు. మిస్టరీ డెత్‌లు జరిగాయి. మిస్టరీ మరణాల్ని నిగ్గు తేల్చకపోతే రేపు పౌరుల ప్రాణాలుకు రక్షణ ఎలా ఉంటుంది? పవన్ కళ్యాణ్ బిడ్డల పుట్టుకపై నిందలు వేసిన పోసాని మురళిపై పెట్టినవి సక్రమ కేసులేగాని అక్రమ కేసులు ఎలా అవుతాయి? మహిళల శీలహననం చేసిన ఉన్మాదులపై, మాఫియా, నరహంతకులపై కేసులు పెట్టకపోతే ఆటవిక రాజ్యమవుతుంది. ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఇంటిపై దాడి చేశారు. ఆయన నందిగామ, ఎర్రగొండపాలెం, అంగళ్లు పర్యటనలపై దాడులు చేసి అక్రమ కేసులు పెట్టారు. నేడు జగన్ స్వేచ్ఛగా పర్యటనలు చేయగలుగుతున్నారు. పోలీసుల్ని, కూటమి నేతల్ని బెదిరిస్తున్నారు. దూషిస్తున్నారు. అయినా జగన్ ఇంటిపై దాడులు లేవు. వైకాపా కేంద్ర కార్యాలయాన్ని ధ్వంసం చేయలేదు. చట్ట ప్రకారం కేసులు మాత్రమే పెడుతున్నారుగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం లేదు. వైకాపా పాలనలో ప్రశ్నించిన ప్రజలు, మీడియా, ప్రతిపక్షాన్ని నేరస్తులని ముద్రవేశారు. వారిపై దుష్ప్రచారం చేశారు. వారి శీల హననం చేశారు. సజ్జల భార్గవ్‌రెడ్డి, ఐప్యాక్ ఆధ్వర్యంలోని వ్యవస్థీకృత సోషల్ మీడియా ఉన్మాదుల పైన మాత్రమే కేసులు పెడుతున్నారు. వీరిపై కేసులు పెట్టకపోతే రాష్ట్రంలో ఏ ఒక్క మహిళ శీలానికి రక్షణ ఉండదు. జగన్ పాలనలో ప్రజలు స్వేచ్ఛ కోల్పోయారు. కూటమి పాలనలో ప్రజలు స్వేచ్ఛ అనుభవిస్తున్నారు. జగన్ పాలనలో మాఫియాలు చెలరేగిపోయాయి. కూటమిపాలనలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోంది. ఆనాడు కౌరవ సభగా మారిన అసెంబ్లీ నేడు గౌరవ సభగా మారి ప్రజా సమస్యలు చర్చించబడుతున్నాయి.

### 85శాతం హామీల అమలుకు ఎగనామం పెట్టింది జగనే

మేనిఫెస్టో హామీలపై మాట తప్పి మడమ తిప్పింది మీ యజమాని గారే కదా వర్ధెల్లి మురళి గారూ! మద్యనిషేధంపై మాట తప్పి, విషపూరిత మద్యం పోసి 35 లక్షలమంది పేదల ఆరోగ్యాలు గుల్ల చేశారు. మద్యం ధరలు మూడు రెట్లు పెంచి పేదల సంపాదన లక్ష కోట్లు కొల్లగొట్టారు. యేటా డీఎస్సీ జరుపుతామని హామీ ఇచ్చి ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ నియామకం చేయలేదు. ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఇద్దరు బిడ్డలకు అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పి ఒక్కరికే రూ.13,000కు కుదించారు. ఇలానే పీఆర్సీ, సీపీఎస్‌పై హామీ ఇచ్చి మడమతిప్పి రివర్స్ పీఆర్సీ ఇచ్చారు. ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.26 వేల కోట్లు బకాయిలు పెట్టారు. ఇలా మ్యానిఫెస్టో హామీల్లో 85శాతం ఎగనామం పెట్టారు. పైగా ధరలు, చార్జీలు, పన్నుల బాదుడుతో ప్రజల్ని పీల్చి పిప్పి చేశారు. పది ఇచ్చి పేదల వద్ద వంద కొట్టేశారు. తమ అనుభవంతో పేదలు జరిగిన మోసం గుర్తించి 2024 ఎన్నికల్లో వైకాపాకు వాతలు పెట్టారు. 2019లో అధికారానికి వచ్చిన జగన్ అమ్మఒడి వెంటనే ఇవ్వలేదు.

2020లోనే అమ్మఒడి ఇచ్చారు. 87 లక్షల పిల్లలుంటే 42 లక్షల మందికే ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లాంటి వాటిలో చదివే సంపన్నుల పిల్లలు మినహా మిగిలిన దాదాపు 75 లక్షల మంది పిల్లలకూ ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున మేనెల నుంచి తల్లికి వందనం నారా లోకేష్ ఇవ్వబోతున్నారు. రైతు భరోసాకు రాష్ట్ర నిధుల నుండి జగన్ రూ7,500 ఇవ్వగా.. చంద్రబాబు అన్నదాత సుఖీభవకు రూ 14,000 ఇవ్వబోతున్నారు. మొదటి ఏడాది జగన్ పింఛన్ల పెంపు రూ.250 మాత్రమే ఇవ్వగా.. చంద్రబాబు రూ.1,000కి పెంచారు. చంద్రబాబు ఆరు లక్షల మందికి గతంలో నిరుద్యోగభృతి ఇవ్వగా, జగన్ దాన్ని రద్దు చేశారు. ఇలానే జగన్ అన్నింట చంద్రబాబు కన్నా చాలా తక్కువే చేశారు. అంతేకాక రైతు రుణమాఫీ, పసుపు కుంకుమ, విదేశీ విద్య, పండగ కానుకలాంటి 120 చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేశారు. వీటితోపాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించి సామాజిక న్యాయం గొంతు కోశారు.

హామీల అమలు గురించి వర్ధెలి మురళి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. బడ్జెట్ అప్పులు మాత్రమే రాష్ట్ర బడ్జెట్ పుస్తకాల్లో చూపడం ఆనవాయితీ. బడ్జెటేతర అప్పులు, బకాయిలు జగన్ రెడ్డి ప్రభుత్వం భారీగా చేసింది. ఒక్క బకాయిలే రూ 1.4 లక్షల కోట్లు పెట్టారు. బడ్జెట్ అప్పులకు బకాయిలు, కార్పొరేషన్ల బడ్జటేతర రుణాలు వగైరాలు కలిపి రాష్ట్ర అప్పు రూ.10 లక్షల కోట్లు ఉన్నది వాస్తవం. ఏడాదికి వడ్డీ, అసలు కలిపి రూ.66 వేల కోట్లు ఇప్పుడు చెల్లించాలనేది నిజం. దీంతోపాటు జగన్ పెట్టిన బకాయిలు1.40 లక్షల కోట్లు చంద్రబాబు చెల్లించాలి. ఇది నిజం.



**- గురజాల మాల్యాద్రి,**
**చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

# మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలకు శ్రీకారం

- ఎయిమ్స్‌కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి
- సీఎస్ఆర్ కింద ఎలక్ట్రిక్ బస్సులను అందజేసిన మెగా ఇంజనీరింగ్
- ఉచిత బస్ సర్వీసులను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్




అమరావతి (చైతన్యరథం): మంగళగిరి నియోజక వర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి మంగళగిరిలోని ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేష్ దృష్టికి వచ్చింది. సీఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సింది గా మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎంఈ ఐఎల్)ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. లోకేష్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఎంఈఐఎల్ ఫౌండేషన్ రూ. 2.4కోట్ల విలువైన రెండు అత్యాధునిక వాశ్రీవష్తీఖు 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్,డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్‌కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్‌కు వెళ్లే బస్సు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రయాణికులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఒక ఛార్జింగ్‌తో 150 కి.మీ. వరకు నడపగలదు. ఈ బస్సులు డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్ (EHPS), రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ (VTS), రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ (RPAS) వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతాప్రమాణాలు కలిగి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కేవీ ప్రదీప్, ఎయిమ్స్ డైరెక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.కోటిరెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అమరా సుబ్బరావు, తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, టీడీపీ నాయకులు గోవాడ దుర్గారావు, కొల్లి శేషు, షేక్ రియాజ్, తాళ్ల అశోక్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

















# మంత్రి లోకేష్‌కు జన నీరాజనం



- పుట్టపర్తి విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం
- కదిరి వరకు అడుగడుగునా బ్రహ్మరథం
- గ్రామాల్లో పూలవర్షం, బాణసంచా మెరుపులు
- కాన్వాయ్ ఆపి అందరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి

పుట్టపర్తి (చైతన్యరథం): కదిరి శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు సత్యసాయి జిల్లాలో అడుగడుగునా జనాలు నీరాజనాలు పలికారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి లోకేష్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సోమవారం సాయంత్రం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు అపూర్వ స్వాగతం లభించింది. కదిరి ఎంఎల్‌ఏ కందికుంట వెంకట ప్రసాద్, హిందూపూర్ ఎంపీ బీకే



పార్థసారథి, ఇతర టీడీపీ ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. పెద్దసంఖ్యలో తరలివచ్చిన కూటమి పార్టీల నాయకులను, కార్యకర్తలతో ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లో మంత్రి లోకేష్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి నుంచి అర్జీలు స్వీకరించి ప్రత్యేకంగా ఫోటోలు దిగారు. మంత్రి లోకేష్ రాకతో పుట్టపర్తి ఎయిర్‌పోర్ట్ రహదారి, పట్టణ వీధులన్నీ జనసంద్రంగా మారాయి. పుట్టపర్తి విమానాశ్రయం నుంచి కదిరి వస్తుండగా మంత్రి లోకేష్‌కు అడుగడుగునా ప్రతి ఊరిలోనూ ఘనస్వాగతం లభించింది. ఆయా గ్రామాల్లో ఘనస్వాగతం పలుకుతూ స్థానికులు పూలవర్షం కురిపించారు. దారిపొడవునా బాణసంచా కాల్చుతూ అభిమానం చాటుకున్నారు. మంత్రి లోకేష్ కాన్వాయ్‌ను ఆపి ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.



















# ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేష్



## - స్వామివారి కల్యాణోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పణ

## - మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన ఆలయ అధికారులు

కదిరి (చైతన్యరథం): శ్రీసత్యసాయి జిల్లా కదిరిలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఇలపై వెలసిన మహా విష్ణువు ప్రతిరూపం కదిరి శ్రీమాత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 9వ తేదీన అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. 15 రోజులపాటు వైభవంగా సాగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జరిగిన స్వామివారి కల్యాణమహోత్సవంలో మంత్రి పాల్గొని ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణ మహోత్సవాన్ని వీక్షించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వసంత వల్లభుడికి మంత్రి నారా లోకేష్‌తో వేదపండితులు సంకల్పం చేయించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అంతకుముందు శ్రీఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు వేద పండితులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని పార్టీశ్రేణులు పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, హిందూపూర్ ఎంపీ బీకే పార్థసారథి, టీడీపీ సీనియర్ నేత పల్లె రఘునాథరెడ్డి, ఇతర టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.









# అమరావతిలో భూ కేటాయింపులు..

# గత విధానాన్నే కొనసాగిస్తాం

- మంత్రుల కమిటీ స్పష్టీకరణ
- 13 సంస్థలకు భూ కేటాయింపులు రద్దు
- 31 సంస్థలకు యథాతథం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా చేసే భూకేటాయింపుల విషయంలో గతంలో ఉన్న విధానాన్నే కొనసాగిస్తామని మంత్రుల కమిటీ స్పష్టం చేసింది. రాజధాని అమరావతిలో సంస్థలకు భూకేటాయింపులపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో మంత్రుల కమిటీ సోమవారం సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, టీజీ భరత్, కందుల దుర్గేష్ సమావేశానికి హాజరయ్యారు. భేటీ అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. గతంలో 131 సంస్థలకు భూములు కేటాయించాం. వాటిలో 31సంస్థలకు చేసిన కేటాయింపులను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నాం.13 సంస్థలకు భూ కేటాయింపులు రద్దుచేయాలని నిర్ణయించాం. రెండు సంస్థలకు గతంలో కేటాయించిన విధంగా కాకుండా వేరే చోట కేటాయింపులు చేయాలని నిర్ణయించాం. 16 సంస్థలకు స్థలంతోపాటు పరిధిని మార్చామని మంత్రి నారాయణ తెలిపారు.

2014-19లో రాజధాని నిర్మాణం కోసం రైతులు దాదాపు 34 వేల ఎకరాలు ఇచ్చారు. రూ.43 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచాం. రాజధాని పరిధిలో రహదారుల నిర్మాణాలు కూడా చేపట్టాం. సుమారు రూ.9వేల కోట్లు ఖర్చు చేశాం. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంతా మారిపోయింది. కక్ష సాధింపుతో మూడు ముక్కలాటలాడి రాజధాని నిర్మాణాన్ని పక్కన పడేశారు. ప్రజల మనోభావాలు దెబ్బతీసిందని మంత్రి ధ్వజమెత్తారు. కక్ష సాధించడమే లక్ష్యంగా రాజధానిని మూడు ముక్కలు చేసే ప్రయత్నం చేసిందని ఆగ్రహించారు. వారి దుష్టపాలనలో రాజధాని అభివృద్ధి ఒక్క అడుగూ ముందుకు సాగలేదన్నారు. తాజాగా కూటమి అధికారం చేపట్టడంతో అమరావతి మళ్లీ ఊపిరిపోసుకుందని అన్నారు. ఏపీ రాజధాని అమరావతే అని ఎన్నిక లకు ముందు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చెప్ప డంతో అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. దాదాపు 8 నెలలు కష్టపడి అనేక న్యాయపరమైన చిక్కులను పరిష్కరించాం. రూ.48 వేల కోట్లకు టెండర్లు పిలిచాం. వాటిని ఓపెన్ చేశాం. రెండు రోజుల్లో అగ్రిమెంట్ ప్రక్రియ కూడా పూర్తవుతుంది. ఆ వెంటనే ఆయా సంస్థలు పనులు ప్రారంభిస్తాయని మంత్రి నారాయణ తెలిపారు.

## రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టారు: పయ్యావుల కేశవ్

అమరావతి సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు అని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. మెజారిటీ నిధులను సీఆర్డీఏనే సమకూర్చుకునే విధంగా ప్రాజెక్టును డిజైన్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి తాత్కాలికంగా సపోర్ట్ ఇస్తున్నాం అంతే. అదికూడా బయట సంస్థల ద్వారా రుణాల రూపంలో నిధులను సమకూర్చి ఇస్తున్నాం. భవిష్యత్తులో అభివృద్ధి చెందిన తర్వాత మిగులు భూములను అమ్మేసి అప్పులన్నీ కట్టే విధంగా డిజైన్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై భారం పడకుండా అన్ని చర్యలు తీసుకున్నాం. రాజధాని కట్టాలంటే రూ. లక్షల కోట్లు కావాలని మాజీ సీఎం జగన్ గతంలో అన్నారు. రూ. లక్షల కోట్లు ఏమైనా మేం ఖర్చు చేస్తున్నామా? లేదు కదా. సీఆర్డీఏ ద్వారా నిధుల సమీకరణ జరుగుతోంది. సీఆర్డీఏ ఆధ్వర్యంలోనే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి. భవిష్యత్తులో అభివృద్ధి చెందిన తర్వాత సీఆర్డీఏనే రుణాలు తీర్చేస్తుంది. రాజధానిలో పెట్టే ప్రతి రూపాయి మళ్లీ తిరిగి వస్తుంది. ఇన్ని రోజులు రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టారు. వారి జీవితాలతో ఆడుకున్నారు. ఇప్పటికే పోలవరం, అమరావతి ప్రాజెక్టులు పూర్తయి ఉంటే ఇతర జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టేందుకు వీలుండేదని పయ్యావుల పేర్కొన్నారు.

# అమరావతిపై వైసీపీ ఫేక్ ప్రచారానికి కేంద్రం చెక్!

- రాజధాని రుణాలు ఏపీ అప్పుల పరిధిలోకి రావని స్పష్టీకరణ
- వైసీపీ ఎంపీ ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం
- రాజధాని నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తామని చెప్పిన కేంద్రమంత్రి



న్యూఢిల్లీ (చైతన్యరథం): అమరావతిపై వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారానికి స్వయంగా ఆ పార్టీకి చెందిన ఎంపీనే లోక్‌సభలో చెక్ పెట్టాడు. రుణభారం.. అప్పుల మోత అంటూ ప్రచారం చేసిన వైసీపీకి, వాళ్ల ఎంపీ అడిగిన ప్రశ్నకే కేంద్రం లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. అలాంటిదేమీ లేదని స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని.. అందుకు అనుగుణంగానే రాజధానికి రుణాలు సమకూర్చే వ్యవహారంలో సహాయ సహకారాలు అందిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ)ల నుంచి తీసుకునే రుణాలు ఏపీ అప్పుల పరిమితిలోకి రావని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితిలోకి లెక్కించకూడదని నిర్ణయించినట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు లోక్‌సభలో వైసీపీ సభ్యుడు గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకునే రుణాలు ఆ రాష్ట్ర అప్పుల పరిధిలోకి రావు. రాజధాని ప్రాంతంలో అత్యవసర మౌలిక వసతుల కోసం ఇప్పటివరకు ప్రత్యేక సాయం, గ్రాంట్స్ కింద ఏపీకి రూ.2,500 కోట్లు ఇచ్చాం. అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కార్యక్రమం, అమరావతి సమ్మిళిత, సుస్థిర రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రూ.6,700 కోట్ల చొప్పున రుణ ఆమోదం కోసం సాయం చేశాం. ప్రపంచ బ్యాంకు రుణం ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ రుణాలకు సంబంధించిన పంపిణీ ఇంకా జరగలేదు.

ప్రస్తుత ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 10 శాతానికి మించకుండా గరిష్ఠంగా రూ.1,500 కోట్లు, ప్రత్యేక సాయంగా (గ్రాంట్) ఆంధ్రప్రదేశ్‌కు "కౌంటర్ పార్ట్ ఫండింగ్" సమకూర్చాలని కూడా నిర్ణయించాం. ఈ ప్రాజెక్టుకు అందిస్తున్న రుణాన్ని రాష్ట్ర రుణ పరిమితి (ఎఫ్‌ఆర్బీఎం)లో లెక్కించకూడదని నిర్ణయించాం. రుణం మంజూరు చేసేటప్పుడు రూపొందించిన మార్గదర్శకాలు, షరతులను అనుసరించి నిధుల వినియోగంపై పర్యవేక్షణ ఉంటుందని కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా వివరించారు.

దీంతో రాజధాని అమరావతిపై అప్పులు అంటూ, వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారానికి కేంద్రం చెక్ పెట్టినట్లయింది. వైసీపీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్రం క్లారిటీ ఇచ్చింది. రాజధాని కోసం ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇచ్చే రుణాలు ఏపీ అప్పుల పరిమితిలోకి రావని స్పష్టం చేసింది. తమ ఎంపీ ద్వారానే, తాము చేస్తున్నది ఫేక్ ప్రచారం అని, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వైసీపీ తెలియచేయటం విశేషం.

# జగన్ పాలనలో దళితులకే ఎక్కువ అన్యాయం



- నా ఎస్సీలంటూ ఊచకోత.. అక్రమ కేసులు
- పూటగడవని స్థితిలో కోడికత్తి శ్రీను కుటుంబం
- సీఎం దృష్టికి తీసుకెళ్లి సాయమందేలా చూస్తా
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి కోర్టుకు హాజరుకాకపోవడంతో కేసు ఎటూ తెగక.. కోర్టులకు డబ్బులు పెట్టుకోలేక కోడికత్తి శ్రీను(జనుపల్లి శ్రీనివాసరావు) కుటుంబం ఆర్థికంగా పూటగడవని స్థితిలో ఏదైనా ఉద్యోగం కల్పించి అండగా నిలవాలని విన్న వించేందుకు సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. వారి వెంట న్యాయవాది సలీమ్ కూడా ఉన్నారు. పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్యకు వినతి పత్రం ఇచ్చి సమస్యను వివరించారు. నాడు పిఠాపురంలో యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్‌ను కలిసి సమస్యను చెప్పుకోగా ఆదుకుంటామని హామీ ఇచ్చారని.. సీఎం చంద్రబాబును కలిసి తమ గోడు చెప్పుకోవడానికి వచ్చామని తెలిపారు. వారితో పాటు వచ్చిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి వల్ల ఒక దళిత బిడ్డ ఐదేళ్లు జైలులో మగ్గడమే కాక దళిత కుటుంబం ఆర్థిక బాధలతో పస్తులు ఉండాల్సి వస్తుందన్నారు. అర్జీ తీసుకున్న వర్ల రామయ్య మాట్లాడుతూ జగన్ అరాచక పాలనలో దళితులకే ఎక్కువ అన్యాయం జరిగిందని.. నా ఎస్సీలు, నా దళితులు అంటూ నే వారినే హతమార్చి వారిని జైళ్లకు పంపించారని మండిపడ్డారు. వారికి దక్కాల్సిన ఫలాలు అందకుండా చేసి ఆర్థికంగా తీవ్ర దెబ్బతీశాడని.. అందులో భాగంగానే కోడికత్తి శ్రీను కుటుంబానికి కూడా అన్యాయం జరిగిందన్నారు. దళితులపై ప్రేమ ఉంటే ఆయన కోసం చేసిన చిన్న గాయానికే దళిత బిడ్డను ఐదేళ్లు జైల్లో మగ్గని చ్చేవాడా? అని ప్రశ్నించారు. ఆయనకు వైద్యం చేసిన డాక్టర్‌కు మాత్రం పెద్ద పదవిని కట్టబెట్టాడు. కోడికత్తి దాడి వల్లే నాడు సానుభూతి ఓట్లతో జగన్ గద్దెనెక్కాడు. వారు ఎలాంటి వారో అర్థమ య్యాక శ్రీను కుటుంబసభ్యులు న్యాయం, సాయం కోసం నేడు టీడీపీ కేంద్ర కార్యాలయం తలుపుతట్టారని పేర్కొన్నారు. చంద్రబాబు పేదల మనిషి.. ఎటువంటి తారతమ్యా లు లేకుండా పార్టీలకు అతీతంగా ఆదుకునే మానవతావాది. ఆయన దృష్టికి సమస్యను తీసుకెళ్లి సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. శనివారం ముఖ్యమంత్రిని కలిసి సమస్యను తెలియజేయాలని సూచించారు. దళిత బిడ్డలకు టీడీపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# మహిళల స్వావలంబనే చంద్రబాబు లక్ష్యం

- వారి భద్రత కోసం శక్తి బృందాల ఏర్పాటు
- పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ప్రణాళిక
- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ

మంగళగిరి(చైతన్యరథం): మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా చంద్రబాబు అనేక నిర్ణయాలు తీసుకుని వారి కాళ్లపై వారు నిలబడేలా ఆత్మస్థైర్యం కల్పించారని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ తెలిపారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారిలో మానసిక స్థైర్యాన్ని నింపి గౌరవాన్ని కల్పించారు. తొలి మహిళా స్పీకర్‌గా ప్రతిభా భారతిని నియమించిన ఘనత టీడీపీకి మాత్ర మే దక్కిందన్నారు. స్పీకర్ స్థానంలో ఎస్సీ మహిళను కూర్చో బెట్టగలగడం అందరికీ సాధ్యం కాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళాభ్యున్నతికి అనేక పథకాలు రూపొందించిందని వివరించారు.

లక్ష మంది పారిశ్రామిక వేత్తలను తయారు చేయడమే చంద్రబాబు లక్ష్యం.ఆదిశగా మహిళలను సెర్ప్, మెప్మా, ఎస్ఎంఎస్ఈ ద్వారా ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. మెప్మాలో 30 వేల మందికి, ర్యాపిడో ద్వారా పదివేల మందికి స్వయంఉపాధి కల్పించబోతు న్నారు. అలాగే కేంద్ర ప్రాయోజిత పథకాలు, టూరిజం డిపార్ట్ మెంట్‌లో నాలుగు వేల మంది ఇలా ఒక లక్ష మంది వరకు పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

### మహిళల భద్రత కోసం శక్తి బృందాలు

మహిళల భద్రత కోసం శక్తి బృందాలను చంద్రబాబు ప్రారంభించారు. చేనేత రంగాల ద్వారా మహిళలకు చేయుతనివ్వాలని తలచి ప్రతి జిల్లాకు లక్షలాది రూపాయలు కేటాయించారు. అలాగే ఉత్పత్తులు, విక్రయం సులభతరం చేశారు. ఇందుకోసం ప్రతి చేనేత మహిళ 36 చీరలు నేసేందుకు నూలును ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. స్త్రీలకు లేటెస్ట్ టెక్నాలజీ నేర్పించేలాగా 1.50 లక్షల మందికి కుట్టు మిషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. మహిళలకు రూ.645 కోట్లు రుణాల రూపేణ పంపిణీ చేశారు. 7471 మంది పట్టణ పేద మహిళలకు రూ.645 కోట్లు బ్యాంకు రుణాలు ఇప్పించారు. ఉత్పత్తుల విక్రయానికి ఫ్లిప్ కార్ట్‌తో ఒప్పందం కుదుర్చుకుని వారి ఉత్పత్తులను విక్ర యించే ఏర్పాటు చేయడం జరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు కొనేందుకు మంచి ధర కల్పించేందుకు, వ్యవసాయం చేయడానికి సేంద్రియ ఎరువులు సప్లై చేసేందుకు స్వామి నాథన్ ఫౌండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడం జరిగింది. చిన్న తరహా, హోటల్ వ్యాపారం గోటోస్ క్రెఫ్‌తో డోక్రా ఒప్పందం కుదుర్చుకుంది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 18,515 మందికి సర్వీస్ ప్రొవైడర్‌కు లబ్ధిచేకూరనుంది. వీరికి రూ.15 వేల నుంచి రూ.35 వేల వరకు నికర ఆదాయం సంపాదించుకునే అవకాశం ఉందని వివరించారు.



### ఉపాధి కోసం ఒప్పందాలు

ర్యాపిడో ద్వారా మహిళలకు నెలకు రూ.30 వేల వరకు వచ్చేలా 1000 వాహనాలు ఎలక్ట్రిక్ వాహనాలు సమకూర్చడం జరిగింది. అందులో 760 ఏమో బైక్స్, 240 ఏమో ఆటోలు ఇవ్వడం జరిగింది. ఈ ఎలక్ట్రిక్ ర్యాపిడ్ సర్వీస్ ద్వారా ప్రతి మహిళ సుమారుగా రూ.30 వేలు సంపాదించుకునే అవకాశం ఉంది. మహిళ చేత అరకు కాఫీ అవుట్‌లెట్లు ఉపయోగపడేది అరకు కాఫీకి ఇవాళ చాలా డిమాండ్ ఉంది. ప్రధాని మోదీ కూడా అర కు కాఫీని బాగా ప్రమోట్ చేశారు. ఈ అరకు కాఫీలు కేవలం స్త్రీలచే అవుట్‌లెట్లు ఏర్పా టు చేయించే పనిలో భాగంగా 100 అరకు కాఫీ అవుట్‌లెట్లను ఏర్పాటు చేశారు. దీని ద్వారా మహిళలకు ప్రత్యేక ఉపాధి లభిస్తుంది. అంగన్‌వాడీ వర్కర్స్ గ్రాట్యుటీ ద్వారా ఇవాళ 55 వేల మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు 48 వేల మందికి హెల్పర్స్‌కు ప్రయోజనం చేకూర్చేలాగా గ్రాడ్యుటీ ఏర్పాటు చేయడం జరిగింది. దీనిద్వారా 1,79,000 నుంచి 2,32,000 వరకు ఆదాయం రానుంది. అలాగే హెల్పర్లకు 1,41,000 హెల్పర్లకు లాభం చేకూరనుందని తెలిపారు. ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసేందుకు రూ.17.73 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

### ఆశావర్కర్లకు గ్రాట్యుటీ

ఆశా వర్కర్లు డిమాండ్ చేస్తున్న గ్రాట్యుటీని కూడా సీఎం అమలు చేశారు. పదవీ విరమణ పొందిన మరణించిన ఆశా వర్కర్లకు 2024 నుంచి గ్రాట్యుటీ అమలు చేయ డం జరుగుందని చెప్పారు. గ్రాట్యుటీకి సుమారు రూ.1.90 కోట్లు ఇవ్వడం జరిగింది. విశ్వకర్మ పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి తెచ్చేందుకు 1000 మంది మహిళలకు లక్ష వరకు రుణ సహాయం చేయడం జరుగుతుందని వివరించారు. ఎమ్మెల్సీ కోటాలో ఎస్సీకి చెందిన కావలి గ్రీష్మకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు. స్త్రీలకు ప్రాధాన్యం ఇస్తూ మహిళల స్వావలంబనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అంగన్‌వాడీలను ప్రవేశపెట్టింది కూడా చంద్రబాబే. మహిళల కు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు, పథకాలను వినియోగించుకుని వారి కాళ్ల మీద వారు నిలబడి ఆర్థికంగా పైకి ఎదగాలని ఆకాంక్షించారు.

---

## ఎమ్మెల్సీల ఎంపికలో సామాజిక న్యాయం

- సీఎం చంద్రబాబు నిర్ణయం అభినందనీయం
- పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు
- మాజీ మంత్రి కె.ఎస్.జవహర్



అమరావతి(చైతన్యరథం): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల భర్తీలో సామాజిక న్యాయం పాటించారని, సీఎం చంద్రబాబు నిర్ణయం అభినందనీయమని మాజీ మంత్రి కె.ఎస్. జవహర్ పేర్కొన్నారు. తెలుగుదేశం అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ. మాదిగలకు అండగా ఉండేందుకు ఎస్సీ వర్గీకరణ అమలు చేసింది చంద్రబాబే.. త్వరలో ఎస్సీ వర్గీక రణ కూడా జరగనుంది. మాదిగల గౌరవాన్ని, నాయకత్వాన్ని తెలుగుదేశం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఎప్పుడూ ఆకాక్షించే వ్యక్తి చంద్రబాబు. ఆయన ఏమి చేసినా ఆలోచించే నిర్ణయాలు తీసుకుంటా రని తెలిపారు. ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రకటించబడిన వారికి అభి నంద నలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన వారిని చంద్రన్న ఎప్పుడూ వదులుకోరనేందుకు ఎమ్మెల్సీ ఎంపికే నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తకు మించి పెద్ద పదవి ఏమి ఉండదు. పార్టీ బలోపేతానికి, మాదిగల అభ్యున్నతికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

---

# టీడీపీతోనే బీసీలకు ప్రాధాన్యం

- ఎమ్మెల్సీ కోటాలో సముచిత గౌరవం
- జగన్ పాలనలో సొంతవారికే పదవులు
- బీసీలను అణగదొక్కి అక్రమ కేసులు పెట్టారు
- గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి



మంగళగిరి(చైతన్యరథం): బడుగుల అభ్యున్నతే లక్ష్యంగా టీడీపీ ముందుకు సాగుతుందని గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు బీసీలకు ప్రాధాన్యం కల్పించి మరోసారి బీసీల పార్టీగా నిరూపించారన్నారు. మూడు స్థానాల్లో 2 స్థానాలు బీసీలకు, మరొకటి దళితులకు కేటాయించి సామాజిక న్యాయం పాటించారని తెలిపారు. నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ అధికారంలోకి రాక ముందు ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తరువాత పదవులన్నీ తన సొంత సామాజికవర్గానికే కేటాయించుకున్నారని మండి పడ్డారు. బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, వ్యాపారప రంగా వెనకబడి ఉన్న రోజుల్లో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి వారికి అండగా నిలిచారు. దేశంలోనే ఏపీలో స్థానిక సంస్థల 20 శాతం వాటా ఇచ్చి బీసీలకు మొట్టమొదటిసారిగా రాజ్యాధికారం కల్పించారు. ఆ వారసత్వాన్ని చంద్రబాబు కొనసాగించి 20 శాతాన్ని 34 శాతానికి పెంచారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర క్యాబినెట్‌లో బీసీ సామాజికవర్గానికి చెందిన ఎనిమిది మందికి మంత్రి పదవులు ఇచ్చిందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా ఒక బీసీ సామాజికవర్గానికి చెందిన కే.విజయానంద్‌ను చీఫ్ సెక్రటరీగా నియమించి ప్రాధాన్యం కల్పించారు. నామినేటెడ్‌లో మొట్టమొదటి పదవిని పొల్యూషన్ బోర్డు కంట్రోల్ చైర్మన్‌గా కృష్ణయ్య యాదవ్‌ను నియమించారు. జగన్‌రెడ్డి హయాంలో చీఫ్ సెక్రటరీగా జవహర్‌రెడ్డిని, డీజీపీగా కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డిని నియమించి తన సొంత సామాజిక వర్గానికి అత్యున్నత పదవులు కట్టబెట్టారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇటీవల రిటైర్ అయిన ద్వారక తిరుమలరావు బీసీ సామాజికవర్గానికి చెందిన వారేనని గర్వంగా చెప్పుకుంటున్నాం. అంతేకాదు ఇవాళ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాస్, నామినేటెడ్‌లో మొట్టమొదటి పదవిని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్‌గా బీసీ సామాజికవర్గానికి చెందిన కృష్ణయ్య, ముఖ్యమంత్రి కార్యా లయంలో ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా ముద్దాడ రవిచంద్ర, శాసనసభ స్పీకర్‌గా చింతకాయల అయ్యన్న పాత్రుడును నియమించిన ఘనత తెలుగుదేశం, కూటమిదే. కూటమి ప్రభుత్వంలో కింజరాపు ఎర్రన్నాయుడు కుమారుడు రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ పార్టీ లీడర్‌గా ఢిల్లీలో కీలకపాత్ర పోషిస్తున్నారు. బీసీ సంక్షేమానికి 2024-25కు రూ.39,007 కోట్లు, 2025-26కు రూ.47000 కోట్లు కేటాయించినట్లు గుర్తు చేశారు. జగన్‌రెడ్డి తన రోత పత్రికలో అబద్ధాలతో ప్రభుత్వంపై బురద జల్లి ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి బీసీ మెడపై కత్తి వేటు వేయడమే కాదు.. గొంతునే కోసేశారు. నామినేటెడ్ పదవులతో పాటు టీటీడీ, ఆర్టీసీ, హౌసింగ్, పొల్యూషన్, పార్టీలోని కీలక పదవులు సొంత సామాజిక వర్గానికే కేటాయించుకున్నారని గుర్తుచేశారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో 500మందిని ఊచకోత కోసేశారు. ఆస్తులు ధ్వంసం చేశారు. వేలాది మంది మీద అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల మీద అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి నేడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ధ్వజమెత్తారు. రూ.75వేల కోట్ల బీసీల నిధులు దారి మళ్లించారు..ఎస్సీ నిధులు దారి మళ్లించారు. బీసీలకు సంబం ధించిన 33 పథకాలు రద్దు చేశారు. విదేశీ విద్యను రద్దు చేశాడు. ఈయన బిడ్డలు మాత్రం లండన్‌లో చదువుకోవాలి.. ఈయన నాయకుల బిడ్డలు ఇతర దేశాల్లో చదువు కోవాలి.. బడుగు బలహీన వర్గాల బిడ్డలు మాత్రం చదవడానికి లేదు అన్నట్లు జగన్‌రెడ్డి ధోరణి ఉండేది. అన్న క్యాంటీన్లు మూసేసి పేదవాడి నోట్లో మట్టి కొట్టిన మాట వాస్తవం కాదా జగన్ మోహన్‌రెడ్డి? అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం ఇవాళ అదే అన్న క్యాంటీ న్లు తెరిపించి రూ.5లకే బ్రహ్మాండంగా కడుపు నింపి పేదవారి అండగా నిలిచింది కూటమి మాత్రమే.. జగన్‌రెడ్డి పాలనలో రోడ్లు గోతులమయం చేస్తే తమ ప్రభుత్వంలో బాగు చేయిస్తున్నాం. గడిచిన ఆరు నెలల్లోనే రూ.4500కోట్లు విడుదల చేసి పంచాయ తీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా పవన్‌కళ్యాణ్ 3000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేయించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ఇచ్చిన స్థానిక సంస్థల రిజర్వేషన్ 20 శాతాన్ని చంద్రబాబు 34 శాతం చేస్తే..జగన్‌రెడ్డి దానిని 24 శాతానికి తగ్గించేశారు. దీని కారణంగా బీసీల రిజర్వేషన్ 16800 మంది పదవులను కోల్పోయారు. కూటమి ప్రభుత్వంపై బురద జల్లేలా అబద్ధాలు చెబితే ప్రజలు నమ్మే స్థితిలో లేరని హితవుపలికారు.

# దెయ్యం పట్టిందంటూ భర్తను చంపారు

- నిందితులను అరెస్ట్ చేయాలని భార్య ఫిర్యాదు
- ఉపాధి కోసం కువైట్‌కు వెళితే కబ్జా చేశారు
- భూమిని విడిపించాలంటూ బాధితురాలి గోడు
- ప్రజావినతుల్లో సమస్యలపై వినతిపత్రాలు
- అర్జీలు స్వీకరించిన కొనకళ్ల, కుడిపూడి సత్తిబాబు






మంగళగిరి(చైతన్యరథం): తాను ప్రేమించి పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక తన భర్తకు దెయ్యం పట్టిందని పాస్టర్ కల్వపల్లి మణికుమార్ అనే వ్యక్తి వద్దకు తీసుకెళ్లి తీవ్రంగా కొట్టించి తన భర్తను చంపారని ఏలూరు జిల్లా లింగాయపాలెం మండలానికి చెందిన పి.ప్రశాంతి ఆవేదన వ్యక్తం చేసింది. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌లో గోడు వెళ్లబోసుకుంది. తనకు ఏవో మందులు కలిపిన నీళ్లు తాగించి గర్భం పోయేలా చేశారని తెలిపింది. తన భర్త చనిపోవడానికి, తన ఈ దుస్థితికి కారకులైన గురజాల సుబ్బారావు, గురజాల మల్లేశ్వరి, గురజాల గంగా, పిట్టా అనూషలపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, టీడీపీ సీనియర్ నాయకులు పిల్లి సత్తిబాబు అర్జీలు స్వీకరించారు.

– తమ వద్ద డబ్బులు తీసుకోవడమే కాకుండా తన భర్తను చంపేందుకు పోతుల పెద్దిరాజు, అతని కుమారుడు షాలేం ప్రయత్నిస్తున్నారని పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం గుమ్మలూరు గ్రామానికి చెందిన యండమూరి మంగవాపోయింది. వారి నుంచి తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని.. పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసింది.

– తాను ఉపాధి కోసం కువైట్‌కు వెళ్లగా తమకు వారసత్వంగా వచ్చిన భూమిని కామిని రామకృష్ణ అనే వ్యక్తి ఆక్రమించుకుని అందులోని మామిడిచెట్లను అన్యాయంగా నరికించాడని అన్నమయ్యజిల్లా సుండుపల్లి మండలానికి చెందిన కామిని అంజమ్మ ఆవేదన వ్యక్తంచేసింది. అతనిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది.

– సాగులో ఉన్న భూముల్లోకి వైసీపీ నేతలు దౌర్జన్యంగా వచ్చి దాడులకు దిగుతున్నారని కర్నూలుజిల్లా వెల్దుర్తి మండలం చెర్లకొత్తూరు గ్రామానికి చెందిన ఆర్.వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశాడు. తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చాడు.

# దమ్ముంటే జగన్ ఇంటి ముందు పోరుబాట చేయాలి

- యువత పోరు పేరుతో పేటీఎమ్ బ్యాచ్ మరోసారి కుయుక్తులు
- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంది జగన్‌రెడ్డే
- రూ.4 వేల కోట్లకు పైగా బకాయిలు పెట్టింది జగన్ కాదా
- అవన్నీ మరిచి నిరసనలకు పిలుపునివ్వడం హాస్యాస్పదం
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజం



విజయవాడ (చైతన్యరథం): వైఎస్సార్ సీపీ నేతలకు దమ్ము, ధైర్యం ఉంటే తాడేపల్లిలోని జగన్‌రెడ్డి ఇంటిముందు పోరుబాట నిర్వహించాలని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు సవాల్ విసిరారు. విజయవాడ గురునానక్ రోడ్డులోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో రవినాయుడు మాట్లాడారు. ఈ నెల 12న వైఎస్సార్‌సీపీ చేపట్టే 'యువత పోరు' కార్యక్రమం పోస్టర్‌ను వైసీపీ దొంగల ముఠా అంతా కలిసి విడుదల చేశారని దుయ్యబట్టారు. ఫీజు రీయింబర్సుమెంటు, వసతి దీవెన సకాలంలో చెల్లించని జగన్.. వాటిపై నిరసనకు పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఐదేళ్లలో గుర్తుకు రాని రీయింబర్సుమెంటు, వసతి దీవెన జగన్‌కు ప్రతిపక్షంలో ఉండగా గుర్తొచ్చాయా అంటూ మండిపడ్డారు. గతంలో ఉన్న ఫీజు రీయింబర్సుమెంటును విద్యా దీవెనగా మార్చి తామేదో కొత్తగా పథకాన్ని సృష్టించినట్లు జగన్ రెడ్డి ప్రచారం చేసుకుని విద్యార్థుల గొంతుకోశాడన్నారు. గతంలో విద్యార్థుల తరుపున పూర్తి ఫీజులు నేరుగా కళాశాలల యాజమాన్యాలకే ప్రభుత్వం అందజేసేదని, కానీ జగన్ రెడ్డి మాత్రం ప్రచారార్భాటంతో విద్యా దీవెన అంటూ విద్యార్థులను, వారి తల్లితండ్రులను మోసం చేశాడన్నారు. అవి కూడా సకాలంలో వారి ఖాతాల్లో వేయకపోవడంతో విద్యార్థులను కళాశాల యాజమాన్యాలు వేధింపులకు గురిచేశాయన్నారు. కొన్నిచోట్ల హాల్ టిక్కెట్లు నిలిపివేసి, పరీక్షలు రాయనియ్యకుండా విద్యార్థులను వేధించినప్పుడు వారి ఆర్తనాదాలు జగన్‌కు వినిపించలేదా అంటూ మండిపడ్డారు. 2014-2019 టీడీపీ పాలనలో ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్సుమెంటు ఇస్తే జగన్ రెడ్డి పాలనలో కేవలం 9 లక్షల మందికి, అది కూడా విడతల వారీగా ఇచ్చి, దాదాపు 7 లక్షల మంది పేద విద్యార్థులను మోసగించాడన్నారు. విద్యాదీవెన అని గొప్పలు చెప్పి తల్లిదండ్రులతో అప్పులు చేయించి విద్యార్థులను ముప్పుతిప్పలు పెట్టి వారిని మానసిక క్షోభకు గురిచేసిన నీచుడు జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. 2021-22 విద్యాసంవత్సరానికి 4వ క్వార్టర్ నిధులు విడుదల చేయకపోవడంతో విజయవాడలోని ఓ కాలేజీ యాజమాన్యం రూ.60 వేల ఫీజు కట్టాలని ఓ విద్యార్థికి నోటీసు ఇచ్చి పరీక్షలు రాయనీయబోమని ఇబ్బంది పెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లాలోని ఓ ప్రముఖ కాలేజీకి గత ప్రభుత్వం రీయింబర్సుమెంటు నిధులను బకాయి పెట్టడంతో 2018-19లో పూర్తిచేసిన కోర్సుకు సంబంధించిన రూ.57 వేల ఫీజు బకాయిని 15 రోజుల్లో చెల్లించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాలేజీ నుంచి లీగల్ నోటీసు అందింది నిజం కాదా అన్నారు.

## జగన్‌రెడ్డే అసలైన 420

జగన్‌రెడ్డి.. ఫీజు రీయింబర్సుమెంట్‌లో రూ.2,832 కోట్లు, వసతి దీవెనలో రూ.989 కోట్లు, పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో రూ.450 కోట్లు బకాయిల కుప్పపెట్టి దిగిపోయాడన్నారు. అధికారంలో ఉండగా అందినకాడికి దోచుకుని బెంగళూరు ప్యాలస్‌లో కూర్చొని నీచరాజకీయాలు నడుపుతున్న వైసీపీ దొంగల ముఠా నాయకుడు జగన్‌రెడ్డి తాను పెట్టిన బకాయిల గురించి, దోపిడీ గురించి సమాధానం చెప్పాలని రవినాయుడు ధ్వజమెత్తారు. రూ.4,271 కోట్ల బకాయిలు పెట్టిన జగన్ రెడ్డే అసలైన 420 అంటూ విమర్శలు గుప్పించారు.అవినీతికి కేరాఫ్ అడ్రస్సుగా మారిన జగన్ నీతి మాటలు చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఫిబ్రవరి నెలలో ఫీజు పోరు విఫలమవడంతో మళ్లీ ఇప్పుడు యువత పోరు అంటూ డ్రామాలు మొదలు పెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్ల ఫీజు రీయింబర్సుమెంట్ బకాయిలు విడుదల చేసిందని, వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన 10లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుందని రవినాయుడు వెల్లడించారు. విద్యార్థులను ఫీజుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని కాలేజీలకు ఆదేశాలిచ్చామని, 2024 జనవరిలో విడుదల చేయాల్సిన ఫీజు రీయింబర్సుమెంటు బకాయిలను జగన్ ఇవ్వకుండా ఎగ్గొడితే విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఆ బకాయిలను విడుదల చేస్తూ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నారన్నారు. వైసీపీ నేతలకు ఏమాత్రం దమ్ము, ధైర్యం ఉన్నా బకాయిలు ఎందుకు పెట్టావని జగన్‌రెడ్డిని ప్రశ్నించాలని, జగన్‌రెడ్డి ఇంటిముందు ధర్నాకు దిగాలని పిలుపునిచ్చారు. అంతేకాని కూటమి ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నాలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జీవో 77, జీవో 117 రద్దుకు, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాత ఫీజు రీయింబర్సుమెంటు విధానం అమలుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతిపక్షం కుయుక్తులను విద్యార్థులు, యువత కూడా గమనించాలని, స్వార్థ రాజకీయాలకు బలికావొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు షేక్ నాగూర్, ఏలూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రెడ్డి చందు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షుడు రాళ్లపిల్లి మాధవ, పోలవరం నియోజకవర్గం తెలుగుయువత నాయకులు గన్నిన సురేంద్రనాథ్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్‌ను మళ్లీ తెస్తాం

- గత ప్రభుత్వం ఆక్రమణలతోనే దానిని కోల్పోయాం
- సీఆర్‌జెడ్ విషయంలో సడలింపులు అవసరం
- అసెంబ్లీలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



అమరావతి(చైతన్యరథం): స్పీకర్ అయ్యనపాత్రుడు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు చెప్పినట్లుగా కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జెడ్) అనేది పర్యాటక అభివృద్ధికి ప్రతిబంధకంగా ఉందని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సడలింపు తీసుకు రావాల్సిన అవసరం ఉందని అసెంబ్లీలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. రుషికొండ బీచ్ విషయంలో గత ప్రభుత్వ తాలూకు ఆక్రమణల కారణంగా బ్లూఫ్లాగ్‌ను తాత్కాలికంగా కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. ఆక్రమణలు తొలగించడం, పరిశుభ్రత పాటించడం, ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్‌ను పెంపొందించడం వంటి అంశాలపై మేం దృష్టి సారించి నట్లు చెబీప్పారు. ఏపీలోని ప్రముఖమైన పర్యాటక ప్రాంతాలు వైజాగ్ సమీపంలో ఉన్నాయని వాటిని అభివృద్ధి చేస్తే అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా వెలుగొందే అవకాశం ఉందని చెప్పారు. ఇప్పటికే బ్లూఫ్లాగ్ విషయంలో ఒకసారి ఆడిట్ జరిగింది. సంబంధిత బ్లూఫ్లాగ్ వారు సంతృప్తి చెందారు. 18వ తేదీన మరో ఆడిట్ ఉంది. ఆ ఆడిట్ జరిగిన తర్వాత కచ్చితంగా మళ్లీ బ్లూఫ్లాగ్ జెండాను ఎగరవేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

### టూరిజం అభివృద్ధికి కేబినెట్ సబ్ కమిటీ

టూరిజం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. పంచాయతీరాజ్, అటవీ మంత్రి పవన్‌కళ్యాణ్, దేవాదాయ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, పర్యాటక మంత్రిగా తాను అందులో సభ్యులుగా ఉన్నామని వివరించారు. జలవనరుల మంత్రిని చేర్చమని అడిగాం. అన్ని శాఖలు చేయాల్సిన పనులు ఈ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ మంత్రి, రోడ్లు భవనాల మంత్రులు సమాధానమివ్వాల్సిన ప్రశ్నలను ఎమ్మెల్యేలు లేవనెత్తారు. పెట్టుబడుల కోసం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్‌ను ప్రభుత్వం ప్రమోట్ చేస్తుందని తెలిపారు. నెల్లూరు జిల్లా కోడూరులో వేళాంగిణిమాత పరిసర ప్రాంతాల అభివృద్ధికి సీనియర్ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రతిపాదించారు. కోడూరు బీచ్ ప్రాంతానికి ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. కోడూరు బీచ్‌ను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

### సముద్ర ఆధారిత పర్యాటకంపై కందుల వివరణ

తీరప్రాంతంలో సముద్ర ఆధారిత పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ప్రధానంగా సముద్ర ఆధారిత పర్యాటకం అభివృద్ధి కి ప్రభుత్వం సవివరమైన బృహత్తర ప్రణాళికను రూపొందిస్తుందని చెప్పారు. బీచ్‌లు, క్రూజింగ్ బోటింగ్, ఫిషింగ్, సర్ఫింగ్, పాడిల్ బోర్డింగ్, వాటర్ అడ్వెంచర్ స్పోర్ట్స్ అభివృద్ధి ఇందులో ఉంటుంది. టూరిజం సెక్టార్‌కు పరిశ్రమ హోదా ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుంది. దాని ప్రకారం రాష్ట్రంలో 7 యాంకర్ హబ్స్, 25 థీమాటిక్ సర్క్యూట్‌లను గుర్తించాం. అందులో బీచ్ సర్క్యూట్‌లు 5. అవి విశాఖ పట్టణం, శ్రీకాకుళం, కాకినాడ, నెల్లూరు, మచిలీపట్నం. ఈ 5 ప్రాంతాలను తీర ప్రాంత పర్యాటక అభివృద్ధి కింద తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాం. రివర్ క్రూయిజ్ సర్క్యూట్ కింద నాలుగు ప్రాంతాలను ఎంపిక చేశాం. గోదావరి, కృష్ణా, కోనసీమ, బ్యాక్ వాటర్. ఈ రకంగా సముద్ర తీర, నదీ తీర ప్రాంతం వీటన్నింటిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నాం. జర్మనీ పర్యటనలో యూరోపియన్‌లు బీచ్ టూరి జం, వెల్‌నెస్ టూరిజంను ఇష్టపడుతున్నారని గుర్తించాను. సంబంధిత పర్యాటకంలో పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం ఉంది. రాష్ట్రంలో 974 కి.మీల సుదీర్ఘ సముద్ర తీరం ఉందని, సంబంధిత ప్రాంతాన్ని తాము పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని వెల్ల డించాను. వెల్ నెస్ టూరిజం డెవలప్ మెంట్‌ను కూడా తాము అభివృద్ధి చేస్తామని చెప్పాను. ఈ విషయంలో పెట్టుబడులకు ముందుకు వస్తే ప్రభుత్వం తరపున ముఖ్య మంత్రి చంద్రబాబు సంపూర్ణ సహకారం అందిస్తారని చెప్పాను. రాబోయే రోజుల్లో నాలుగు సీ సర్క్యూట్‌లు అభివృద్ధి చేస్తాం. ఆ పక్కనే యోగా, ఆయుర్వేద తదితర వెల్ నెస్ సెంటర్లు, టూరిజం అభివృద్ధి చేస్తాం. బీచ్ రిసార్ట్స్‌తో పాటు బీచ్ వాలీబాల్ తదితర బీచ్ స్పోర్ట్స్ ఏర్పాటు చేస్తాం. పరిశుభ్రతకు పెద్దపీట వేసేందుకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

### బుద్ధిస్ట్ సర్క్యూట్‌ల అంశంపై వివరణ

బుద్ధిస్ట్ సర్క్యూట్‌ల అంశంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటనతో ఇటీవల కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసినప్పుడు ఒక సర్క్యూట్ ను రాష్ట్రానికి కేటాయించాలని కోరాం. ఈ క్రమంలో బుద్ధిస్ట్ సర్క్యూట్‌లను రెండు రకా లుగా వర్గీకరించామని చెప్పారు. బుద్ధుడు జన్మించి పరమపదించిన వరకు బుద్ధుడు తిరిగిన ప్రదేశాలను ఒక సర్క్యూట్‌గా చేస్తారు. బౌద్ధ మతం వ్యాప్తి చెందిన ప్రదేశాలను రెండో సర్క్యూట్‌గా చేస్తారు. ఏపీకి కేటాయించిన బుద్ధిస్ట్ సర్క్యూట్ రెండో కేటగిరికి చెందింది. బౌద్ధమతం వ్యాప్తి చెందిన ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. విశాఖపట్టణం సమీపంలోని తొట్లకొండ, బావికొండ, అమరావతిలోని బౌద్ధారామాలు వీటన్నింటిని కలిపి బుద్ధిస్ట్ సర్క్యూట్‌గా చేయాలని కోరాం. గుడివాడ దగ్గర బుద్ధిస్ట్ ఆనవాళ్లు కనిపించాయి. ఆయా ప్రాంతాలను కూడా కలిపి సర్క్యూట్‌గా చేసేందుకు రూపకల్పన చేస్తు న్నాం కేంద్ర ప్రభుత్వం వీటికి ఇతోధికంగా సాయం అందిస్తున్న నమ్మకం ఉంది. బుద్ధిస్ట్ సర్క్యూట్ కేటాయిస్తామని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ చెప్పారు. రాబోయే రోజుల్లో ఏపీలో బుద్ధిజంకు సంబంధించిన ప్రాముఖ్యతను నిలబెట్టే విధంగా కూటమి ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పనిచేస్తుందని తెలిపారు.

# కూటమి పాలనలో అంగన్‌వాడీలకు న్యాయం

- గత ప్రభుత్వంలో జగన్ మోసగించారు
- ట్రాక్టర్లతో తొక్కించి వేధించారు
- యాప్‌ల పేరుతో నాడు పనిభారం మోపారు
- కూటమి ప్రభుత్వంలో వారికి ప్రతి నెలా జీతం
- జీతం రూ.10500లకు పెంచింది చంద్రబాబే
- గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కట్ చేశారు
- అంగన్వాడీలకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- వైసీపీ విషప్రచారాన్ని నమ్మి మోసపోవద్దు
- టీడీపీ అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార అధ్యక్షురాలు సునీత



మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ విషప్రచారంలో పడి అంగన్‌వాడీలు మోసపో వద్దని టీడీపీ అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత హెచ్చరించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ఐదేళ్ల అరాచక పాలనలో అంగన్‌వాడీలు ఏ విధం గా ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసునన్నారు. నాడు న్యాయబద్ధమైన కోర్కెలను నెరవేర్చ మంటే వైసీపీ నేతలు పోలీసుల బూటు కాలితో తన్నించిన విషయం ఎవరూ మరువరని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలు ఈ ప్రభుత్వంలో రోడ్లు ఎక్కాల్సి న అవసరం లేదని..వారి సంక్షేమానిక చంద్రబాబు కట్టుబడి ఉన్నారని తెలిపారు. 2014 -2019లో రాష్ట్రం ఎన్నో సమస్యలతో ఉన్నా రూ.4,200 ఉన్న జీతాన్ని రూ. 10,500లకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. అంగన్‌వాడీల సంక్షేమానికి, అభివృ ద్ధికి కృషి చేసింది చంద్రబాబేనన్నారు. ఆయనకు మహిళాభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు అంగన్‌వాడీల సంక్షేమానికి గ్రాడ్యుటీ అమలు, వయో పరిమితి 60 నుంచి 62 ఏళ్లకు పెంపు, జీవో నెంబర్ 7 ద్వారా మట్టి ఖర్చులకు రూ.15 వేలు ఇవ్వడంతో పాటు అంగన్వాడీల న్యాయబద్ధ మైన కోర్కెలు అన్నీ నెరవేరుస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి వారి సంక్షేమ పథకాలను రద్దు చేసి అన్యాయం చేసిందన్నారు. నాడు నేడు పేరుతో దోచుకున్నారే తప్ప నాడు అంగన్‌వాడీల్లో మౌలిక వసతులను జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. నేడు ప్రతి అంగన్వాడీ సెంటర్‌లో మౌలికవసతులు కల్పించి నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు నిధు లు కేటాయించడం జరిగిందని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్నప్పుడు దాదాపు 18 వేల అంగన్‌వాడీ కేంద్రాలను చంద్రబాబు నిర్మించారు. కానీ జగన్‌రెడ్డి నాడు ఎన్నికల హామీల్లో 17 వేలకు పైగా అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పి ఒక్క దానిని కూడా నిర్మించలేదన్నారు. చంద్రబాబు పాలనలో 50 వేల అంగన్‌వాడీ కేంద్రాలు ఉంటే దాదాపు 40 లక్షల మంది లబ్ధిపొందినట్లు చెప్పారు.

### జగన్ పాలనలో పనిభారం

జగన్ పాలనలో బకాయిలు ఇవ్వలేదు, గ్యాస్ బిల్లులు ఇవ్వలేదు, టీఏ, డీఏలు ఇవ్వలేదు. అంతే కాకుండా రక రకాల యాప్‌లు తీసుకువచ్చి అంగన్‌వాడీలపై పని భారం మోపారు. నేడు ఆ పరిస్థితి లేదు.. ప్రతి నెలా జీతాలు పడుతున్నాయి. పని భారం తగ్గింది. కూటమి పాలనలో రోడ్ల మీదకు వచ్చే అవసరం లేదు. తప్పకుండా ఏదైతే చెప్పారో అది ఒక్కొక్కటి అమలు చేస్తారు. సాక్షిలో అంగన్‌వాడీలు పోరుబాట పట్టారని పిచ్చి రాతలు రాస్తున్నారు. గత ప్రభుత్వంలోనే అంగన్‌వాడీలు పోరుబాట పట్టారు. నాటి మంత్రికి అంగన్‌వాడీలు ఏ శాఖలో ఉంటారో కూడా తెలియని దుస్థి తి. నేడు అంగన్‌వాడీ అక్క చెల్లెమ్మలపై వైసీపీ నేతలు ప్రేమను ఒలకబోయడం దురదృష్టకరం. వైసీపీ పాలనలో అంగన్‌వాడీ మహిళలకు రక్షణే లేదు. ఒంగోలులో ట్రాక్టర్‌తో తొక్కి చంపారు. పామర్రులో వైసీపీ నేతలు అంగన్‌వాడీని వేధిస్తే.. ఆ మహిళ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. కూటమి పాలనలో అంగన్‌వాడీల భద్రతకు ఎటువంటి ఇబ్బంది లేదు. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు. త్వర లోనే ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## దళితుల సర్వోతోముఖాభివృద్ధికి
# కూటమి ప్రభుత్వం కృషి



**- గత వైసీపీ పాలనలో దళితులపై అంతులేని దమనకాండ**
**- సబ్‌ప్లాన్ నిధులు సైతం దారి మళ్లించిన ఘనుడు జగన్ రెడ్డి**
**- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**

అమరావతి (చైతన్యరథం): దళితుల సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ....ఎస్సీలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎస్సీల విద్యా, వైద్యం, ఆరోగ్యం, సామాజిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. వైసీపీ హయాంలో దళితులపై దాడులు, హత్యలు దౌర్జన్యాలు పెరిగిపోయాయి. గత 5 ఏళ్ళలో దళితులపై 225 హత్యలు, 56 వేలకు పైగా దాడులు జరిగాయి. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు సైతం దారి మళ్లించిన ఘనుడు జగన్ రెడ్డి. వైసీపీ ప్రభుత్వం నిర్వాకం వల్ల పీఎంఏజెఏవై కింద రావలసిన వందల కోట్ల నిధులను రాష్ట్రం నష్టపోయింది. 27 దళిత సంక్షేమ పథకాల సైతం జగన్ రద్దు చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం పునరుద్ధరించే ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. లిడ్ క్యాప్‌ని అభివృద్ధి చేసి చర్మకారుల్ని ప్రోత్సహిస్తాం. గత ఐదేళ్లు ఎస్సీ కార్పొరేషన్ ని జగన్ నిర్వీర్యం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి రుణాలు ఇస్తాం. ఏపీ SWREIS ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం నాణ్యమైన విద్యనందిస్తోంది. ఇందులో భాగంగా నీట్ కోచింగ్ సెంటర్‌లో పోటీ పరీక్షల కోసం జాతీయ స్థాయి శిక్షణ ఇస్తున్నాం. ప్రస్తుతం విజయవాడ సమీపంలోని ఈడుపుగల్లులో ఉన్న ఐఐటీ శిక్షణ కేంద్రం అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భవనాల్లో నిర్వహించాలన్న ఉద్దేశంతో ఎన్టీఆర్ జిల్లా కుంటముక్కలలోని డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలోకి ఈ శిక్షణ కేంద్రాన్ని మార్చాలని నిర్ణయించాం. కుంటముక్కల గురుకులంలో ఐఐటి శిక్షణా కేంద్రానికి కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే అక్కడికి మార్చుతున్నాం. అక్కడ భవనాలన్నీ ఆధునికరించి విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాం. దీనిపై సాక్షి పత్రికలో తప్పుడు రాతలు సరికాదు. ప్రస్తుతం ఏపీలో ఉన్న మూడు ఐఐటీ శిక్షణ కేంద్రాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 10కి పెంచుతున్నామని మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.

## జూన్‌కు పోలవరం
# ఎడమ కాలువ పనులు పూర్తి

**- మంత్రి నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): పోలవరం ఎడమ కాల్వ పనులు ఈ ఏడాది జూన్ నెల నాటికి పూర్తి చేసి ఉత్తరాంధ్రకు సాగునీరు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2026 జూన్ నాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మట్లాడారు. శ్రీశైలం జలాశయం నుంచి ఏడు వందల కిలోమీటర్ల మేర నీరు తీసుకెళ్లి రాయలసీమను సస్యశ్యామలం చేసే హంద్రీనీవా ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామన్నారు. పాలకొల్లు నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో 99 పనుల కోసం రూ. 37.63 కోట్లు కేటాయించినట్లు మంత్రి నిమ్మల ప్రకటించారు. పాలకొల్లు పట్టణంలో పది వార్డుల ఏరియాను ముంచెత్తుతున్న దమయ్యపర్తి కోడు ప్రక్షాళనకు రూ. 14 కోట్లు మంజూరు చేశామన్నారు. రూ. 8 కోట్ల వ్యయంతో యలమంచిలి మండలంలో గోదావరి ఏటిగట్టు పటిష్టతకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వివిధ మురుగు కాలువల ప్రక్షాళనకు రూ. 16 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. కాజ, మాదవయ్యపాలెం స్లూయిస్ మరమ్మతులకు రూ.9 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. చింతలపూడి ప్రాజెక్టు పనులు కూడా త్వరలో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.



## బడుగువర్గాలకు పదవుల కేటాయింపులో
# అందరికీ ఆదర్శంగా సీఎం చంద్రబాబు

**- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికే నిదర్శనం**
**- బీద రవిచంద్రకు మంత్రి సుభాష్ అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారైన బీద రవిచంద్రకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందనలు తెలియజేశారు. ఎస్సీ, బీసీలకు పదవులు కేటాయించడంలో, ప్రాధాన్యత ఇవ్వడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ఆదర్శంగానే ఉంటారని మంత్రి సుభాష్ అన్నారు. టీడీపీ అంటేనే బీసీ పక్షపాతి అని, ప్రాంతాలు, సామాజిక వర్గాలకు సమ న్యాయం చేస్తూ టీడీపీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు బీసీల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఎమ్మెల్సీలుగా ఎంపిక అయిన కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, బీటీ నాయుడులకు కూడా మంత్రి సుభాష్ అభినందనలు తెలియజేశారు.

## ఉపమాక వేంకటేశ్వరుని సన్నిధిలో..
# భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

**- హోం మంత్రి అనిత**



అనకాపల్లి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లాలో ప్రఖ్యాత ఉపమాక వేంకటేశ్వరుని ఆలయానికి వచ్చే భక్తులకు గత జగన్ ప్రభుత్వంలో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. భక్తుల భద్రతకు వైసీపీ ప్రభుత్వంలో కనీస చర్యలు తీసుకోలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉపమాక శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కల్యాణోత్సవం జరిగింది. శ్రీవారి వార్షిక కల్యాణోత్సవం సందర్భంగా ఉపమాక వెంకన్నకు హోం మంత్రి అనిత పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదలతో నాయకులు, దేవస్థానం అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అంతరాలయంలో మంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి వేద పండితులు ఆశీర్వచనం, స్వామివారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. హోం మంత్రి ఆర్థిక సహాయంతో ఉపమాక ఆలయం వద్ద మజ్జిగ, క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. ఉపమాక వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకుంటున్నారని అన్నారు. ఇప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశామని అన్నారు. వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రార్థించానని అన్నారు. తిరుమల తిరుపతి స్వామి వారి ప్రసాదం కూడా ఉపమాకలో అందుబాటులో ఉందని తెలిపారు. భక్తులకు మజ్జిగ, భోజనం సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు.

# అర్హత కలిగిన క్రీడాకారులందరికీ లబ్ధి

**- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు**

విజయవాడ (చైతన్యరథం): అర్హత కలిగిన ప్రతీ క్రీడాకారుడికి లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ఏ ఒక్క క్రీడాకారుడికి అన్యాయం జరగకూడదనేదే సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ (శాప్) అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. రాజమహేంద్రవరానికి చెందిన ఇంటర్‌నేషనల్ మౌంటెయినర్, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ ఆచంట ఉమేష్, ఇంటర్‌నేషనల్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి యండమూరి వైష్ణవి సూర్య.. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌తో కలిసివచ్చి విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవినాయుడుని సోమవారం కలిశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయంగా ఆయా క్రీడల్లో వారు సాధించిన విజయాలను శాప్ ఛైర్మన్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉమేష్ అనే క్రీడాకారుడి పట్ల కక్షపూరితంగా వ్యవహరించి అణచివేతకు గురి చేసిందన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్‌ను ఎక్కేందుకు అర్హత ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఉమేష్‌ను నిరాకరించిందన్నారు. ప్రోత్సాహకాలను సైతం అందించకుండా నిరుత్సాహపరిచిందన్నారు. శాప్ తరుపున క్రీడాకారుడికి ప్రోత్సాహకం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను శాప్ ఛైర్మన్ ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు. క్రీడాకారులకు శాప్ నుంచి సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.



# ఆదాయం పెంపునకు కృషి చేద్దాం

**- మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్‌తో వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ సమీక్ష**



విజయవాడ (చైతన్యరథం): వక్ఫ్‌బోర్డ్ ఆదాయాన్ని పెంచి మైనారిటీల అభ్యున్నతికి కృషి చేయాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ అన్నారు. విజయవాడ బందర్ రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ కార్యాలయంలో మైనారిటీ వెల్ఫేర్ కమిషనర్ శ్రీధర్‌తో సోమవారం వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ సమీక్షించారు. ఈ సందర్భంగా వారు భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు వక్ఫ్ బోర్డ్‌కు ఏ విధంగా ఉపయోగపడుతాయనే విషయం పై అధ్యయనం చేశారు. వక్ఫ్ ఆస్తులను ఏ విధంగా అభివృద్ధి పరచగలం అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిధులను, వక్ఫ్ ఆస్తులను ఉపయోగించి క్రీడ, వ్యాపార, పారిశ్రామిక, వ్యవసాయ, స్కిల్ డెవలప్మెంట్ రంగాల్లో వక్ఫ్ బోర్డ్‌ను అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ఆదాయాన్ని పెంచి, వచ్చిన ఆదాయాన్ని మైనారిటీల అభ్యున్నతికి ఉపయోగించాలని, తద్వారా మైనార్టీల ఆర్థిక స్థితిని మెరుగుపరచాలన్నారు. దీనికి సంబంధించిన ప్రణాళికను త్వరితగతిన రూపొందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వక్ఫ్ బోర్డ్ సీఈఓ మొహమ్మద్ అలీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

## మహిళా ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం అడుగులు : కిడారి శ్రావణ్



అరకు (చైతన్యరథం): మహిళలు ఆర్థిక స్వావలంబ సాధించే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ వ్యాఖ్యానించారు. సోమవారం అల్లూరి సీతారామరాజు కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మహిళలని ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు... వారి కాళ్లపై వారు నిలబడేలా డ్వాక్రా సంఘాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసి వారిలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించారు. మహిళలకు అత్యధిక గౌరవం ఇచ్చే పార్టీ తెలుగుదేశం అని... తొలి తెలుగు మహిళా స్పీకర్ అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల కోసం అనేక పథకాలను రూపొందించింది. మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని అనేక పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించిందన్నారు. లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ రంగాలలో మహిళల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. మెప్మాలో 30 వేల మంది, ర్యాపిడ్‌లో 10 వేల మంది మహిళలు, స్వయం ఉపాధి పథకాల్లో 4 వేలు, కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 4 వేలు, టూరిజం సంబంధిత రంగాల్లో 4 వేలు, తృప్తి హెూటళ్లలో 4 వేలు, స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లలో 2 వేల మంది, టిడ్కో లైవ్లీహుడ్ సెంటర్‌లో మరో 2 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని శ్రావణ్‌కుమార్ తెలిపారు. వ్యవసాయ ఆధారిత, తయారీ యూనిట్లు, సేవా రంగం, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసిందని, 2025–26 సంవత్సరానికి ఎంఎస్ఎంఈ రంగంలో 10వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు కార్యాచరణను ప్రభుత్వం విడుదల చేసిందని కిడారి శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## బెట్టింగ్ ముఠాపై పోలీసుల దాడి... 20 మందిపై కేసులు నమోదు



రాజానగరం (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం చక్రద్వారాభంధం గ్రామ పంచాయతీ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ ముఠాపై పోలీసులు పక్కా సమాచారంతో దాడి చేశారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్ మ్యాచ్ ఇండియా, న్యూజిలాండ్ మధ్య ఆదివారం రాత్రి హెూరాహెూరీగా జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్లో టీమిండియా ఘన విజయం సాధించి, ఛాంపియన్‌గా నిలిచింది. ఒక వైపు అంతా మ్యాచ్‌ను ఎంజాయ్ చేస్తుంటే మరోవైపు ఓ బెట్టింగ్ ముఠా ఈ మ్యాచ్‌ను క్యాష్ చేసుకునే పనిలో పడింది. ఈ మ్యాచ్ పై భారీ అంచనాలు ఉండడంతో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చి పోయారు. ఏకంగా లక్షల్లో బెట్టింగ్ నడిపించారు. రాజానగరం పోలీ స్ స్టేషన్ పరిధిలోని బ్రిడ్జ్ కౌంట్‌లో ఉన్న ఓ విల్లాలో భారీగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించారు. పోలీసులు దాడి చేసి 20 మంది బెట్టింగ్ రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వీరంతా కర్ణాటక రాయ్‌చూర్ ప్రాంతానికి చెందిన వారిగా సమాచారం. భారీస్థాయిలో ఆన్లైన్‌లో బెట్టింగ్ నడిపిస్తున్నట్లు గుర్తించారు. కంప్యూటర్లు, ల్యాప్ ట్యాప్, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితులను స్టేషన్‌కు తరలించారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి, బెట్టింగులను నడుపుతున్న వ్యక్తుల వెనుక ఎవరు ఉన్నారు? ఎంత నగదు సీజ్ చేశారానేది మీడియాకి వివరాలు వెల్లడిస్తామని రాజానగరం పోలీసులు తెలిపారు. అయితే మరో రెండు వారాల్లో ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో బెట్టింగ్ మాఫియా మరింత చెలరేగే అవకాశం ఉంది.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్‌లు అందజేత



గుమ్మలక్ష్మీ పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించారు. జియమ్మవలస మండలం కన్నపుదొరవలస గ్రామానికి చెందిన ఈగల సత్యనారా యణ అనారోగ్యానికి గురి కావడంతో ఎమ్మెల్యే చొరవతో సీఎం సహాయ నిధి నుంచి రూ.63,727 మంజూర య్యింది. ఈ చెక్కును ఆమె సత్యనారాయణ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభ భద్రత ఏర్పాట్లుపై మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష


### • జిల్లా ఎస్పీ, ఇతర అధికారులతో కలసి సభా ప్రాంగణం పరిశీలన



పిఠాపురం (చైతన్యరథం): నియోజకవర్గం చిత్రాడ వేదికగా మార్చి 14వ తేదీన జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. భద్రత ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. సోమవారం సాయంత్రం చిత్రాడ దగ్గరి సభా స్థలిని పరిశీలించారు. సభకు తరలి వచ్చే లక్షలాది కార్యకర్తలు, అభిమానులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ముఖ్యంగా ట్రాఫిక్ మళ్లింపులు, నిర్దేశిత పార్కింగ్ స్థలానికి వాహనాలు తేలికగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ చేస్తున్న ఏర్పాట్లను అధికారులకి తెలియచేశారు. అనంతరం ప్రధాన వేదిక, డీ జోన్, మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీ, మీడియా గ్యాలరీ, వీఐపీ గ్యాలరీలను పరిశీలించారు. సభా ప్రాంగణంలోనూ, హైవే వెంబడి సీసీ కెమెరాలు ఏర్పాటు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శాసనసభ్యులు పంతం నానాజీ, బొలిశెట్టి శ్రీనివాస్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ చిలకలపూడి పాపారావు, ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు మరింత ఎండలు

### • తెలుగు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసిన వాతావరణశాఖ




అమరావతి (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయి. మంగళవారం(మార్చి 11) నాడు ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కూనవరం, వరరామచంద్రాపురం.. అలాగే ఏలూరు జిల్లా వేలేర్పాడు.. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ, సీతంపేట, శ్రీకాకుళం జిల్లా బూర్జ, హీరామండలం, లక్ష్మీనర్సుపేట మండలాల్లో తీవ్ర వడగాల్పుల(8) ప్రభావం ఉండే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అలాగే రేపు రాష్ట్రంలోని 62 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 11 మండలాలు, విజయనగరంలో 16 మండలాలు, పార్వతీపురంమన్యంలో 10 మండలాలు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 10 మండలాలు, అనకాపల్లిలో 2 మండలాలు, కాకినాడ, కోనసీమలో చెరో మండలం.. తూర్పుగోదావరి జిల్లాలో 8 మండలాలు, ఏలూరులో 3 మండలాలు ఈ లిస్టులో ఉన్నాయి. ఆయా మండలాల్లో వడగాల్పులు ప్రభావం ఉండే అవకాశముందన్నారు. బుధవారం 13 మండలాల్లో తీవ్ర, 162 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సోమవారం నంద్యాల జిల్లా బండి ఆత్మకూరులో 38.3 డిగ్రీలు, అల్లూరి సీతారామరాజు ఎర్రంపేటలో 37.6 డిగ్రీలు, చిత్తూరు జిల్లా గుడిపాలలో 37.3 డిగ్రీలు, పల్నాడు జిల్లా వినుకొండలో 36.7 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. ఎండదెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలి. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలన్నారు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.

## పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తా : వర్మ




పిఠాపుర (చైతర్యరథం): ఎమ్మెల్సీ పదవిపై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన కాకినాడలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుతో తన ప్రయాణం 23 ఏళ్లుగా కొనసాగుతోందన్నారు. పదవి రానంత మాత్రాన బాధ పడనని.. తనకు న్యాయం చేయడానికి చంద్రబాబు ఎప్పుడు ప్రయత్నిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని సమీకరణాల వలన ఈసారి పదవి ఇవ్వలేకపోయి వుండొచ్చునని.. పిఠాపురం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తున్నానని.. ఈ అవకాశమే తనకు పెద్ద పదవి అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులు తనకు ఎప్పుడు వుంటాయని, ఎన్నికలప్పుడు కూటమి నిర్ణయానికి కట్టుబడి తనతో సహా తన భార్య పిల్లలు కష్టపడి పనిచేశామని వర్మ వ్యాఖ్యానించారు.

## వంతెన పనులు పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే



పార్వతీపురం (చైతన్యరథం): సువర్ణముఖి నదిపై వంతెన పనులను జూన్ నెలలోగా పూర్తి చేస్తామని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. సీతానగరంలోని సువర్ణముఖి నది వంతెన పనులను ఆయన పరిశీలించారు. సైట్ ఇంజినీర్లతో మాట్లాడి వంతెన పనుల్లో రాజీపడొద్దని సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గెడ్డలుప్పి పనులను పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే బూర్జ నుంచి చినం కలాం వెళ్లడానికి మధ్యలో సువర్ణముఖి నదిపై వంతెన ప్రతిపాదనలు పంపించామని అన్నారు. గత ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే పాత వంతెనపై మరమ్మతుల కోసం రూ.1.29 కోట్లు నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు. బలిజిపేట మండలం నారాయణపురం వంతెన పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పెంట సత్యం నాయుడు, ప్రతినిధులు రౌతు వేణుగోపాల్‌నాయుడు, తేలు శేఖర్, తెంటు వెంకట అప్పలనాయుడు, పైలా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధే చంద్రబాబు లక్ష్యం : తాతయ్యబాబు



అనకాపల్లి (చైతన్యరథం): మహిళలని ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు వారి కాళ్లపై వారు నిలబడేలా డ్వాక్రా సంఘాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసి వారిలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించారు. మహిళలకు అత్యధిక గౌరవం ఇచ్చే పార్టీ తెలుగుదేశం అని తొలి తెలుగు మహిళా స్పీకర్ అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేసిన ఘనత టీడీపీకే దక్కింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల కోసం అనేక పథకాలను రూపొందించిందని పత్రికా విలేకరులతో నిర్వహించిన సమావేశంలో తాతయ్య బాబు మాట్లాడారు. లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ రంగాలలో మహిళల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టి పెట్టింది. మహిళలు, పిల్లల భద్రత కోసం సీఎం చంద్రబాబు శక్తి బృందాలను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 50 వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇప్పించడంతో పాటు వారికి ఉచితంగా మిషన్లు పంపిణీ చేస్తామన్నారు. గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని 55,607 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 48,909 మంది హెల్పర్‌లకు ప్రయోజనం చేకూర్చేందుకు గ్రాట్యుటీని అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అంగన్‌వాడీ కార్యకర్తకు రూ.1.79 లక్షల నుండి రూ.2.32 లక్షలు ఆదాయం రానుంది. అలాగే హెల్పర్లకు రూ.1.09 లక్షల నుండి రూ. 1.41 లక్షలు రానున్నాయి. ప్రభుత్వం ఈ పథకం అమలు చేసేందుకు ఏటా 17.73 కోట్లు కేటాయించనుంది. ఆశా వర్కర్ల చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న గ్రాట్యుటీని సీఎం అమలు చేశారు. పదవీ విరమణ పొందిన, మరణించిన ఆశా వర్కర్లకు జూన్ 2024 నుండి గ్రాట్యుటీ అమలు చేయబడుతుంది. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సుమారు పీఎం విశ్వకర్మ పథకం ద్వారా రాష్ట్రంలో 1000 మంది మహిళలు రూ.లక్ష వరకు రుణాలు మంజూరు చేయనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో తొమ్మిది లక్షల స్వయం సహాయక సంఘాలు కోటి మూడు లక్షల మంది సభ్యులతో పనిచేస్తున్నాయన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకంతో ఉపాధి పొందడమే కాకుండా యూనిట్లు ఏర్పాటు చేసి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని తాతయ్య బాబు అన్నారు.

## ఆడుదాం ఆంధ్ర అవినీతిపై విచారణ కమిటీ వేయాలి

- రూ.120 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గత వైసీపీ పాలనలో ఆడుదాం ఆంధ్ర అంటూ రూ.120 కోట్ల అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర అవినీతిపై ఎంక్వైరీ కమిటీ వేస్తే అసలు దోషులు ఎవరనేది నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని అన్నారు. గత ఎన్నికల ముందు వైసీపీ అధ్యక్షుడు, అప్పటి సీఎం జగన్ ఆడుదాం ఆంధ్ర అంటూ యువత జీవితాలతో చక్కగా ఆడుకున్నారని విమర్శించారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో రూ120 కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు. అప్పటి క్రీడల మంత్రి, ఆర్.కె.రోజా, శాప్ చైర్మన్ సిద్ధార్థ రెడ్డి, తాడేపల్లి పెద్దలు కలిసి కోట్లు కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. 120 మందిని బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించారని, అసలు వారెవరు, ఎక్కడుంటారు, వారిపై వైసీపీ నేతలకు అంత ప్రేమ ఎందుకు, పారితోషికం ఎంత ఇచ్చారనేది కూడా తెల్చాలని డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ కిట్లు ఎన్ని కొన్నారు, అవి ఎక్కడ ఉన్నాయి, పేమెంటు ఎంత చేశారు? ఆ కిట్లు ఏమయ్యాయి అనేది కూడా నిగ్గు తేల్చాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ క్రీడల మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో ప్రజల సొమ్మును కొల్లగొట్టిన వారందరిని వదిలి కూడదని అందుకే ఎంక్వైరీ కమిటీ వేస్తే అన్ని తెలుతాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు.

## సీఎం సహాయనిధి నిరుపేద కుటుంబాలకు గొప్పవరం : మంత్రి నిమ్మల



పాలకొల్లు (చైతన్యరథం): అనారోగ్యాలు పాలై అత్యవసర పరిస్థితుల్లో ప్రవేట ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నను నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిది అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గంలో పురపాలక సంఘం పరిధి, మూడు మండలాలు పరిధిలో 86 మంది లబ్దిదారులకు రూ 62.33 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోటోను లబ్దిదారులకు మంత్రి నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని నిర్వీర్యం చేసారని, ఒకటో రెండో ఇచ్చి చేతులు దులుపుకుని కునేవారని అన్నారు. ఎన్డీయే ప్రజా ప్రభుత్వంలో ధరఖాస్తు చేసుకున్న వారందరికీ నూటికి నూరుశాతం లబ్దిదారులకు చెక్కులను అందజేసి ఆదుకుంటున్నామన్నారు. నిరుపేదల అభివృద్ధే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని తెలిపారు. ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సియం సహాయనిధి ఆపద్భందువుగా ఆదుకుంటుందని ఆయన తెలిపారు. నియోజకవర్గం నలుమూలలు నుండి వస్తున్న ధరఖాస్తులను అన్ని పరిశీలన చేసి ముఖ్యమంత్రి కార్యాలయంకు స్వయంగా తీసుకువెళ్ళి నిరుపేదలు భాధలు, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరైన చెక్కులను మీకు అందజేస్తున్నామని అన్నారు. పాలకొల్లులో వందపడకల ప్రభుత్వ హాస్పిటల్‌కు రూ.12.60కోట్లు నిధులు మంజూరు చేస్తే రెండు సంవత్సరాలలో పూర్తి అయ్యేది, ఐదు సంవత్సరాలైనా పూర్తి కాకపోవటం గత ప్రభుత్వ పాలకుల పాలనకు సాక్ష్యం అన్నారు. మిగిలిన పనులు పూర్తి చేసి హాస్పిటల్‌ను ప్రారంభించి ప్రజలకు వాడుకులోకి తెస్తామన్నారు. డయాలసిస్ సెంటరు ఈ వారంలో పూర్తిచేసి పట్టణ, పరిసర మండలాల ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులు అన్నిటి దశలవారీగా పూర్తి చేసి పూర్తిచేసి, ప్రజలకు మేలు చేసే విధంగా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## కేంద్ర ప్రభుత్వం దృష్టికి కొల్లేరు సమస్య

- లోక్‌సభ స్పీకర్‌కు నివేదిక సమర్పించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్



ఏలూరు (చైతన్యరథం): కొల్లేరు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు సోమవారం జరిగిన పార్లమెంటు సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు నివేదిక సమర్పించారు. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది ప్రజల జీవితాలు, జీవనోపాధి ఆధారపడి ఉందని, రెండు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉందని, దాదాపు 4 నుండి 5 లక్షల మంది ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారని ఎంపీ మహేష్ కుమార్ తన నివేదికలో పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు ఆక్వాకల్చర్‌పై ఆధారపడి ఉన్నారని, తరచూగా ఈ ప్రాంతంలో తలెత్తే ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు మునిగిపోయి, ప్రజల ఆర్థికంగా నష్టాలు చవిచూశారని స్పీకర్ కు ఎంపీ మహేష్ కుమార్ వివరించారు. 1975లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేపల తొట్టెల ఏర్పాటు ద్వారా 144 మత్స్యకారుల సొసైటీల స్థాపనకు అనుమతి ఇచ్చి, స్థానిక ప్రజలను ఆక్వాకల్చర్ వైపు మళ్లేలా చేసి జీవనోపాధి అభివృద్ధికి కేంద్రంగా కొల్లేరును నిలబెట్టిందని ఎంపీ నివేదికలో స్పష్టం చేశారు. 1999 సంవత్సరంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాంతంలోని సుమారు 77,000 ఎకరాలను వన్యప్రాణుల అభయారణ్యంగా ప్రకటించడంతో ఇక్కడి ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిందని ఎంపీ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. వన్యప్రాణుల అభయారణ్యంగా గుర్తించబడిన ప్రాంతంలో పాఠశాలలు, కళాశాలలు, శ్మశాన వాటికలు, రహదారి విస్తరణలు, దేవాలయాలు మరియు తాగునీటి వనరులతో సహా అవసరమైన కమ్యూనిటీ మౌలిక సదుపాయాల కోసం స్థలం అందుబాటులో లేకుండా పోయిందని, దీంతో పాటు ఇక్కడికి నిర్వాసితులు వలసబాట పట్టాల్సిన దుస్థితికి దారితీసిందని ఎంపీ పేర్కొన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభయారణ్యం నుండి ప్రైవేట్ జిరాయతి భూములు, అసైన్డ్ భూములను తొలగించాలని కోరుతూ రాష్ట్ర శాసనసభలో ఆమోదించిన రెండు తీర్మానాలను జాతీయ వన్యప్రాణి బోర్డు సమీక్షించి, బాధిత రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుందని ఎంపీ తెలిపారు. వారి జీవనోపాధిని కాపాడేందుకు అభయారణ్యం నుండి సుమారు 22,000 ఎకరాలను మినహాయించడాన్ని ఆమోదించిందని, 2019 భీమవరం ఎన్నికల ప్రచారంలో స్థానిక ప్రజలు ఈ క్లిష్ట సమస్యను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలమైన హామీ ఇచ్చారని ఎంపీ గుర్తు చేశారు. అయితే ఇప్పటికీ సమస్య అపరిష్కృతంగానే ఉందని, దీని ఫలితంగా ఇక్కడి ప్రజలు నిరంతర న్యాయ పోరాటాలు చేస్తున్నారని, ఆక్వాకల్చర్ ఉత్పత్తిలో క్షీణత వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గిందని, సమస్యను పరిష్కరించడంలో సుదీర్ఘ జాప్యం వల్ల ఈ ప్రాంత ప్రజలకు అపారమైన ఆర్థిక ఇబ్బందులు, న్యాయపరమైన చిక్కులు, అనిశ్చితి ఏర్పడిందని, ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, కొల్లేరు ప్రాంత రైతులు, ఇక్కడి ప్రజలకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ తన నివేదికలో స్పీకర్‌కు విన్నవించారు.

## స్నేహమంటే ఇదేరా... యువకుడి మరణంతో హెల్మెట్ల పంపిణీ




ముమ్మిడివరం (చైతన్యరథం): స్నేమటంటే మనిషి మనతో ఉన్నప్పుడే కాదు, అతను లేనప్పుడు కూడా ఏదో ఒక విధంగా అతనిపై ప్రేమాభిమానాలు చూపించాలి. అతని కోసం చేసే పని ప్రతిసారీ అతనికే ఉపయోగపడాల్సిన అవసరం లేదు, సమాజానికి మేలు చేసే ఏ పనైనా స్నేహం పేరుతో చేస్తే అదే ఆ స్నేహానికి స్నేహితులు ఇచ్చే గొప్ప బహుమతి. తాజాగా కొంతమంది వ్యక్తులు తమ స్నేహితుడు చనిపోతే, అతని జ్ఞాపకార్థంగా మంచి పని చేశారు. చాలా మంది చనిపోతే దినాలు చేసి, ప్లేట్లు, బాక్సులు వంటి వస్తువులు జ్ఞాపకార్థంగా ఇస్తుంటారు. కానీ, వీళ్లు మాత్రం సమాజానికి ఉపయోగపడుతూ, మరికొందరి ప్రాణాలు కాపాడాలనే హెల్మెట్లు పంచారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించాడు. అయితే హెల్మెట్ లేక తమ స్నేహితుడు తమకు దూరమయ్యాడని గుర్తించిన మృతుని స్నేహితులు ముమ్మిడివరం లో వాహనదారులకు ఉచితంగా హెల్మెట్ లు పంపిణీ చేశారు. ముమ్మిడివరం మండలం కర్రివాణిరేవు పంచాయతీ పరిధి బూరుగుపేటకు చెందిన మట్టా ఆకాష్ రెడ్డి ఇటీవల జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ ప్రమాదం లో తలకి తీవ్ర గాయాలవడంతో ఆకాష్‌రెడ్డి మృతి చెందాడు. హెల్మెట్ ఉంటే అతడు బ్రతికేవాడని గుర్తించిన స్నేహితులు ముమ్మిడివరం లో ప్రధాన రహదారి చెంత వంద మంది వాహదారులకు పైగా హెల్మెట్లు పంచే కార్యక్రమం నిర్వహించారు. మా స్నేహితుడి విషయంలో జరిగింది, మరో కుటుంబానికి జరగకూడదని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలంటూ తమ స్నేహితుడి ఫోటో వేసి, మెసేజ్ పాస్ చేస్తూ హెల్మెట్లు పంపిణీ చేస్తున్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన మృతుడి స్నేహితులను పలువురు అభినందిస్తున్నారు.

# వెకిలి చేష్టలు మానుకో కేటీఆర్

- తీవ్రస్థాయిలో హెచ్చరించిన టీడీపీ నేత బుద్దా వెంకన్న



విజయవాడ (చైతన్యరథం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై ఏపీ టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పినా కేటీఆర్‌కు వెకిలి మాటలు, వెకిలి చేష్టలు పోలేదన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు అరెస్టు సమయంలో ఇలాగే వాగారని.. అక్కడ కార్యక్రమాలు చేస్తుంటే.. అడ్డుకుని వెకిలిగా కేటీఆర్ మాట్లాడారన్నారు. 'పక్క రాష్ట్రంలో చేసుకోండి అన్నందుకు.. మీ ప్రభుత్వం కుప్పకూలిపోయింది. మీ పార్టీ తుడిచిపెట్టుకు పోవడానికి కేటీఆర్ వెకిలిగా మాట్లాడమే కారణం. గతంలో కేసీఆర్ కూడా ఇలా నోరు పారేసుకుంటేనే.. ప్రజలు బుద్ధి చెప్పారు. జగన్ వంటి అవినీతి పరుడితో జతకట్టిన నువ్వు కూడా మాకు నీతులు చెప్పేవాడివా. ఏపీపై నోరు పారేసుకుంటున్న కేటీఆర్ నీ నోరు జాగ్రత్తగా ఉంచుకో.... తెలంగాణాలో బీఆర్ఎస్‌కు దిక్కు లేదు.. మీరు ఏపీ గురించి మాట్లాడుతున్నారు' అంటూ విరుచుకుపడ్డారు. ఏపీకి కూడా పెట్టుబడులు వచ్చాయని.. తెలంగాణా రాలేదు అంటూ తమ రాష్ట్రాన్ని చిన్న చూపు చూస్తావా అంటూ ఫైర్ అయ్యారు. ఏపీకి చంద్రబాబు అనే బ్రాండ్ ఉందని.. ప్రపంచ దేశాలు ఆయన్ను చూసి ఏపీకి వస్తాయన్నారు. చంద్రబాబును అరెస్టు చేస్తే.. వంద దేశాల్లో నిరసన చేశారని.. అది ఆయన స్టామినా అని చెప్పుకొచ్చారు. ఇలాగే నోటి దూలతో ప్రభుత్వం పోయిందని.. ఇలాగే ఉంటే సిరిసిల్లలో కూడా గెలవరని హెచ్చరించారు. చంద్రబాబు పాలన గురించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక ఇమేజ్ ఉందని తెలిపారు. కేటీఆర్ లాంటి వాళ్లు ఏదో వాగారని.. ఆయన గొప్పతనం తగ్గదన్నారు. 'చంద్రబాబు గురించి.. నీకు తెలియదేమో.. మీ నాన్నకు తెలుసు' అని అన్నారు.

జగన్ వికృత చేష్టలతో చంద్రబాబును ఎన్నో విధాలుగా ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. జగన్ జైలుకు వెళితే లక్ష కోట్లు దోచుకున్నారు కాబట్టి వెళ్లారని ప్రజలే చెప్పారని.. చంద్రబాబును జైలుకు పంపితే.. అన్యాయంగా కేసులు పెట్టారని ప్రజలు రోడ్ల మీదకు వచ్చారన్నారు. చంద్రబాబు గురించి మాట్లాడేటప్పుడు ఒకసారి ఆలోచన చేస్తే మంచిదన్నారు. చంద్రబాబు కటౌట్ చాలు.. ఈ భారతదేశానికి అని చెప్పారు. ఏపీ గురించి కానీ, చంద్రబాబు గురించి కానీ మాట్లాడేటప్పులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని.. తీరు మార్చుకోక పోతే ప్రజలే సిరిసిల్ల నుంచి తరిమి కొట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

**ఎమ్మెల్సీ పదవిపై..**

'నాకు చంద్రబాబు దేవుడితో సమానం.. అప్పుడప్పుడు దేవుళ్లు భక్తులకు పరీక్ష పెడుతుంటారు. నేను చంద్రబాబుగారి కోసం అంకిత భావంతో పని చేస్తా. అక్కడ అనేక రకాల పరిణామాలు చూసుకుని ఎమ్మెల్సీ పేర్లను ప్రకటించారు. రాజకీయాలలో పదవులు అనేవి ఒక క్రీడ.. ఒక్కోసారి గెలుస్తాం.. ఒక్కోసారి ఓడతాం. నాకు పదవులు ఇచ్చినా, ఇవ్వకున్నా.. చంద్రబాబు నా జీవితాంతం నాకు దేవుడు. చంద్రబాబును ఎవరు ఎక్కడా దూషించినా.. నేను ఇలాగే ముందుంటా.. వారికి సమాధానం చెబుతా. నాకు ఎటువంటి నిరుత్సాహం లేదు.. కొత్తగా ఎంపికైన వారికి నా శుభాకాంక్షలు. నాకు ఎప్పుడు ఏమి ఇవ్వాలో నా దేవుడు చంద్రబాబుకు తెలుసు. ఇప్పుడు కూడా ఇద్దరు బీసీలకు, ఒక ఎస్సీకి ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించారు. వారికి ఇవ్వడంలో న్యాయం ఉంది.. టీడీపీ కార్యకర్తలు కూడా సోషల్ మీడియాలో వ్యతిరేకంగా పోస్టులు పెట్టద్దు" అని బుద్దా వెంకన్న విజ్ఞప్తి చేశారు.

# ఆ విషయం మరోసారి రుజువైంది : దేవినేని



అమరావతి (చైతన్యరథం): ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, బీటీ నాయుడుని ఎంపిక చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఆయన అభినందనలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజ్యాధికారం కల్పించేలా తెలుగుదేశం పార్టీలో ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన విధానాన్ని చంద్రబాబు కొనసాగిస్తున్నారని కొనియాడారు. ముగ్గురు అభ్యర్థులూ పెద్దల సభలో ప్రజా సమస్యలను ఎత్తి చూపుతూ విపక్షాల దాడిని సమర్థంగా తిప్పికొడతారని ఆశిస్తున్నట్లు మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. టీడీపీకి వెన్నెముక లాంటి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సముచిత స్థానం కల్పించడంలో చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారనే విషయం మరోసారి రుజువైందని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయాలతో అభివృద్ధిలో అందరినీ భాగస్వామ్యం చేస్తున్నారు. అన్ని వర్గాలనూ ప్రోత్సహిస్తూ విద్యావంతులను, యువతకు టీడీపీ సముచిత అవకాశాలు కల్పిస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచీ యువత, విద్యావంతులు, వివిధ వృత్తుల్లో ఉన్నవారికి, మహిళలు, గ్రాడ్యుయేట్లకు పెద్దపీట వేసిన ఎన్టీఆర్ విధానాన్ని చంద్రబాబు కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎస్సీ, బీసీ, మహిళ, విద్యావంతుల సమ్మేళనంగా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా. ఎమ్మెల్సీలుగా ఎన్నికైన తర్వాత కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు.. శాసనమండలిలో పార్టీ, ప్రజల వాణిని వినిపించాలని ఆకాంక్షిస్తున్నా. వీరంతా ప్రతిపక్ష నేతల కుటిల విమర్శలను తిప్పికొట్టడంలో సమర్థవంతంగా పనిచేయాలి. వైసీపీ దుర్మార్గపు నిర్ణయాలను అవినీతిని ఎండగట్టడంలో ముందుండాలని కోరుకుంటున్నా. కాంగ్రెస్ దాష్టికాలను ఎదిరించిన ప్రతిభా భారతి కుమార్తె, జస్టిస్ పుల్లయ్య మనుమరాలు గ్రీష్మ పెద్దల సభలో సమర్థవంతంగా తన వాణి వినిపించాలి. పార్టీ పదవి ద్వారానే నెల్లూరు జిల్లాలో అందరినీ సమన్వయం చేసి రైతాంగ సమస్యలపై పనిచేసిన బీద రవిచంద్ర యాదవ్.. పార్టీ ఇచ్చిన అవకాశంతో మరింత సమర్థవంతంగా పనిచేయాలని కోరుకుంటున్నా. చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు న్యాయవాదులతో మాట్లాడమే కాకుండా ఆయనకు, పార్టీ కార్యకర్తలకు అనుసంధానకర్తగా వ్యవహరించి ఎమ్మెల్సీగా అవకాశం దక్కించుకున్న బీటీ నాయుడు సైతం ప్రజా సమస్యలపై పోరాడాలని" చెప్పారు.

# గ్రామాల అభివృద్ధిపై పంచాయతీ ఛాంపియన్స్ అవగాహన కార్యక్రమం

నందిగామ (చైతన్యరథం): విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) సారధ్యంలో నిర్వహిస్తున్న కేశినేని ఫౌండేషన్ ద్వారా హైదరాబాద్ ఎన్ఐఆర్ డిపిఆర్‌లో శిక్షణ పొందిన విలేజ్ ఛాంపియన్స్ సోమవారం వికసిత్ పంచాయతీ కార్యక్రమం తాటిగుమ్మి గ్రామ పార్టీ అధ్యక్షులు గురునాథం ఆధ్వర్యంలో గ్రామాలను ఏవిధంగా అభివృద్ధి చేయాలి అనే విషయంపై గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామ అభివృద్ధికి కేశినేని చిన్ని ఫౌండేషన్ స్థాపించి యువతకు మరియు నిరుద్యోగులు పలు రంగాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారని అన్నారు. గ్రామ అభివృద్ధికి కేశినేని చిన్ని ఫౌండేషన్ స్థాపించి యువతకు మరియు నిరుద్యోగులు పలు రంగాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారని అన్నారు.

# ప్లాస్టిక్ భూతంపై యుద్ధం ప్రకటించాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి




గుంటూరు (చైతన్యరథం): పర్యావరణానికి హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ భూతంపై ప్రజలందరూ యుద్ధం ప్రకటించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. సోమవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల జీరో అవర్‌లో ప్లాస్టిక్ నిషేధం విధించిన నిబంధనలను గట్టిగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్లాస్టిక్ వలన జరిగే దుష్పరిణామాలు మనందరికీ తెలుసు, మా మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని కాలువలు అన్ని ఈ ప్లాస్టిక్ వ్యర్ధాలతో నిండి ఉన్నాయి. ఇది మున్సిపల్ కార్మికులకు పెద్ద సవాలుగా మారింది. పాలిథిన్ ప్లాస్టిక్ పై నిషేధం ఉన్నప్పటికీ గత ప్రభుత్వం దోపిడిలో మునిగి తేలి, ప్లాస్టిక్ అమలును గాలికి వదిలివేసింది. దీని వలన సమాజంలో ఈ ప్లాస్టిక్ వాడకం మన జీవితంలో భాగం అయిపోయింది. ఆహార పదార్థాలు మొదలు దుస్తులు, ఆటబొమ్మలు, పరికరాల వంటి వాటి తయారీలోనూ దీన్ని వాడుతున్నారు. ఇష్టానుసారం ప్లాస్టిక్ ను ఉపయోగించి, రోడ్ల మీద పడవేయటం వలన నోరులేని మూగజీవాలు అవి తిని మరణిస్తున్నాయి. ప్లాస్టిక్ కాలువల్లో చేరి వాటి ప్రవాహానికి అడ్డుగా మారి, దోమలు వంటివి చేరి ప్రజల ఆరోగ్యానికి హాని చేయటమే కాకుండా, వర్షాకాలంలో వరదలకు కారణం అవుతున్నాయి. ఇప్పటికే స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా పెట్టుకొని, ప్రతి 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పేరుతో కార్యక్రమం పెట్టుకొని ముందుకు వెళ్తున్నాము. అదే స్ఫూర్తితో ఈ ప్లాస్టిక్ భూతాన్ని అంచలంచలుగా ప్లాస్టిక్‌ను నిషేధించి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ దిశగా మనము పయనించేలా ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# మహిళల స్వావలంబనే ప్రభుత్వ ఉద్దేశం : కొనకళ్ళ నారాయణరావు

అమరావతి (చైతన్యరథం): మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందేందుకు, వారి కాళ్ళపై వారు నిలబడేందుకు గతంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారని, మహిళల స్వావలంబనే ప్రభుత్వ ఉద్దేశమని ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు వ్యాఖ్యానించారు. సోమవారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మహిళలకు అత్యధిక గౌరవాన్ని ఇచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. తొలి మహిళా స్పీకర్‌ను సైతం ఆనాడు టీడీపీ నియమించడం జరిగిందని, నాడు స్పీకర్‌గా ప్రతిభా భారతీని నియమించడంతో ఎస్సీ మహిళలకు అధిక గౌరవాన్ని ఇచ్చినట్లు అయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళాభ్యున్నతికి అనేక పథకాలు రూపొందించడం జరిగిందని, లక్ష మంది పారిశ్రామిక వేత్తలను తయారు చేయడమే చంద్రబాబు లక్ష్యమని, ఆ దిశగా మహిళల్ని సెర్ప్ ద్వారా, మెప్మా ద్వారా, ఎస్ఎంఎస్ఈ ద్వారా ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. మెప్మాలో 30 వేల మందికి, రాపిడో ద్వారా పది వేల మందికి స్వయం ఉపాధి కల్పించబోతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రయోజిత పథకాల్లో, టూరిజం డిపార్టమెంట్‌లో నాలుగు వేల మంది ఇలా ఒక లక్ష మంది వరకు పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యమని, మహిళల భద్రత కోసం శక్తి బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళ, ఆడపిల్లల భద్రత కోసం శక్తి సంఘాలని చంద్రబాబు ప్రారంభించారని, బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు, చిన్నారులకు జరిగే వేధింపుల నుండి రక్షించడానికి వాటిని అరికట్టడానికి, వారికి తక్షణ సాయం అందించడానికి రక్షణ కవచం లాగా శక్తి బృందాలు ఉపయోగపడతాయన్నారు. చేనేత రంగాల ద్వారా మహిళలకు చేయూతనివ్వాలని తలచి ప్రతి జిల్లాకు లక్షలాది రూపాయలు కేటాయించడంతో పాటు... ఉత్పత్తులు, విక్రయం సులభతరం చేయాలని భావించారు. ఇందు కోసం ప్రతి చేనేత మహిళ 36 చీరలు నేసేందుకు నూలును ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని కొనకళ్ల నారాయణరావు తెలిపారు.

# అంగన్వాడీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



గుంటూరు (చైతన్యరథం): అంగన్వాడీ, ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని వందనాదేవి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని సుమారు 1.5 లక్షల మంది అంగన్వాడీల మనోభావాలను పరిగణలోనికి తీసుకొని గ్రాట్యూటీని అమలుచేసి 62 సంవత్సరాల వయోపరిమితిని పెంచడం హర్షణీయమన్నారు. గత వైసీపీ పాలనలో అంగన్వాడీలు 43 రోజుల పాటు రోడ్లమీద నిరసన దీక్షలు చేసినా కూడా జగన్‌రెడ్డి నుండి ఎటువంటి హామీ కానీ స్పందన కానీ లేదని, పైగా అంగన్వాడీల నిరసనలు నిర్వీర్యం చేస్తూ ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దారుణమన్నారు. గత ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా అంగన్వాడీలకు జీతాలు పెంచకపోగా... తెలంగాణతో పాటు మీకు కూడా జీతాలిస్తానని నమ్మించి మోసం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ సమస్యలపై తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ ద్వారా చర్చల ఫలితంగానే ఆనాటి సీఎం చంద్రబాబు మన సమస్యలపై స్పందించి రెండు సార్లు జీతాలు పెంచడం జరిగిందని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 18800 అంగన్వాడీ భవనాలు కట్టించి అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటూ... పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం సకాలంలో అందించిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని, అంగన్వాడీలను రోడ్డుకీడ్చటం తగదన్నారు. ఏ ప్రభుత్వంలో మీకు న్యాయం జరిగిందో అంగన్వాడీలు ఆలోచించుకోవాలని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్‌తో పాటుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వందనదేవి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అంగన్వాడీ డ్వాక్రా అధ్యక్షురాలు షేక్ జానీ బేగం, రాష్ట్ర అంగన్వాడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గంగినేని లీలావతి, వేంపాటి విజయలక్ష్మి, జిల్లా అంగన్వాడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లామ్ నవమి తదితరులు పాల్గొన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

- కోవూరు నియోజకవర్గంలో 30 వేల మంది గిరిజనులు ఉన్నారు
- గిరిజన కాలనీలలో ప్రత్యేక ఆధార్ డ్రైవ్ సెంటర్స్ ఏర్పాటు చేపట్టండి
- దళిత బిడ్డల కోసం స్కిల్ సెంటర్ పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించండి
- సచివాలయ స్థాయిలో ఒక నోడల్ ఆఫీసర్ నియమించి గిరిజనులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించండి
- శాసనసభలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు, (చైతన్యరథం): ఎస్సీ, ఎస్టీల వెనుకబాటుతనం పై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అసెంబ్లీలో గళమిప్పారు. కోవూరు నియోజకవర్గంలోని దళిత, గిరిజన సమస్యలను ఆమె సోమవారం శానసభలో ప్రస్తావించారు. కోవూరు నియోజకవర్గంలో వున్న 138 గిరిజన కాలనీలలో దాదాపు 30 వేల వరకు గిరిజనులు వున్నారని వారిలో 90శాతానికి పైగా దారిద్ర్యరేఖకు దిగువన వున్నారని గిరిపుత్రల దయనీయ జీతాలను ఎమ్మెల్యే సభ దృష్టికి తెచ్చారు. నిరక్ష్యరాస్యత అవగాహనా రాహిత్యంతో పాటు చాలా మందికి ఆధార్ కార్డులు లేని కారణంగా కొందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారన్నారు. గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ డ్రైవ్ చేపట్టాలని కోరారు. గిరిపుత్రుల దీన స్థితి చూసి ఇందుకూరుపేట మండలంలో తన చొరవతో 500కు పైగా ఆధార్ కార్డులు చేయించిన విషయాన్ని వివరించారు. సచివాలయ స్థాయిలో ఓ నోడల్ ఆఫీసర్ ను ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సామాజికంగా వెనుకబడ్డ గిరిజనుల కోసం యువగళం పాదయాత్ర సందర్భంగా యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానన్న మంత్రి లోకేష్ హామీ అమలు చేసి యానాదులను ఆదుకోవాలని అభ్యర్థించారు.

పొట్ట కూటి కోసం వలసబాట పడుతూ సంచార జీవితం గడిపే యానాదులకు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ద్వారా చేపల వేటకు వలలు, సైకిళ్ళు, ఆటోలు అందించాలని మనవి చేశారు.

గత ఐదేళ్లలో మాటలు తప్ప దళితులకు ఆర్థిక లబ్ది చేకూర్చే ఏ పథకం అమలుకు నోచుకోలేదనన్నారు. దళిత బిడ్డల స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ల ద్వారా శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు చూపించాలన్నారు. కోవూరు నియోజకవర్గంలో 120కి పైగా వున్న దళిత కాలనీలలో పాతికేళ్ల క్రితం ప్రభుత్వం కట్టించిన పక్కా గృహాలు శిధిలావస్థకు చేరాయని కొత్తగా పక్కా గృహాలు మంజూరు చేయాలనీ కోరారు. ఇళ్ళు లేక రోడ్ల పక్కన, కాలువల పక్కన గుడెసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న దళిత, గిరిజనుల సంక్షేమం పట్ల ప్రభత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి గారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేశారు.

## తాగునీటి సమస్యపై స్పందించిన గిరిధర్‌రెడ్డి

### పరిష్కరించాలని పురపాలక సిబ్బందికి ఆదేశం



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గం పొదలకూరు రోడ్డు 33వ డివిజన్‌లో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద మేజర్ మున్సిపల్ వాటర్ లైన్ నాలుగు డివిజన్లకు సంబంధించి మూడురోజులుగా నీరు రాక స్థానికులు ఇబ్బందులు పడుతుండడంతో సమస్యను కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి దృష్టికి తీసువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి మున్సిపాలిటీ సిబ్బందితో మాట్లాడి సాయంత్రం లోపు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సమస్య చెప్పిన వెంటనే స్పందించిన కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి కరణం హజరత్‌నాయుడు, టీడీపీ నాయకులు, బూత్ ఇన్‌చార్జ్‌లు, బూత కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపాక చెరువు నుంచి నీరు విడుదల

### పాల్గొన్న జగన్‌మోహన్‌రాజు



రాజంపేట (చైతన్యరథం): రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం నియోజకవర్గ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. మండలపరిధిలోని తాళ్లపాక చెరువు నుంచి సోమవారం రైతులకు వీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నీరందించేందుకు కాలువలను ఆధునికీకరించామని, చెరువుల ద్వారా రైతులకు కావాల్సిన సాగునీటిని అందించేందుకు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రతి రైతు సుభిక్షంగా ఉన్నప్పుడే ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉంటుందని, రైతును రాజుగా చేసేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన చమర్తి జగన్‌మోహన్‌రాజును స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్య నాయుడు, పోలిచెరువు సంఘం అధ్యక్షుడు నాగేశ్వర్ నాయుడు, తాళ్లపాక సీనియర్ నాయకులు జవ్వాజి అదృష్ట దేవుడు, జవ్వాజి మోహన్, లక్ష్మీ నరసయ్య, రామ గోవిందరాజు, వెంకటరాజు, నారాయణ, మాజీ మండలాధ్యక్షులు బాపనయ్యనాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యంనాయుడు, పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు కొవ్వూరు సుబ్రహ్మణ్యంనాయుడు, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు, తేజాల ఆనంద్, తది తరులు పాల్గొన్నారు.

# కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో సిజేరియన్ సేవలు

- ఆపరేషన్ థియేటర్‌లో మొదలైన సేవలు
- ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కృషికి ఫలితం

కనిగిరి (చైతన్యరథం): పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో పదేళ్ల విరామం తర్వాత సిజేరియన్ ప్రసవ సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. తాజాగా ఆధునీకరించిన ఆపరేషన్ థియేటర్‌లో సిజేరియన్ ప్రసవం విజయవంతంగా జరిగింది. ఎమ్మెల్యే ఉగ్ర ప్రభుత్వ ఆసుపత్రి సౌకర్యాలను మెరుగుపర్చేందుకు కృషి చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ తమీమ్ అన్సారీయ సలహాతో సీహెచ్‌సీలో కంగారు మదర్ కేర్ విధానాన్ని తీసుకొచ్చారు. ఆసుపత్రికి నూతన పరికరాలు, సౌక ర్యాలు దాతల సహకారం వల్లే ఈ సేవలు పునరుద్ధరించగలిగారు. ఇప్పుడు ప్రభు త్వాసుపత్రిలో సిజేరియన్ సేవలు అందుబాటులోకి తీసుకు రావడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఎమ్మెల్యే, వైద్యులకు అభినందనలు తెలిపారు.



ఆసుపత్రిలో సిజేరియన్ ప్రసవం విజయవంతంగా పూర్తి చేసిన వైద్యులను ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అభినందించారు. కనిగిరి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.

## శ్రీకాళహస్తికి భూగర్భ డ్రైనేజీ అవసరం

### అసెంబ్లీలో ఎమ్మెల్యే బొజ్జల ప్రసంగం



శ్రీకాళహస్తి (చైతన్యరథం): పవిత్ర పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీకాళహస్తి పట్టణం లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అవసరమని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కోరారు. ఈ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ అసెంబ్లీలో సోమవారం ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో మురుగు కాలువల శు భ్రత గురించి పూర్తిగా గాలికొదిలేశారని చెప్పారు. ఈ పనులకు కూడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాల యంతో పాటు తహసీల్దారు కార్యాలయాలు దుస్థితిలో ఉన్నాయని తెలిపారు. అలాగే శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో ఒక లక్షకు పైగా జనాభా, శ్రీకాళహస్తి రూరల్ మండలంలో 85 వేల మందికిపైగా జనాభా ఉన్నా రెండింటికి కలిపి ఒకటే తహసీల్దారు కార్యాలయం ఉందన్నారు. దీనిని విభజించి పురపాలక సంఘానికి, రూరల్ మండలానికి వేర్వేరు కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇక ఆర్డీవో కార్యాలయ పరిస్థితి చూస్తే కనీస వసతులు కూడా లేవన్నారు. రెవెన్యూ కార్యాలయాల మహర్దశకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

## రంగనాయక ఆలయ అభివృద్ధికి అటవీ అనుమతులు

### అసెంబ్లీలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి వినతి



గిద్దలూరు (చైతన్యరథం): రాచర్ల మండలం నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయ అభివృద్ధికి అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని అసెంబ్లీలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్‌ను కోరారు. 1897 మార్చి 7న ప్రచురితమైన గెజిట్‌లో ఆలయ ప్రధాన భవనానికి స్థలం కేటాయించి ఉన్నారు. ప్రస్తుతం భక్తుల రద్దీ పెరగటంతో సౌకర్యాల కల్పనకు సదరు స్థలానికి కొలతలు వేసి మార్కింగ్ వేయాలని అటవీ శాఖ అధికారులను ఎన్ని మార్లు కోరినా మ్యాప్ లభించలేదని వాయిదా వేస్తూ వచ్చినట్లు చెప్పారు. అటవీ శాఖ వారి ద్వారా అనుమతులు ఇప్పించాలని కోరారు.

## మంత్రి నారాయణ వివాహ వార్షికోత్సవం

### మహిళ కుటుంబానికి నిత్యావసరాలు



నెల్లూరు (చైతన్యరథం): మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నగరంలోని 3,4,5 డివిజన్ల టీడీపీ మహిళా క్లస్టర్ ఇన్‌చార్జ్ మంజుల, మైనార్టీ నాయకులు షేక్ మన్సూర్ ఒక నిరు పేద ముస్లిం మహిళ క్యాన్సర్‌తో ఇటీవల మృతిచెందడంతో ఆమె కుటుంబానికి బియ్యం, నిత్యావసరాలు, రంజాన్ తోఫా, కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి నారాయణ, రమాదేవి వివాహ వార్షికోత్సవం సందర్భంగా, రంజాన్ మాసం పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.

చైతన్యరథం

# పుట్టపర్తి ఎయిర్‌పోర్టులో లోకేష్‌కు స్వాగతం





పుట్టపర్తి (చైతన్యరథం): సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎయిర్‌పోర్టు వద్ద నారా లోకేష్‌కు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా తర లివచ్చి ఘన స్వాగతం పలికారు. కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణోత్సవ మహోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు సోమవారం సాయంత్రం 5.30 గంటలకు లోకేష్ రాగా పుట్టపర్తి విమానాశ్రయం వద్ద కూటమి పార్టీల నాయకులు మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, ఎంపీ పార్థసారథి, టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, హిందూపురం జిల్లా అధ్య క్షుడు అంజనేయులు, అనంతపురం టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, రాష్ట్ర మీడియా టీడీపీ ఇన్‌చార్జ్ బీవీ వెంకట్రాముడు, జిల్లా కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్నా, ఆర్డీవో సువర్ణ పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గం నుంచి తరలివచ్చిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలను లోకేష్ ప్రత్యేకంగా సమస్యలను అడిగి తెలుసుకుని అర్జీలు స్వీకరించి ప్రత్యేకంగా ఫొటోలు దిగారు. పుట్టపర్తి ఎయిర్‌పోర్ట్ రహదారి, పురవీధుల్లో టీడీపీ యువనాయకులు రామ్‌లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్‌కు ఘనస్వాగతం లభించింది.



## 40వ డివిజన్‌లో సీసీ రోడ్డు ప్రారంభం

కడప (చైతన్యరథం): నగరంలోని 40 డివిజన్‌లో సోమవారం పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ ఇన్‌చార్జి చంద్రా ఓబుల్‌రెడ్డి, చార్లెస్, రవి, విజయ్ కుమార్, సద్దాం, శేఖర్, శేషు, సుబ్బారావు, శేషి, కిరణ్, చక్రి, చెన్నయ్య, ఇతర ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సన్నాహక సమావేశం

### పాల్గొన్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వేకోడూరు (చైతన్యరథం): పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో మార్చి 14న జరగనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రైల్వే కోడూరు నుంచి భారీగా తరలి వెళ్లేందుకు ప్రభుత్వ విప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికార కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, పలు మండలాల జనసేన నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## కలెక్టరేట్‌తో పాటు శాశ్వత భవనాలు నిర్మించండి

**- సత్యసాయి జిల్లాకు సిబ్బందిని కేటాయించండి**

**- అసెంబ్లీలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి**



పుట్టపర్తి(చైతన్యరథం): సత్యసాయి జిల్లాకు శాశ్వత ప్రభుత్వ భవనాలను కేటాయించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో సోమవారం ప్రశోత్తరాల సందర్భంగా సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌తో పాటు అన్ని ప్రభుత్వ భవనాలు శాశ్వతంగా నిర్మించాలని , వాటికి స్థల సేకరణ చేసి ప్రభుత్వం ద్వారా మౌలికవసతుల కల్పనకు చర్యలు తీసు కోవాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2022, ఏప్రిల్ 4న నూతన జిల్లాలను ఏర్పాటు చేసింది. అయితే ప్రభుత్వ భవనాలకు నిధులు నయా పైసా మంజూరు చేయలేదు. నూతన జిల్లాకు కనీసం తగినంత సిబ్బందిని కూడా కేటాయిం చలేదు. నూతన జిల్లాలకు స్థలాలను సేకరించి శాశ్వతమైన ప్రభుత్వ భవనాలు నిర్మిం చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సత్యసాయి జిల్లాలో కొత్తగా ఏర్పాటు అయిన కలెక్టరేట్, ఇతర భవనాలు సత్యసాయి ట్రస్ట్ భవనాలలో కొనసాగుతున్నాయని ప్రత్యేకం గా గుర్తు చేశారు. ప్రభుత్వం త్వరగా జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్‌తో పాటు సుమారు 52 శాఖల కార్యాలయాలను నిర్మించి వాటికి తగినంత సిబ్బందిని ఆ కార్యాలయాల్లో మౌలిక వసతులను కల్పించాలని కోరారు. నూతన జిల్లాలకు ప్రభుత్వ భవనాలు, స్థల సేకరణ, సిబ్బంది కొరతపై ప్రభుత్వం పరిశీలన చేస్తుందని, తప్పకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని సంబంధిత మంత్రి హామీ ఇచ్చారు.

## మంత్రి డోలాను కలిసిన ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి

### వసతిగృహాలకు నిధుల మంజూరుకు అభ్యర్థన



ఎమ్మిగనూరు (చైతన్యరథం): అసెంబ్లీ సెషన్ విరామ సమయంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి కలిశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎస్సీ బాలురు, బాలికల కోసం నూతన హాస్టల్ భవనాల నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ విద్యార్థుల కు మెరుగైన వసతి సదుపాయాలు, విద్యావకాశాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అధికారులకు త్వరితగతిన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఇప్పటికే సూచించాను. నిధుల మంజూరుతో ఈ హాస్టల్ భవనాల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా ప్రారంభించి విద్యార్థులకు వసతి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కనిగిరి అభివృద్ధే లక్ష్యం

**- ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

**- సమస్యలపై అసెంబ్లీలో గళం**

**- నిధులు కేటాయించాలని విన్నపం**



కనిగిరి (చైతన్యరథం): కనిగిరి అభివృద్ధే ధ్యేయంగా ఈ ప్రాంత సమస్యల పరిష్కా రానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అసెంబ్లీలో కోరారు. వరుసగా మూడోసారి అసెంబ్లీలో కనిగిరి నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించిన ఆయ న కనిగిరి అభివృద్ధే లక్ష్యమని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని కోరారు. మహాత్మా జ్యోతిబా పూలే వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఇటీవల మంత్రి సవిత సంద ర్శించారు. నూతన భవనం నిర్మించి అక్కడకు తరలించాలని ఆ సందర్భంగా సూచించా రు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావిస్తూ త్వరగా నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా అగ్రికల్చర్, ఐటీ, ఇండస్ట్రియల్ సెక్టార్లలో శిక్షణతో ఉపాధి అవకాశాలు బీసీ వెల్ఫేర్ ద్వారా కల్పించాలని కోరారు. బీసీ వసతిగృహాల అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణం 70 శాతం పూర్తయిందని, త్వరగా పూర్తయ్యేలా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సీహెచ్‌సీ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటా యించాలని కోరారు.

## ప్రజాసేవే ధ్యేయం: కాకర్ల

ఉదయగిరి (చైతన్యరథం): ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. ప్రతి ఒక్కరి గొంతును వినే శక్తి, సమస్యలకు తక్షణ పరిష్కారం, అందరికీ అందుబాటులో ఉండే నాయకత్వం, ఇవే మా పాలనకు మూల సూత్రాలు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రతి గృహానికీ చేరేలా కృషి చేయడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. మీ భవిష్యత్ మరింత మెరుగుపడేందుకు నిరంత రం పాటు పడుతున్నాం. ఏదైనా సమస్య ఉంటే పార్టీ కార్యాలయానికి రావాలని సూచించారు.



ముంబయి-న్యూయార్క్ విమానం..

# గగనతలంలో ఉండగా బాంబు బెదిరింపులు

- నాలుగు గంటల ప్రయాణం తరువాత తిరిగి ముంబయికి




ముంబయి: అమెరికా బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం నాలుగు గంటల ప్రయాణం తరువాత బాంబు బెదిరింపుల కారణంగా వెనుతిరిగి వచ్చింది. ముంబయి నుంచి న్యూయార్క్ వెళ్తున్న విమానాన్ని పైలట్లు వెనక్కి మళ్లించి తిరిగి ముంబయిలో దింపారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. బోయింగ్ 777 విమానం ముంబయి నుంచి సోమవారం తెల్లవారుజామున న్యూయార్క్ బయలుదేరింది. నాలుగు గంటల తర్వాత అజర్‌బైజాన్ దేశ గగనతలంలో ఉండగా బాంబు బెదిరింపులు వచ్చాయి. సిబ్బంది వెంటనే అప్రమత్తమై పైలట్లకు తెలపడంతో వారు ముంబయి వైపు విమానాన్ని మళ్లించారు. అక్కడ ల్యాండ్ అయిన వెంటనే బాంబ్ డిటెక్షన్ స్క్వాడ్ రంగంలోకి దిగి, తనిఖీలు చేపట్టింది. అది నకిలీ బెదిరింపు అని తెలుస్తోంది. విమానంలో సిబ్బందితో కలిపి 322 మంది ప్రయాణికులున్నారు. తనిఖీల అనంతరం మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు ఈ విమానాన్ని తిరిగి న్యూయార్క్‌కు నడిపేలా షెడ్యూల్ చేశారు. అప్పటి వరకు ప్రయాణికులందరికీ హోటల్ వసతి, భోజనం, ఇతర సహాయం తామే అందిస్తామని ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఎప్పటిలాగే,ఎయిర్ ఇండియా ప్రయాణికులు, సిబ్బంది భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది"అని ఎయిర్‌లైన్స్ ప్రతినిధి పేర్కొన్నారు.

గత డిసెంబర్ లో అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన జె2-8243 విమానం ప్రమాదానికి గురికావడంతో 38 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బాకు నుంచి రష్యాలోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నికి ప్రయాణిస్తుండగా కజకిస్థాన్‌లోని అక్టోలో అది కూలిపోయింది. రష్యా క్షిపణి తాకడం వల్ల విమానం కూలిందంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ఈ ఘటన ఆందోళన కలిగించింది.

ఇక ఇటీవల ఎయిరిండియా తరచూ వార్తల్లో నిలుస్తోంది. విమానాశ్రయంలో ఓ వృద్ధురాలికి వీల్‌ఛైర్ సదుపాయం కల్పించకపోవడంతో నడుచుకుంటూ వెళ్లిన ఆమె కిందపడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. తాము బుక్ చేసుకున్నప్పటికీ.. ఎయిరిండియా సిబ్బంది వైర్ ఇవ్వలేదని ఆమె బంధువులు ఆరోపించారు. ఇక షికాగో నుంచి ఢిల్లీకి బయల్దేరిన విమానంలో టాయిలెట్లు మూసుకుపోవడంతో.. 10 గంటల ప్రయాణం అనంతరం విమానం వెనక్కి మళ్లిన సంగతి తెలిసిందే.

## కేవీల్లో ఎంపీల కోటా పునరుద్ధరించం

- లోక్‌సభలో కేంద్రం స్పష్టీకరణ




ఢిల్లీ: కేంద్రీయ విద్యాలయాల్లో (కేవీ) ప్రవేశాలకు పార్లమెంటు సభ్యులకు గతంలో ఇచ్చిన కోటాను పునరుద్ధరించే ప్రతిపాదన లేదని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది. ఈ కోటాను పునరుద్ధరించే ప్రతిపాదన లేదని తేల్చి చెప్పింది. లోక్‌సభలో జేడీయూ ఎంపీ రాంప్రీత్ మండల్ అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సోమవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తూ బదిలీ అయ్యే ఉద్యోగుల పిల్లల విద్యావసరాలను తీర్చేందుకు కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటయ్యాయి. వీటి ద్వారా దేశవ్యాప్తంగా ఒకేరకమైన విద్య అందుతుంది. అయితే, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఈ ప్రవేశాల్లో ఉండే ఎంపీ కోటా సహా పలు ప్రత్యేక ప్రొవిజన్లను గతంలో ఉపసంహరించుకుంది. ఈ ప్రత్యేక కోటాల కారణంగా తరగతి గది సంఖ్యకు మించి విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాల్సి వచ్చేది. దీంతో విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తిపై ప్రభావం పడేది. తరగతి గదిలో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి ఆరోగ్యకరంగా ఉండేలా చూడటం, వ్యవస్థలో గుణాత్మక మార్పు తీసుకురావాలన్న జాతీయ విద్యా విధానం లక్ష్యానికి అనుగుణంగా ఉత్తమ అభ్యాసన ఫలితాలు సాధించేందుకు ఎంపీలు సహా, కొన్ని కోటాలను తొలగించారు. ప్రస్తుతం ఈ కోటాను పునరుద్ధరించే ప్రతిపాదన ఏదీ కేంద్రం వద్ద లేదని విద్యాశాఖ మంత్రి పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలకు విద్యార్థులను సిఫార్సు చేసే పలు ప్రత్యేక కోటాలను కేంద్రం 2022 ఏప్రిల్లో రద్దు చేసింది.

## డీఆర్ఐ అధికారులు మాటలతో వేధించారు: నటి రన్యారావు



బెంగళూరు: బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావుకు ఈ నెల 24 వరకూ జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. డీఆర్ఐ కస్టడీ సోమవారంతో ముగుస్తుండటంతో ఆమెను బెంగళూరు ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా తనను ఇంటరాగేషన్ సమయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు మాటలతో వేధించారని, బెదిరింపులకు పాల్పడ్డారని కోర్టు ముందు రన్యారావు చెప్పారు. డీఆర్ఐ కస్టడీలో తాను తీవ్ర భావోద్వేగానికి గురయ్యానని, అధికారుల ప్రశ్నలకు సమాధానం చెప్పడం ఆపినప్పుడల్లా మాటలతో తనను వేధించారని కోర్టుకు తెలిపారు. ఇంటరాగేషన్‌లో తనపై శారీరకంగా ఎలాంటి వేధింపులకు పాల్పడలేదని రన్యారావు కోర్టుకు స్పష్టం చేశారు. మాటలతో వేధించి, బెదిరింపులకు గురిచేశారని చెబుతూ కోర్టులో ఆమె కంటతడి పెట్టారు. అయితే, రన్యారావు వాదనను డీఆర్ఐ తోసిపుచ్చింది. అరెస్టు, ఇంటరాగేషన్ సహా మొత్తం ప్రక్రియ సీసీ టీవీలో రికార్డు అయినట్టు తెలిపింది.

రన్యారావు కంటి కింద గాయాలు, ఉబికిన మొహంతో ఇటీవల ఒక ఫోటో వైరల్ అయింది. దీంతో డీఆర్ఐ ఇంటరాగేషన్‌లో ఆమెపై దాడి జరిగి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇదే నిజమైతే ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమే అవుతుందని కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నాగలక్ష్మీ చౌదరి వ్యాఖ్యానించారు. దీనిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే తాము చర్యలు తీసుకోగలమన్నారు. ఈ నేపథ్యంలో డీఆర్ఐ శారీరకంగా తనపై ఎలాంటి దాడి చేయలేదని కోర్టు ముందు రన్యారావు చెప్పడం ప్రాధాన్యత సంతరించుకుంది.

కాగా, రన్యారావును మార్చి 24వ తేదీ వరకూ జ్యుడిషియల్ కస్టడీలోకి తీసుకోవాలని ప్రత్యేక కోర్టు సోమవారంనాడు ఆదేశించింది. బెయిలు మంజూరు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణను మంగళవారంనాడు చేపట్టనుంది.

# కన్హా నేషనల్ పార్క్‌లో ఎన్‌కౌంటర్



భోపాల్: మధ్యప్రదేశ్‌లోని కన్హా నేషనల్ పార్కులో సోమవారం పోలీసులు, నక్సల్స్‌కు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక నక్సల్ హతమయ్యాడు. ఈ ఎన్‌కౌంటర్‌లో 18 నుంచి 20 మంది నక్సల్స్ పాల్గొన్నట్టు చెబుతున్నారు. అటవీ ప్రాంతంలో నక్సల్స్ సంచరిస్తున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు, భద్రతా సిబ్బంది అక్కడకు చేరుకున్నారని, ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. సుమారు 20 మంది వరకూ నక్సల్స్ ఇందులో పాల్గొన్నట్టు చెప్పారు. ఒక నక్సల్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నామని, నక్సల్స్ మద్దతుదారులు ఇద్దరిని అరెస్టు చేశామని తెలిపారు. ప్రస్తుతం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్టు మండ్లా ఎస్‌పీ రజత్ సక్లేచా తెలిపారు.

టైగర్ రిజర్వ్‌గా, టూరిస్ట్ ప్రాంతంగా మంచి పేరున్న కన్హా నేషనల్ పార్కులో ఇటీవల కాలంలో మావోయిస్టుల ఉనికి పెరుగుతోంది. విశాలమైన పార్కు, దట్టమైన అడవులు ఉండటంతో మావోయిస్టులు తలదాచుకునేందుకు ఈ ప్రాంతాన్ని ఎంచుకుంటున్నట్టు చెబుతున్నారు. దీంతో వారిని గాలించి పట్టుకోవడం భద్రతా బలగాలకు సవాలుగా మారుతోంది. సందర్శకుల భద్రతతో పాటు పార్కులో వన్యప్రాణుల సంరక్షణ విధుల్లో ఉన్న అధికారులకు నక్సల్స్ సమస్య తలనొప్పిగా మారింది. నక్సల్స్ రహిత రాష్ట్రంగా మధ్యప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చర్యలు తీసుకుంటున్నారు. 2026 నాటికి అన్ని రాష్ట్రాలను నక్సల్స్ బెడద నుంచి విముక్తి చేయాలని కేంద్ర హోం శాఖ ఆదేశాలతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలు, పోలీసులు ముమ్మర గాలింపులు సాగిస్తున్నారు.

సొంత ఉపగ్రహం కోసం

## ఇస్రోతో అస్సాం చర్చలు



గువహటి: రాష్ట్ర అవసరాల కోసం సొంతగా ఉపగ్రహాన్ని ఏర్పాటు చేసుకోనున్నట్లు అస్సాం ప్రభుత్వం ప్రకటించింది. సరిహద్దులపై నిఘా ఉంచడంతోపాటు సామాజిక, ఆర్థిక ప్రాజెక్టుల అమలుకు అవసరమైన సమాచారాన్ని సేకరించేందుకు ఇది దోహదం చేస్తుందని తెలిపింది. దీంతో దేశంలో సొంత ఉపగ్రహం కలిగిన తొలి రాష్ట్రంగా అస్సాం నిలువనుంది. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (×చీ్రూాజవ) సహకారంతో రాష్ట్రం కోసం ప్రత్యేకంగా ఉపగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని భావిస్తున్నాం.. కీలకమైన ప్రాజెక్టుల అమలుకు అవసరమైన సమాచారాన్ని సేకరించేందుకు ఇదెంతో దోహదం చేస్తుందని అసోం ఆర్థికమంత్రి అజంతా నియోగ్ వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె.. వ్యవసాయం, విపత్తు నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సరిహద్దు నిర్వహణ, పోలీస్ ఆపరేషన్లలో ఉపగ్రహం కీలక సేవలు అందిస్తుందని చెప్పారు.

ఇదే అంశంపై ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ.. రాష్ట్రానికి సొంతగా ఉపగ్రహం ఉంటే విదేశీయుల అక్రమ చొరబాట్లను అడ్డుకోవచ్చన్నారు. వాతావరణ నివేదిక ద్వారా రాబోయే వరదల గురించి ముందుగానే తెలుసుకోవచ్చన్నారు. ఇటీవల ఉమ్రాంగ్సోలో చోటుచేసుకున్న బొగ్గు గని ప్రమాదాన్ని ప్రస్తావించిన ఆయన.. ఉపగ్రహ సమాచారాన్ని పొందేందుకు నెలన్నర సమయం పట్టిందన్నారు. సొంతగా ఉపగ్రహం ఉండటం వల్ల అది మన ప్రాంతంపైనే పూర్తి నిఘా ఉంచుతుందన్నారు. దీని ఏర్పాటు కోసం ఇస్రోతో చర్చలు మొదలుపెట్టామని ముఖ్యమంత్రి హిమంత వెల్లడించారు.

## పన్నులు తగ్గించాలని కోరవద్దు

- పరిశ్రమ వర్గాలకు కేంద్రమంత్రి గడ్కరీ సూచన



న్యూఢిల్లీ: జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరవద్దని పరిశ్రమ వర్గాలకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరం కాబట్టి.. జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కోరారు. ఒకవేళ పన్నులు తగ్గిస్తే.. మరింత తగ్గించాలని కోరతారని, ఇది మనుషుల మనస్తత్వమని ఆయన వ్యాఖ్యానించారు. తాము కూడా పన్నులు తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నామని.. కానీ దాని వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి.. పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి తెలిపారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9 శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

తుపాకులతో బెదిరించి

## రూ. 25 కోట్ల నగలు దోపిడీ

పాట్నా: బీహార్ రాష్ట్రంలోని బంగారు నగల దుకాణంలో భారీ దోపిడీ జరిగింది. కొందరు దుండగులు సిబ్బందిపై తుపాకీ గురిపెట్టి నగలు దోచుకెళ్లారు. బీహార్లో లోని ఆరాలో జరిగిన ఈ దోపిడీలో దాదాపు రూ.25 కోట్ల విలువైన ఆభరణాలను దుండగులు దోచుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆరాలో ఉన్న నగల దుకాణాన్ని రోజులాగే సోమవారం ఉదయం 10 గంటలకు తెరిచారు. కాసేపటికే ఎనిమిది, తొమ్మిది మంది దుండగులు తుపాకులతో లోనికి ప్రవేశించారు. వారిలో పలువురు ముఖాలకు హెల్మెట్, మంకీ క్యాప్‌లు ధరించారు. లోపలికి రావటంతోనే సెక్యూరిటీ వద్ద ఉన్న తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. వారి వద్దనున్న ఆయుధాలతో సిబ్బందిని బెదిరించి షోరూంలోని నగలను అపహరించారు. సిబ్బందిలో ఒకరిపై దాడి చేశారు. ఈ దృశ్యాలు అక్కడున్న సీసీ టీవీ ఫుటేజ్‌లో రికార్డు అయ్యాయి. అనంతరం పోలీసులకు సమాచారం అందడంతో ఘటనాస్థలానికి చేరుకున్నారు. అప్పటికే నిందితులు పరారయ్యారు. వారిని వెంబడిస్తూ వెళ్లిన పోలీసులు నిందితులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులకు గాయాలయ్యాయి. ఆభరణాలే కాకుండా నగదుతో నిందితులు పరారయ్యారు. ఎంత డబ్బు కాజేశారో తెలియాల్సి ఉందని షోరూం మేనేజర్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## భారత్‌తో సంబంధాలు మెరుగుపర్చుకుంటాం: మార్క్ కార్నీ



కెనడా అధికార లిబరల్ పార్టీ నూతన నేతగా ఎన్నికయిన మార్క్ కార్నీ భారత్–కెనడా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి పునరుద్ధరిస్తానన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆవిధంగా కృషి చేయడానికి ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. న్యూఢిల్లీతోనే కాకుండా సారూప్యత కలిగిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. భారత్‌పై తన వైఖరిని ఇదివరకే ఓ ఇంటర్వ్యూలో ఆయన స్పష్టంచేసిన విషయం తెలిసిందే. తాజా వ్యాఖ్యలు ఆయనకు భారత్‌పై ఉన్న సానుకూల ధోరణిని వ్యక్తపరుస్తున్నాయి.

దశాబ్దాల తరబడి మిత్రదేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నిరుడు తమ పార్లమెంటులో మాట్లాడుతూ.. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని చేసిన వ్యాఖ్యలు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు రాజేశాయి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. అనంతరం ఇరుదేశాలు పరస్పరం దౌత్యవేత్తలను తిప్పి పంపివేశాయి. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్య సంబంధాలు క్షీణించాయి. ఈనేపథ్యంలో కెనడాకు నూతన ప్రధానిగా అధికార లిబరల్ పార్టీ నేత మార్క్ కార్నీ ఎన్నికవ్వడం.. ఆయన భారత్‌కు అనుకూలంగా ఉండడంతో భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## 3400 విమానాలు రద్దు

**జర్మనీ ఎయిర్ పోర్టుల్లో సమ్మె ప్రభావం**



జర్మనీలోని విమానాశ్రయాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మిక సంఘాలు ఒకరోజు సమ్మెకు పిలుపునిచ్చాయి. దీంతో ఫ్రాంక్‌ఫర్ట్, మ్యూనిక్ సహా ప్రధాన నగరాల్లోని ఎయిర్‌పోర్టుల్లో విమాన సర్వీసులపై ప్రభావం పడింది. వేలాది విమాన సర్వీసులు రద్దయ్యాయి. మొత్తంగా 5 లక్షలమంది ప్రయాణికులపై ప్రభావం పడనున్నట్లు అంచనా.

ఒక్క ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్టు నుంచి 1116 విమానాలు రాకపోకలు సాగిస్తుండగా.. ఇందులో 1054 సర్వీసులు రద్దయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. బెర్లిన్‌నుంచి నడిచే విమానాలన్నీ రద్దయ్యాయి. హాంబర్గ్‌లోనూ అదే పరిస్థితి. విమాన సర్వీసులు రద్దయినట్లు కొలోన్ ఎయిర్‌పోర్టు ప్రకటించగా.. సమ్మె కారణంగా విమాన సర్వీసుల సంఖ్య భారీగా తగ్గినట్లు మ్యూనిక్ విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు వెల్లడించారు. మొత్తంగా 3400 విమాన సర్వీసులు రద్దయ్యే అవకాశం ఉందని జర్మనీ ఎయిర్ పోర్టు ఆపరేటర్స్ అసోసియేషన్ అంచనా వేసింది. దాదాపు 5లక్షల మంది ప్రయాణికులపై ఇది ప్రభావం చూపనున్నట్లు పేర్కొంది.

వేతనాలు పెంచాలని ప్రభుత్వోద్యోగులు డిమాండ్ చేస్తుండగా.. పని ప్రదేశంలో షరతులు సహా అదనపు సమయానికి ఎక్కువ మొత్తంలో బోనస్ ఇవ్వాలని కోరుతూ విమానాశ్రయాల్లో పనిచేసే సిబ్బంది, కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అయితే, వారి డిమాండ్లను పరిష్కరించలేమంటూ ఆయా యాజమాన్యాలు చేతులెత్తేస్తున్నాయి. ఈక్రమంలో ఇటీవల జరిపిన చర్చలు విఫలం కావడంతో ఉద్యోగ, కార్మిక సంఘాలు ఒకరోజు సమ్మెకు దిగాయి. ఈనెల చివర్లో మరోసారి చర్చలు జరిగే అవకాశం కనిపిస్తోంది.

# ఎక్కడ చూసినా శవాలే!

***- సిరియాలో ప్రతీకార హత్యలు***





సిరియాలో అంతర్యుద్ధం తీవ్రస్థాయిలో జరుగుతున్నట్లు నివేదికలొస్తున్నాయి. గత 48గంటల్లోనే 745 ప్రతీకార హత్యలు చోటుచేసుకొన్నాయి. చాలా ప్రాంతాల్లోని మైనార్టీలైన అలావైట్లను అణచివేసే దిశగా దాడులు జరుగుతున్నాయి. గురువారం అసద్ మద్దతుదారులపై హెచ్‌టీఎస్ ప్రభుత్వానికి అనుకూల సాయుధులు దాడులు చేయడంతో ఘర్షణలు మొదలయ్యాయి.

ఈక్రమంలో అసద్ మద్దతుదారులను వెతికి మరీ చంపుతున్నట్లు ఓ బాధితుడు వెల్లడించాడు. వీధుల్లో శవాలు పడి ఉన్నాయని.. మగవారిని ఇళ్ల పైకప్పు మీదకు చేర్చి కాల్చేస్తున్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. బనియాస్ అనే ప్రాంతంలో రోహిబ్ కమెల్ అనే వ్యక్తి కుటుంబంతో కలిసి బాత్రూమ్‌లో దాక్కొని ప్రాణాలు కాపాడుకొన్నాడు. ఈ విషయాన్ని అతడే ఓ ఆంగ్ల వార్తా సంస్థకు వెల్లడించాడు. 'మా పొరుగు వారిపై సాయుధ మిలిటెంట్లు దాడులు చేస్తుండటంతో.. మేము లైట్లు ఆర్పేసి.. దాక్కొన్నాము. వీధుల్లో మృతదేహాలున్నాయి. ఈ పిల్లలు ఏం తప్పు చేశారు. అసద్ పాలన అంతం కావడానికి వీరు కూడా మద్దతు పలికారు' అని కమల్ వెల్లడించాడు. ఇక సమీర్ హైదర్ అనే బాధితుడు మాట్లాడుతూ తన ఇంటిలోకి సాయుధులు చొచ్చుకొచ్చి తన ఇద్దరు సోదరులు, అల్లుడిని హత్య చేసినట్లు వెల్లడించాడు. వాస్తవానికి అతడు అలావైట్ వర్గానికి చెందినా... సుదీర్ఘకాలంగా అసద్‌ను వ్యతిరేకిస్తూ వచ్చాడు. దాదాపు పదేళ్లు జైల్లో గడిపాడు.

ఇక రేవు నగరమైన లటాకియాలో పరిస్థితి ఘోరంగా ఉంది. అక్కడ ప్రభుత్వ సాంస్కృతిక కేంద్రం అధిపతి యాసిర్ సబౌహన్ను గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. అతడి ఇంటి ఎదుటే మృతదేహాన్ని పడేశారు. ఈ తీర ప్రాంత నగరంలో అలావైట్లు అత్యధికంగా ఉంటారు. ప్రస్తుతం అక్కడే అత్యధిక హింస చోటుచేసుకుంటోంది. మొత్తంగా మార్చి 6 నుంచి ఈ హింసలో 973 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడించింది.

మరోవైపు దేశంలో తాజాగా చెలరేగిన హింసపై దర్యాప్తు చేస్తామని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అలాగ్రా ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అదే సమయంలో అసద్ వర్గానికి చెందినవారు, విదేశీ శక్తుల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు. ప్రస్తుతం తాము సంక్లిష్ట పరిస్థితిలో ఉన్నామన్నారు. సరికొత్త ముప్పును తాము ఎదుర్కొంటున్నామన్నారు. తమ దేశాన్ని అంతర్యుద్ధం దిశగా లాగుతున్నారన్నారు.

సిరియాలో అలావైట్లు మతపరమైన మైనారిటీలు.. దేశ జనాభాలో వారు 12శాతం ఉంటారు. వారి మూలాలు షియా ముస్లింలలో ఉన్నాయి. అయితే వారి విశ్వాసాలు, పద్ధతులు భిన్నంగా ఉంటాయి. చారిత్రకంగా చూస్తే అలావైట్లు.. సిరియా తీరప్రాంతంలో ఉంటారు. అదీ లటాకియా, టార్టస్‌లో అధికంగా ఉంటారు. సిరియాను ఐదు దశాబ్దాలపాటు పాలించిన అసద్ కుటుంబం అలావైట్ల వర్గానికి చెందినదే. గత డిసెంబరు వరకు వారిదే ఆధిపత్యం. అసద్ పాలనలో అలావైట్లు కీలక స్థానాల్లో కొనసాగారు. సైన్యంలో, ప్రభుత్వంలో వారిదే పైచేయి.

# లలిత్ మోదీకి జర్క్

**వనాటు పౌరసత్వం రద్దు**



ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ లీగ్ అయిన ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ పసిఫిక్ ద్వీప దేశమైన వనాటుకు మకాం మార్చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీనికోసం ఆ దేశానికి చెందిన గోల్డెన్ పాస్ పోర్టును తీసుకున్నట్లు సమాచారం. కాగా ఆయనకు జారీ చేసిన పౌరసత్వాన్ని రద్దు చేయాలని వనాటు ప్రధాని జోథం నపాట్ పౌరసత్వ కమిషన్‌ను ఆదేశించినట్లు అధికారులు వెల్లడించారు. "దరఖాస్తు సమయంలో నిర్వహించిన ఇంటర్‌పోల్ స్క్రీనింగ్‌లతో సహా అన్ని ప్రామాణిక నేపథ్య తనిఖీలలో లలిత్ మోదీపై ఎటువంటి నేరారోపణలు లేవని తేలింది. అయితే గత 24 గంటల్లో ఆయనపై హెచ్చరిక నోటీసు జారీ చేయాలని భారత అధికారులు ఇంటర్‌పోల్‌కు రెండుసార్లు అభ్యర్థనలు చేసినట్లు మాకు తెలిసింది. అయితే తగిన ఆధారాలు లేనందువల్ల వారి అభ్యర్థనలను ఇంటర్‌పోల్ తిరస్కరించింది. వనాటు పౌరసత్వం పొందడానికి చట్టబద్ధమైన కారణాలుండాలి. స్వదేశంలో దర్యాప్తును తప్పించుకోవడానికి అతడు వనాటు పౌరసత్వం తీసుకున్నాడని తెలుస్తోంది. అతడు చూపిన కారణం చట్టబద్ధంగా లేకపోవడంతో లలిత్ పౌరసత్వం రద్దు చేయాలని నిర్ణయించుకున్నాం" అని వనాటు ప్రధాని పేర్కొన్నారు.

లలిత్ మోదీ వనాటు పౌరసత్వం తీసుకున్న నేపథ్యంలో తన భారత పాస్‌పోర్టును అప్పగించేందుకు లండన్‌లోని రాయబార కార్యాలయంలో ఇటీవల దరఖాస్తు చేసుకున్నాడు. దీనిపై విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందిస్తూ.. దానిని నిబంధనల ప్రకారం అధికారులు పరిశీలిస్తున్నారని పేర్కొంది. అతడిపై ఉన్న కేసును చట్ట ప్రకారం కొనసాగిస్తామని తెలిపింది. లలిత్ మోదీ ఐపీఎల్‌కు బాస్‌గా ఉన్న సమయంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశాడని అతడిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో భారత అధికారులకు దొరకకుండా గత 15 ఏళ్లుగా లండన్‌లో తల దాచుకున్నాడు. అతడిని తిరిగి స్వదేశానికి రప్పించేందుకు భారత్ ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో లలిత్ పసిఫిక్ ద్వీప దేశమైన వనాటుకు మకాం మార్చడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

ఎందుకంటే వనాటులో వ్యాపార సంస్థను రిజిస్టర్ చేసుకొని.. దేశం బయటినుంచి ఆదాయాన్ని పొందినా, ఎలాంటి ఇబ్బందీ ఉండదు. అలాగే గిఫ్ట్, ఎస్టేట్ ట్యాక్స్‌లు లేవు. అంతేగాకుండా ఆ దేశం క్రిప్టో హబ్ వృద్ధి చెందుతోంది. స్థానికంగా, అంతర్జాతీయంగా వచ్చే ఆదాయంతో సంబంధం లేకుండా దేనిపైనా అక్కడ ఆదాయపన్ను ఉండదు. దీర్ఘకాలిక లాభాలపై పన్ను కూడా ఉండదు. ముఖ్యంగా స్టాక్స్, రియల్ ఎస్టేట్ వంటి వ్యాపారాలు చేసేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

# జెలెన్ స్కీకి కృతజ్ఞత లేదు: ట్రంప్



తమ దేశంనుంచి వందల బిలియన్ల డాలర్లు తీసుకొన్నా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీకి కృతజ్ఞత లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చాక్లెట్ లాక్కొన్నంత తేలిగ్గా అమెరికానుంచి సొమ్మును జెలెన్ స్కీ తీసుకొన్నట్లు అభివర్ణించారు. "అతను (ఉక్రెయిన్ అధ్యక్షుడు) పసిబిడ్డనుంచి చాక్లెట్ లాక్కొన్నంత తేలిగ్గా బైడెన్ సర్కారు నుంచి సొమ్మును తీసుకొన్నారు. ఇక రష్యా విషయంలో అత్యంత కఠినంగా ఉన్న అధ్యక్షుడిని నేను. దాని పైప్లైన్ ఆపి ఆంక్షలు విధించాను. జావెలిన్ క్షిపణులు అందజేశాను. కానీ, పుతిన్‌తో కూడా మంచి సంబంధాలున్నాయి. రష్యా విషయంలో నన్నుమించి కఠినంగా ఎవరూ లేరు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

మరోవైపు ఉక్రెయిన్ వీలైనంత తొందరగా యుద్ధం ముగించాలన్న ఒత్తిళ్లు డోజ్ సారథి మస్క్‌వైపు నుంచి కూడా పెరిగాయి. తాజాగా తాను స్టార్ లింక్ ఇంటర్నెట్ సేవలను నిలిపేస్తే కీవ్ సేనలు కుప్పకూలుతాయని ఆయన హెచ్చరించారు. అదే సమయంలో ఉక్రెయిన్ ఓటమి అనివార్యమని వ్యాఖ్యానించారు. వాస్తవికతతో ఆలోచించేవారు, అర్థం చేసుకునేవారు ఎవరైనా ఈ యుద్ధాన్ని ఆపాలని కోరుకుంటారని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత ట్రంప్ తాజా కామెంట్లు రావడం గమనార్హం.

ఇటీవల ఖనిజాల ఒప్పందం కోసం అమెరికాలోని శ్వేతసౌధానికి వచ్చిన జెలెన్ స్కీ అక్కడ వాగ్వాదం జరగడంతో సంతకాలు చేయకుండానే వెళ్లిపోయారు. ఆ తర్వాత అమెరికా నుంచి కీవ్ సైనిక, ఇంటెలిజెన్స్ సాయాలు నిలిచిపోయాయి. మరోవైపు ఇదే అదునుగా రష్యా దాడులను తీవ్రతరం చేసింది. ఇక ట్రంప్ తొలిసారి అధికారంలో ఉన్న సమయంలో రష్యా గ్యాస్ పైప్‌లైన్‌పై ఆంక్షలు విధించారు. వాస్తవానికి దీనినుంచి ఐరోపాలోని జర్మనీకి గ్యాస్ సరఫరా అవుతుంది.

చైతన్యరథం

# అప్పుడు జీరో.. ఇప్పుడు హీరో!



జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదని చెప్పడానికి టీమిండియా క్రికెటర్ కేఎల్ రాహుల్ ప్రయాణమే మంచి ఉదాహరణ. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో జిడ్డు బ్యాటింగ్‌తో టీమిండియా ఓటమికి కారణమై తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న రాహుల్.. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో శనిగాడని తిట్టిన నోర్లే ఇప్పుడు.. శభాష్ రాహుల్ అంటూ ప్రశంసిస్తున్నాయి. జీవితంలో మంచి, చెడు రెండింటికి చోటు ఉంటాయని, కష్టాలు వచ్చినప్పుడు కృంగిపోవద్దని, సంతోషాలకు పొంగిపోవద్దని రాహుల్ క్రికెట్ ప్రయాణం చాటి చెప్పిందని కామెంట్ చేస్తున్నారు. అప్పుడు జీరో అయిన రాహుల్.. ఇప్పుడు హీరో అయ్యాడని అభిప్రాయపడుతున్నారు.

**జిడ్డు బ్యాటింగ్‌తో..**

2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లోనూ భారత్ అద్వితీయమైన ప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరింది. కానీ ఆస్ట్రేలియా జరిగిన కీలక ఫైనల్లో ఓటమిపాలైంది. కేఎల్ రాహుల్ 107 బంతులు ఎదుర్కొని 66 పరుగులు మాత్రమే చేశాడు. ఇన్నింగ్స్‌లో ఒకే ఒక్క ఫోర్ బాదాడు. జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచినప్పటికీ జిడ్డు బ్యాటింగ్ చేశాడనే విమర్శలు వచ్చాయి. ఈ విమర్శలతో కేఎల్ రాహుల్ చాలా బాధపడ్డాడు. కానీ ఛాంపియన్స్ ట్రోఫీలో సత్తా చాటి పాప పరిహారం చేసుకున్నాడు.

**ఫైనల్లో రాణించి..**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. అద్వితీయమైన ప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగా టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్(34 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఫైనల్ ఒత్తిడిని దరిచేయకుండా ప్రశాంతంగా ఆడి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు.

శ్రేయస్ అయ్యర్ ఔటైన అనంతరం తీవ్ర ఒత్తిడిలో ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాడు. చివర్లో హార్దిక్ పాండ్యా ఔటైనా.. జడేజాతో కలిసి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. కేఎల్ రాహుల్ ఔటై ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. ఫైనల్ మ్యాచే కాదు.. కీలకమైన సెమీఫైనల్లోనూ అతను సత్తా చాటాడు. దాంతో రాహుల్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఊహించని షాక్

- స్టార్ ప్లేయర్‌పై బ్యాన్!




ఐసీసీ ఛాంపియన్స్ 2025 ట్రోఫీ ఘనంగా ముగిసింది. మరో 12 రోజుల్లో మెగా లీగ్ ఐపీఎల్ 2025 అభిమానులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఊహించని షాక్ తగిలింది. ఓ స్టార్ ప్లేయర్ జట్టుకు దూరం కానున్నాడు.

ఈ ఐపీఎల్ సీజన్ నుంచి తాను తప్పుకుంటున్నట్లు ఇంగ్లాండ్ స్టార్?బ్యాటర్?హ్యారీ బ్రూక్ తెలిపాడు. తదుపరి సిరీస్‌ల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్రూక్ పేర్కొన్నాడు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు క్షమాపణలు కూడా చెప్పాడు. అయితే ఆ మధ్య జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రూ.6.25 కోట్ల భారీ ధరకు బ్రూక్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. పైగా బ్రూక్.. డబ్బులు పెట్టిన కొనుగోలు చేశాక ఐపీఎల్ నుంచి వైదొలగడం ఇది వరుసగా రెండో సారి. గత సీజన్ లోనూ వ్యక్తిగత కారణాలతో దూరమయ్యాడు.

**బ్రూక్‌పై బ్యాన్..!**

బీసీసీఐ కొత్త రూల్స్ ప్రకారం.. వేలంలో అమ్ముడుపోయిన ప్లేయర్, ఆ తర్వాత ఐపీఎల్ నుంచి తప్పుకోకూడదు. ముఖ్యంగా సరైన కారణంగా లేకుండా తప్పుకుంటే అతడిపై రెండేళ్ల నిషేధం పడుతుంది. కాబట్టి హ్యారీ బ్రూక్‌పై బ్యాన్ పడే అవకాశం ఉంది.

**కెప్టెన్ అయ్యే ఛాన్స్..**

ఛాంపియన్స్ ట్రోఫీ ఓటమి నేపథ్యంలో ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్సీకి జోస్ బట్లర్ రాజీనామా చేశాడు. అతడి స్థానంలో బ్రూక్ కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యే అవకాశం ఉంది. అందుకే అతడు జట్టు కోసం ఇప్పుడు ఐపీఎల్ ను వదులుకునేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.

## ప్రపంచంలో ఎక్కడైనా భారత్ గెలవగలదు: వసీం అక్రమ్

ప్రస్తుత భారత జట్టు తన మ్యాచులన్నీ పాకిస్థాన్‌లో ఆడినా ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుని ఉండేదని పాక్ మాజీ పేస్ దిగ్గజం వసీం అక్రమ్ అన్నారు. భారతజట్టు భద్రతా కారణాల రీత్యా.. పాకిస్థాన్ వెళ్లలేదు. అందుకే న్యూజిలాండ్ ఫైనల్ సహా తన అన్ని మ్యాచులను దుబాయ్లోనే ఆడింది. ఒకే వేదికలో మ్యాచ్‌లు ఆడటం టీమిండియాకు అడ్వాంటేజ్ మారిందనే వాదనలు వినిపిస్తున్న వేళ అక్రమ్ వాటిని ఖండించాడు. ఓ షోలో మాట్లాడుతూ... భారత్ ఈ ప్రపంచంలో ఎక్కడ ఆడైనా సరే గెలవగలదు అన్నాడు. గత రెండు ఐసీసీ ఈవెంట్లలో టీమ్ ఇండియా సాధించిన విజయాల పరంపర వారి నైపుణ్యానికి, మేటి నాయకత్వానికి ప్రతీక అని కితాబిచ్చాడు.

'ప్రస్తుత భారతజట్టు ప్రపంచంలో ఎక్కడైనా సరే ఆడి మ్యాచ్లు గెలవగలదు. వాళ్లు దుబాయ్ లో ఆడటం వల్లే గెలుస్తోంది అని కొందరు అంటున్నారు. కానీ... వారు పాకిస్థాన్‌లో ఆడినా సరే ఇలాగే గెలిచేవాళ్లు. టీమిండియా 2024 టీ20 వరల్డ్‌కప్‌లో ఒక్క మ్యాచ్ సైతం ఓడిపోకుండా గెలిచారు. ఈ ఛాంపియన్స్ ట్రోఫీని కూడా ఒక్క మ్యాచ్‌లోనూ అపజయం పాలు కాకుండానే కైవసం చేసుకున్నారు. ఇది వారి క్రికెట్ నైపుణ్యం, నాయకత్వానికి అద్దం పడుతోంది' అని వసీం అక్రమ్ అన్నాడు.

బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో ఓడినా కూడా...

కొన్ని నెలల క్రితం భారత జట్టు అననుకూల ఫలితాలు సాధించినా కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతమ్ గంభీర్‌కు బీసీసీఐ మద్దతుగా నిలిచిందని అక్రం ప్రశంసించాడు. 'న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ ను టీమ్ ఇండియా తమ స్వదేశంలో 3-0తో ఓడిపోయింది. అలాగే బోర్డర్- గవాస్కర్ ట్రోఫీని దక్కించుకోలేకపోయింది. శ్రీలంక సిరీస్‌లోనూ విఫలమైంది. కోచ్, కెప్టెన్ను మార్చాలని బీసీసీఐ మీద ఎంతో ఒత్తిడి వచ్చింది. కానీ బీసీసీఐ వారికి మద్దతుగా నిలిచి, ప్రస్తుతం మా కోచ్, మా కెప్టెన్ ఛాంపియన్స్ ఆఫ్ ది ఛాంపియన్స్ అని చాటుతోంది' అన్నాడు వసీం అక్రమ్.



ఆదివారం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్లో భారత జట్టు అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన చేసింది. న్యూజిలాండ్ను 251 పరుగులకు పరిమితం చేసింది. ఛేదనలో టీమిండియా కాస్త తడబాటుకు గురైనప్పటికీ... నాలుగు వికెట్ల తేడాతో గెలిచి, ట్రోఫీని కైవసం చేసుకుంది.

## రిటైర్మెంట్‌పై 'అనవసరపు రూమర్స్ వద్దు.. థాంక్స్' :జడేజా

గతేడాది భారత్ టీ20 ప్రపంచ కప్ సాధించిన తర్వాత టీమిండియా స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా టీ20లకు వీడ్కోలు పలికారు. దీంతో భారత్ 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సాధిస్తే ఈ ముగ్గురు వన్డేలకూ రిటైర్‌మెంట్ ప్రకటిస్తారని వార్తలొచ్చాయి. కానీ, అటువంటి ప్రకటనేమీ వెలువడకపోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక, తన రిటైర్‌మెంట్ గురించి వస్తున్న వార్తలపై ఫైనల్ అనంతరం రోహిత్ స్పందించాడు. రిటైర్మెంట్ గురించి ఎలాంటి ప్రచారం చేయొద్దని, వన్డే ఫార్మాట్ నుంచి ఇప్పుడే తాను రిటైర్ కావట్లేదని స్పష్టత ఇచ్చాడు. న్యూజిలాండ్ తో ఫైనల్ మ్యాచ్‌లో జడేజా కోటా ఓవర్లు పూర్తికాగానే కోహ్లి పరుగెత్తుకుంటూ వెళ్లి హగ్ చేసుకున్నాడు. దీంతో జడేజా వన్డేలకు వీడ్కోలు పలుకుతాడని కథనాలు



వెలువడ్డాయి. దీనిపై తాజాగా జడేజా స్పందించాడు. 'అనవసరపు రూమర్స్ వద్దు.. థాంక్స్' అంటూ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చాడు. దీంతో తాను మరింత కాలం వన్డేల్లో కొనసాగుతానని జడ్డూ క్లారిటీ ఇచ్చినట్లయింది.

ధోనీ సారథ్యంలో భారత్ 2013 ఛాంపియన్స్ ట్రోఫీ సాధించిన జట్టులో సభ్యుడిగా ఉన్న జడేజా.. 2025 ఎడిషన్‌లో భాగమయ్యాడు. 2013 ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన జడ్డూ.. తాజా ఫైనల్‌లోనూ మంచి ప్రదర్శన చేశాడు. 10 ఓవర్లు వేసి 30 పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టిన జడేజా.. విలియం ఓరూర్కే బౌలింగ్‌లో ఫోర్ విన్నింగ్ షాట్ కొట్టి భారత్‌కు విజయాన్ని అందించాడు. ఈ ఫైనల్లో జడ్డూ సూపర్ ఫీల్డింగ్‌తో అదరగొట్టి బెస్ట్ ఫీల్డర్ మెడల్ను సొంతం చేసుకున్నాడు. భారత ఫీల్డింగ్ కోచ్ దిలీప్ చేతులమీదుగా జడేజా ఈ మెడల్‌ను స్వీకరించాడు.

## వ్యూయర్‌షిప్ రికార్డ్‌తో చరిత్ర సృష్టించిన జియో హాట్‌స్టార్ !

దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 థ్రిల్లింగ్ ఫైనల్ లో భారత్ తిరుగులేని విజయం సాధించి విజయకేతనం ఎగురవేసింది. న్యూజిలాండ్ పై 4 వికెట్ల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించింది. ఇదే సమయంలో ఈ ఫైనల్ మ్యాచ్ వ్యూవర్‌షిప్ కూడా భారీ రికార్డ్ కూడా సాధించింది. ఈ మ్యాచ్ ను భారీ సంఖ్యలో అభిమానులు వీక్షించారు.

మొదట ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఆస్ట్రేలియాతో తలపడింది భారత్. అప్పుడు ఈ రసవత్తరమైన పోరును జియో హాట్‌స్టార్‌లో దాదాపు 66 కోట మంది వీక్షించారు. అంతకుముందు ఫిబ్రవరి 23న జరిగిన భారత్ - పాకిస్థాన్ మ్యాచ్ ను 60.2 కోట్ల మంది చూశారు. ఇప్పుడు ఫైనల్ వ్యూవర్‌షిప్ రికార్డులను బ్రేక్ చేసి సరికొత్త రికార్డ్ సెట్ చేసింది ఫైనల్ మ్యాచ్ వ్యూవర్‌షిప్.

**భారత్ ఇన్నింగ్స్ సమయంలో భారీగా..**

మొదట న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఆడేటప్పుడు 39.7 కోట్ల వ్యూస్ నమోదయ్యాయి. ఆ తర్వాత భారత్ ఇన్నింగ్స్ ఆడే సమయంలో ఆ వ్యూవర్స్ సంఖ్య భారీగా పెరిగిపోయాయి. రోహిత్ శర్మ, గిల్ భాగస్వామ్యం నెలకొల్పేటప్పుడు, కోహ్లీ ఔట్ అయ్యే సమయంలో వ్యూవర్‌షిప్ భారీగా ఉన్నట్లు తెలిసింది. మొత్తంగా 90.1 కోట్ల వ్యూస్ వచ్చినట్లు సమాచారం అందింది.

మ్యాచ్ సాగిందిలా..

ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో టీమిండియా 252 పరుగుల లక్ష్యాన్ని 49 ఓవర్లలో ఛేదించి ఘన విజయాన్ని అందుకుంది. 12 ఏళ్ల తర్వాత మళ్లీ ఛాంపియన్స్ ట్రోఫీని దక్కించుకుంది. రోహిత్ శర్మ (83 బంతుల్లో 76: 7×4, 3×6) కీలక ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. కివీస్ ప్లేయర్ రచిన్ రవీంద్ర 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డును దక్కించుకున్నాడు.



# పవన్‌తో పనిచేయడం హ్యాపీ



ఇద్దరు అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు నటి నిధి అగర్వాల్. టాలీవుడ్ స్టార్ హీరోలు పవన్ కల్యాణ్, ప్రభాస్ సరసన భారీ ప్రాజెక్ట్‌తో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు. తాజాగా ఆమె ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'రాజాసాబ్'లో తన పాత్రగురించి వివరించారు. అలాగే పవన్‌తో కలిసి నటించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 'ఇండస్ట్రీకి రావడం కోసమే మోడలింగ్ రంగంలోకి వెళ్లా.

సినీ నేపథ్యం లేకపోవడంతో మోడలింగ్ ద్వారా ఇండస్ట్రీకి వచ్చాను. ప్రస్తుతం టాలీవుడ్‌లో చేస్తోన్న రెండూ భారీ ప్రాజెక్ట్‌లే. పవన్ కల్యాణ్ హరి హర వీరమల్లు' పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానుంది. ఈ సినిమా కోసం రెండున్నర నెలలు గుర్రపుస్వారీ నేర్చుకున్నాను. భరతనాట్యం, కథకలోనూ శిక్షణ తీసుకున్నా. పవన్తో కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. డిప్యూటీ సీఎంగా బిజీగా ఉండటంతో చిత్రీకరణ కొంత లేటైంది. అప్పటికీ, ఇప్పటికీ ఆయన అలానే ఉన్నారు. కొంచెం కూడా మార్పులేదు" అన్నారు.

## వెంకీతో వినాయక్ సినిమా?



డైరెక్టర్ వి.వి. వినాయక్ గత కొన్నేళ్లుగా సైలెంట్ అయిపోయారు. ఎట్టకేలకు ఆయన మళ్లీ మెగాఫోన్ పట్టనున్నారని టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్‌తో ఓ సినిమా చేయబోతున్నట్లు మళ్లీ రూమర్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్‌గా వెంకటేష్‌కి వినాయక్ కథ చెప్పాడని, వెంకటేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని అంటున్నారు. మరి ఈ రూమర్స్‌లో వాస్తవమెంత ఉందోగానీ, వినాయక్ సినిమాపై మాత్రం ఎప్పటి నుంచో ఎన్నో పుకార్లు షికార్లు చేస్తూనే ఉన్నాయి. ఈ సినిమాని నల్లమలుపు బుజ్జి నిర్మించొచ్చని సినీ వర్గాలంటున్నాయి. ఈ ముగ్గురి కాంబోలో 2006లో వచ్చిన 'లక్ష్మీ' సూపర్ హిట్టైన సంగతి తెలిసిందే. ఐతే, ఈ మధ్య వినాయక్ సక్సెస్ ట్రాక్‌లో లేడు. కాబట్టి.. ఎలాగైనా సక్సెస్‌ను కొట్టాలనే కసితో వినాయక్ తన తర్వాత సినిమా కోసం పని చేస్తున్నాడట. మరి, వెంకటేష్ ఇమేజ్ కోసం వినాయక్ ఎలాంటి కథ రాశాడో చూడాలి. అన్నట్టు ఆ మధ్య వినాయక్, బాలయ్యతో కూడా సినిమా చేయాలనుకున్నాడు. ప్రస్తుతానికి అయితే వినాయక్, వెంకీతో సినిమాని ప్లాన్ చేస్తున్నాడు.

## చెన్నైలో జైలర్ - 2 షూటింగ్

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన మాస్ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్టైనర్ 'జైలర్' అద్భుత విజయాన్ని సాధించింది. ఇదిలావుంటే ఈ క్రైమ్ థ్రిల్లర్‌కు కొనసాగింపుగా 'జైలర్ 2' రాబోతున్న సంగతి తెలిసిందే. కాగా ఈ సినిమా కొత్త షెడ్యూల్ షూటింగ్ నేడు చెన్నైలో ప్రారంభమైంది. ఈ షెడ్యూల్ రెండు వారాలపాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్ తర్వాత ఏప్రిల్‌లో రెండో షెడ్యూల్ మొదలుకాబోతుంది. కాగా 'జైలర్ 2'లో కూడా తమన్నా, యోగిబాబు, వినాయకన్, రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రల్లో నటించబోతున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ ఈ జైలర్ 2ను కూడా గ్రాండ్‌గా నిర్మించబోతున్నారు. 'టైగర్ కా హుకూమ్' అంటూ 'జైలర్'లో హంగామా చేసిన రజినీకాంత్, 'జైలర్ 2'లో ఎలాంటి హంగామా చేస్తారో చూడాలి. ఇక ప్రస్తుతం రజినీకాంత్ 'కూలీ' సినిమాతో కూడా బిజీగా ఉన్నారు.

## పెయింట్ వేస్తానన్నారని నో చెప్పా





హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ తీసిన 'అవతార్' సినిమా ప్రపంచ సినీ పరిశ్రమలో ఓ సంచలనం. మరి అలాంటి గొప్ప సినిమాలో అవకాశం ఇస్తానంటే ఏ నటుడు అయినా వద్దంటారా..? కానీ బాలీవుడ్ నటుడు గోవింద 'అవతార్' అవకాశాన్ని తిరస్కరించారట. తాజాగా ఓ ఇంటర్వ్యూలో గోవింద అవతార్ సినిమాపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇంతకీ, నటుడు గోవింద ఏం మాట్లాడారంటే.. 'అమెరికాలో ఉన్న సర్దార్‌కు నేను బిజినెస్ ఐడియా ఇచ్చాను. అది బాగా పాపులర్ అయింది. దాంతో, అతడు నన్ను జేమ్స్ కామెరూన్ దగ్గరకు తీసుకెళ్లాడు. ఆ దిగ్గజ దర్శకుడితో నేను డిన్నర్ చేశాను. అప్పుడే, ఆయన నాకు 'అవతార్'లో ఓ పాత్ర గురించి చెప్పారు. నిజానికి, ఆ అవకాశం గురించి నాకు చాలా బాగా వివరించారు. ఇంతకీ, ఆ సినిమాలో కీలకమైన 'స్పైడర్' పాత్రలో నన్ను నటిస్తావా? అని అడిగారు. పైగా రూ.18 కోట్లు పారితోషికం కూడా ఇస్తామని ఆఫర్ ఇచ్చారు. కాకపోతే, 410 రోజులు షూటింగ్ ఉంటుందని చెప్పారు. నేను కూడా ఆ సమయంలో ఓకే అన్నాను. కానీ, శరీరానికి పెయింట్ వేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. దీంతో, ఆ ఆఫర్‌ను నేను వదులుకున్నాను. ఆ తర్వాత ఆ పాత్రలో నటించిన నటుడిని చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. ఆయన అంత గొప్పగా నటించాడు' అని గోవింద తెలిపారు.

## కోపమొస్తే.. ఇప్పటకీ అంతే

సినిమా ఇండస్ట్రీ అంటేనే మార్పులమయం. పరిస్థితులకు తగ్గట్టు మార్పు సహజమే అనుకోక తప్పదు. ముఖ్యంగా హీరోయిన్లు అవకాశాలకు తగ్గట్లుగా మారుతూఉండాలి.అప్పుడే, వారు లైమ్ లైట్‌లో ఉంటారు. ప్రస్తుతం కీర్తి సురేష్ పరిస్థితి కూడా అదే. పెళ్లి తర్వాత ఆమెలో ఆ మార్పు సహజమే అంటూ నెటిజన్లు కూడా పోస్ట్‌లు పెడుతున్నారు. ఐతే, తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి సురేష్ తన చిన్నతనం గురించి, అలాగే తన సినీ కెరీర్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఇంతకీ, కీర్తి సురేష్ ఏం కామెంట్స్ చేసింది అంటే.. 'నేను నా చిన్నతనంలో చాలా అల్లరి చేసేదాన్ని. నాకు చిన్నప్పుడు రూపాయి నాణేలు నోట్లో పెట్టుకోవడం బాగా అలవాటు. అలా రెండుసార్లు కాయిన్లు మింగేసా కూడా. ఆ రోజుల్లో ఆ అలవాటు మానేయడానికి నాకు చాలా సమయం పట్టింది. నాకు బాగా గుర్తు, చిన్నప్పుడు మా ఇంట్లో నన్ను ఎవరైనా తిడితే, వాళ్ళు వాళ్ళ రూమ్‌లో ఉన్నప్పుడు.. నేను సైలెంట్‌గా వెళ్లి వాళ్ల రూమ్ బయట గడియ పెట్టేదాన్ని. ఈ విధంగా మా అమ్మను నేను చాలాసార్లు ఏడిపించాను. ఇప్పటికీ నాకు కోపం వస్తే అలాగే చేస్తా. బహుశా, ఈ అలవాటు నాకు ఇక పోదు అనుకుంటా. ఇక సినీ కెరీర్ విషయానికి వస్తే.. నా జీవితాన్ని మార్చేసిన మూవీ 'మహానటి" అంటూ కీర్తి చెప్పుకొచ్చింది.



## ఛావా.. ఊపు తగ్గలేదు

గత శుక్రవారం బాక్సాఫీస్ వద్ద చాలా తెలుగు సినిమాలు పోటీ పడ్డాయి. కానీ, చాలా వరకు ఏ సినిమా పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. నిజానికి థియేటర్లలో మంచి స్పేస్‌తో విడుదలైనప్పటికీ, ఏ సినిమా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. మొత్తానికి బాక్సాఫీస్ వద్ద నారి, జిగేల్, రా రాజు, శివంగి, 14 డేస్- గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో వంటి తెలుగు సినిమాలు మెప్పించలేకపోయినా, హిందీ బ్లాక్‌బస్టర్ చావా తెలుగులో దూసుకువెళ్తుంది. హిందీలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'చావా', తెలుగులో మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. మొత్తానికి ఈ వారం చావా క్యాష్ చేసుకునే అవకాశముంది. నిజానికి జీవీ ప్రకాష్ కుమార్ 25వ చిత్రం 'కింగ్‌స్టన్' కూడా గత వారం రిలీజైంది. కానీ, ఆ సినిమా కూడా ఎటువంటి సంచలనాన్ని సృష్టించలేకపోయింది. చావాకి ఈ వారం కలిసొచ్చింది. హోలీ దగ్గర పడుతుండటంతో, కోర్ట్, దిల్ రూబా, తెలుగు డబ్బింగ్ సినిమా 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ' వంటి కొత్త సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి.





## హిస్టారికల్ డ్రామాలో గోపీచంద్

యాక్షన్ హీరో గోపీచంద్, ఘాజీ ఫేమ్ దర్శకుడు సంకల్ప్‌రెడ్డితో కలిసి సరికొత్త ప్రాజెక్ట్‌ను స్టార్ట్ చేశారు. ఈ చిత్రం గోపీచంద్ సినీకెరీర్‌లో 33వ సినిమా. కాగా ఈరోజు హైదరాబాద్‌లో అధికారికంగా పూజా కార్యక్రమంతో నటీనటులు మరియు చిత్ర సిబ్బంది మధ్య ఈ సినిమా లాంచ్ అయింది. ప్రతిష్టాత్మక హిస్టారికల్ డ్రామా 7వ శతాబ్దంలో సాగనుంది. త్వరలోనే ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభిస్తామని మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి పవన్‌కుమార్ కూడా సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. సినిమా టైటిల్, తారాగణంతో సహా ప్రాజెక్ట్ డీటెయిల్స్ త్వరలోనే వెల్లడిస్తారు.